

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 199 పేజీలు: 12 వెల: 6.50


పార్లమెంటులో బిసి బిల్లు పెట్టండి..

ముంబయి గణేశ మండపానికి రూ. 474 కోట్ల ఇన్సూరెన్స్

9లో



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్



సోమవారం 10 గేట్లు ఎత్తిన శ్రీశైలం

## వర్షాలపై సిఎం సమీక్ష

**విజయవాడ, ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో సోమవారం సచివాలయంలో సమీక్షించారు. అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయా >>2



సోమవారం 26 గేట్లు ఎత్తిన నాగార్జున సాగర్

# విదేశీ ఉద్యోగాలలో యువతకు తోడ్పడండి

### కేంద్రమంత్రులు జైశంకర్, గడ్కరీ, నడ్డాను కోరిన లోకేష్

### విశాఖలో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించండి

### టెక్నాలజీ హబ్‌గా మారుతున్న ఎపి: మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్,డాటా సిటీ ఏర్పాటుకు కేంద్రం సహకారం అందించాలని రాష్ట్ర విద్య ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో సోమవారం నుంచి పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో డాటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ హబ్‌గా తయారవుతుందని చెప్పారు. దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ భీమా యోజన వంటి పథకాలను విస్తరించాలి.

ఎపిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బృందం సింగపూర్ పర్యటన వివరాలు,వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి లోకేష్ వివరించారు. ఎపికి చెందిన సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉదో య్యగ,వ్యాపార రంగాల్లో ఉన్నారు. కార్మికుల భద్రత,ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం,రాష్ట్ర స్థాయిలో >>2



## హలో! మోడీజీ!

### ప్రధానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

### ట్రంప్‌తో చర్చలపై వివరించిన వైనం


**మాస్కో, ఆగస్టు 18:** రష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోడీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. 'డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా భేటీకి సంబంధించిన వివరాలను పంచుకున్నందుకు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని భారత్ మొదటి నుంచి >>2

# రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ. 904 కోట్లు

### కృష్ణా నదిపై ఐకానిక్ వంతెనకు అద్భుత డిజైన్

### మంగళగిరి ఆత్మకూరు వద్ద జ్యుయెలరీ పార్కు

### ఈ సీజన్‌లోనే రాజధానికి సమగ్ర రూపం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సిఆర్‌డిఎ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సిఆర్‌డిఎ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్‌వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్‌లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ ఆమోదించింది.

మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సిఆర్‌డిఎ ప్రతిపాదనకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటీ ఆమోదించింది. మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకోసిస్టంవచ్చేలా మౌలికసదుపాయాలను ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సిఆర్‌డిఎ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన వాహనం

## బస్సును ఢీకొన్న టెంపో

### తనకల్లు మండలంలో ఘోర విషాదం

### నలుగురు మృతి, ఒకరి పరిస్థితి విషమం

### ఏడుగురికి తీవ్ర గాయాలు

**కదిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** తమ కుటుంబం అంతా చల్లగా ఉండాలన్న పవన్ కుమార్ ఆశలు అడిఆశలు చేస్తూ మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో వచ్చి భక్తులను కబళించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇందుకుసంబంధించిన వివరాల్లోకి వెళ్తే కర్ణాటకలోని బళ్లారికి చెదిన వేల్పుల పవన్‌కుమార్ అనే వ్యక్తి ఈ నెల 14వ తేదిన తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల దర్శనం కోసం ప్రైవేట్ టెంపో ట్రావెల్స్‌ను (కెఎ17 సి 3998) నెంబర్ గల బండిని అద్దెకు తీసుకుని వెళ్లాడు. బళ్లారి నుంచి అరుణాచలం, తిరుమల >>2

# పర్యాటకాభివృద్ధికి కేంద్రం హామీ



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో భేటీ అయిన మంత్రి కందుల దుర్గేష్

### రూ. 270 కోట్ల మూడు ప్రాజెక్టులకు డిపిఆర్‌లు సమర్పించిన మంత్రి దుర్గేష్

### కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పర్యా టక, సాంస్కృతిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం కేంద్ర పర్యాటక, సాంస్క ృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర పర్యాటక అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సుమన్ బిల్లాలతో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక, సాంస్కృతిక, వారసత్వ అభివృద్ధికి సంబంధించి దాదాపు రూ.270 కోట్ల విలువైన మూడు పర్యాటక ప్రాజెక్టుల డిపిఆర్‌లు సమర్పించారు. ప్రధానంగా లేపాక్షిలో కల్చరల్ సెంటర్, పర్యాటక, మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.103 కోట్లు, లంబసింగిలో పర్యాటకులకు ఆహ్లాదకరమైన, అద్భుతమైన అనుభవాల కల్పనకు రూ.99.87 కోట్లు, బుద్ధిస్ట్ సర్క్యూట్ సమీపంలో టెంట్ సిటీల ఏర్పాటుకు రూ.77.32 కోట్లు అవసరమవుతాయని సంబంధిత డిపిఆర్‌లను కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కుమంత్రి కందుల దుర్గేష్ సమర్పించారు. అదే విధంగా ప్రపంచ స్థాయి హోదా కల్పనలో భాగంగా యునెస్కో జాబితాలో లేపాక్షికి గుర్తింపు అంశంపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులకు మధురమైన అనుభవాలకు కల్పించేందుకు ఆంధ్ర కశ్మీర్‌గా పేరొందిన లంబసింగిలో ఎక్స్పీరియన్స్ సెంటర్, బౌద్ధ వారసత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో తొట్లకొండ, నాగార్జున కొండ తదితర బుద్ధిస్ట్ సర్క్యూట్‌లలో టెంట్ సిటీలు, చారిత్రక, వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన లేపాక్షిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల వసతి వ్యవధి పెరుగుతుందని, స్థానికంగా ఉపాధి కలుగుతుందని తెలిపారు. వీటన్నింటికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

లలిత కళలను ప్రోత్సహించేందుకు, యువ కళాకారులకు మద్దతుగా విశాఖపట్నంలో లలితకళా అకాడమీ ప్రాంతీయ కేంద్రంఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసేందుకు విజయవాడలోని జివిఆర్ మ్యూజిక్, డ్యాన్స్ కాలేజీలో >>2

## మాజీ మంత్రి కాకాణికి బెయిల్

### నేడు విడుదలయ్యే అవకాశం



**నెల్లూరు క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. రుస్తుం మైనులో అక్రమ మైనింగ్ చేపట్టారంటూ ఆయన పైన కేసు నమోదైంది. అక్రమ మైనింగ్ కేసులో అరెస్టు అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డి గత 80 రోజుల పైబడి రోజులుగా నెల్లూరు జైల్లోనే ఉన్నారు. ఆయనపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. అన్ని కేసుల్లో బెయిల్ వచ్చినా.. మైనింగ్ కేసులో మాత్రం ఈరోజే బెయిల్‌వచ్చింది. సాంకేతికంగా ఆయన రేపు జైలు నుంచి బయటకు రానున్నారు. అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డి పాస్ పోర్ట్ కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మాజీ మంత్రిపై నమోదైన 8 కేసుల్లో ఏడింటిలో ఇప్పటికే బెయిల్‌రాగా మొదటగా నమోదైన మైనింగ్ కేసులో చివరగా బెయిల్ రావడం గమనార్హం.

## మరో 24 గంటలు భారీ వర్ష సూచన

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరింత బలపడి సోమవారం సాయంత్రం తరు వాత వాయుగుండంగామారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రకు మరో 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్ష సూచనలు ఉన్నట్లు పేర్కొంది. భారీ వర్షాల నేప థ్యంలో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన అధికారులు, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.రాయలసీమ జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం,మన్యం అల్లూరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. విశాఖపట్నం,అనకాపలి ్ల,కాకినాడ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. కోనసీమ, తూ.గో.,పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలుకురిసే అవకాశం ఉంది. కృష్ణా, >>2



సోమవారం విజయవాడలో వ్యవసాయ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

## ఎరువుల పంపిణిలో సమస్యలు రానివ్వొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నాకూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సామున్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉందని, వాటిలో యూరియా 6.22 లక్షల మెట్రిక్‌టన్నులు, డిఎపి 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, ఎంఒపి 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, యస్‌యస్‌పి 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్‌లు-6.30లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు >>2

# కొత్త మద్యం పాలసీ ఆరంభం

### •సెప్టెంబరు 1 నుంచి అమలు • ఉదయం 10 నుంచి రాత్రి 12దాకా బార్లకు అనుమతి

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్ల కాలపరిమితో రాష్ట్రంలో నూతన బార్ పాలసీని అమలు చేయనున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు.. సోమవారం ఐహెచ్‌సీ భవన్‌లో గల ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తో కలిసి ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం అమల్లోకి వస్తుందన్నారు. 1 సెప్టెంబర్, 2025 నుంచి 31 ఆగస్టు, 2028 వరకు ఈ విధానం వచ్చే మూడేళ్ల పాటు రాష్ట్రంలో అమలులో ఉంటుందన్నారు. గతంలో వేలం వేయడం ద్వారా బార్లను కేటాయించగా, ఇప్పుడు లాటరీ పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. దీనికోసం 840 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కొత్త విధానంలో ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంటాయన్నారు. ప్రస్తుత పాలసీ ప్రకారం రాత్రి 11 గంటల వరకు మాత్రమే బార్లు తెరిచి ఉండేవన్నారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున బార్ల లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం లైసెన్స్ ఫీజు అన్ని కేటగిరీలకు పెరుగుతుందన్నారు. గీత కార్మికుల కులాల కోసం 10 శాతం బార్లను రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ చేసిందన్నారు. వీటికి సాధారణ బార్ ల లైసెన్సు రుసుముల్లో 50 శాతం తక్కువగా రుసుముగా ఉండనుందన్నారు. అన్ని బార్లను లాటరీ పద్ధతిన జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తీయడం జరుగుతుందన్నారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాల్సి ఉండేదన్నారు. ఈ సారి ఈ నిబంధనను >>2



## అమరావతిలో ఇ-పార్కు

### రూ. 5వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పరిధిలో దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఇ-పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు పురపాలకాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తద్వారా 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రితెలిపారు. రిటర్నబుల్ ప్లాట్స్‌లో అసైన్ భూమి అని పేర్కొనటం వల్ల తాము నష్టపోతున్నామన్న రైతుల విజ్ఞప్తి మేరకు అసైన్ అనే పదాన్ని తొలగించాలని సిఎం ఆదేశించారని తెలిపారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సిఆర్‌డిఎ అథారిటీ సమా >>2

19-8pg2exHMNWJQE_19-8pg2exHMNWJQE.qxd 8/19/2025 1:14 AM Page 1






ఎన్నికల కమిషన్ నిర్వహించిన బీహార్ ఓటర్ల సవరణకు నిరసనగా సోమవారం పార్లమెంటు వద్ద ప్రదర్శన జరిపిన మల్లికార్జున ఖర్గే, అఖిలేష్ యాదవ్ ప్రభృతులు

# అమరావతిలో ఇ-పార్కు

>> వేశంలో వివిధ అంశాలపై చర్చించారు. స్పెషల్ పర్పస్ వెహికల్ కింద అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు వివిధ ప్రాజెక్టులు చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేశారని వ్యాఖ్యానించారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం 2 ప్యాకేజీల కింద నీటిని శుద్ధి చేసేందుకు రూ.411 కోట్లతో ఒక ప్యాకేజీ, నీటి సరఫరా కోసం రూ.376 కోట్లతో మరో ప్యాకేజీకి ఆమోదం తెలిపారని వివరించారు. ఎస్ఆర్ఎం, విట్ సంస్థలకు మెడికల్, డెంటల్, పారామెడికల్ కళాశాలల ఏర్పాటుకు చెరో 100 ఎకరాలు కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు.

సోమవారం సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ29 గ్రామాల పరిధిలో సిఆర్‌డిఎ అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా సిఎం నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. నీటి సరఫరాకు రూ. 64.35 కోట్లు, సీవరేజ్ వాటర్‌కు రూ. 110 కోట్లు, రహదారులకు రూ. 339.04 కోట్లు, వీధి దీపాలకు రూ. 12.25 కోట్లతో పనులకు ఆమోదం తెలిపామని వెల్లడించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ 78.01 ఎకరాల్లో ఏర్పాటు కోసం భూ సమీకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. మార్చి 31 కల్లా దాదాపు 4 వేల గృహాలను పూర్తి చేసి అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. వచ్చే మూడున్నరేళ్లలో ప్రధాన రహదారులు, వాటి అనుబంధ పనులను మరియు రెండున్నరేళ్లలో లేఅవుట్లలోని అన్ని పనులను పూర్త చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి జైశంకర్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# రూ. 904 కోట్లు

>> తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగించేందుకు కూడా సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

**ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం**

రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్‌లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సిఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు.

రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సిఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్ధిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సిఎం సూచించారు. సిఆర్‌డిఎ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సిఆర్‌డిఎ, ఎడిసికి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన షెడ్యూల్‌లో స్వల్పమార్పులు!

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన షెడ్యూల్లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి.ఆయన ఈ నెల 20న ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్ధి నామినేషన్లల్లోను, అంతకు ముందు ఎన్డీఏ పక్షాల సమావేశంలో పాల్గొంటారని సమాచారం అందుబాటులోకి వచ్చింది.ఆయన పర్యటన షెడ్యూల్లో తాజా మార్పులు చోటు చేసుకున్నట్లు సమాచారం!.ఆయన ఈ నెల 20న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ఢిల్లీ వెళ్తారంటున్నారు.

# మాజీ సిఎం వైఎస్‌జగన్‌కు రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం వైఎస్‌జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసారు.ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్ధి రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని రాజనాథ్‌సింగ్ ఫోన్‌లో జగన్‌ను కోరారు.బిజెపి ప్రతిపాదనపై పార్టీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని జగన్ ఆయనకు తెలిపినట్లు సమాచారం.ఈ విషయంలో వైఎస్సార్సీ బిజెపి ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించే అవకాశమున్నట్లు ఆ పార్టీ కీలక నేతల ద్వారా సమాచారం. కాంగ్రెస్‌కు జగన్ తమ పార్టీని సుదీర్ఘం కాలం నుంచి దూరంగా ఉంటున్నారు.

# సిఎం సమీక్ష

>> లని సిఎస్‌కు సూచించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పలుచోట్ల నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడం, కొండప్రాంతాలు కోతలకు గురికావడంతో అధికారులు ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలుచేపట్టాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సమాచారం అందించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని... అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సిఎం అన్నారు.

# యువతకు తోడ్పడండి

>> ఆయా ఒప్పందాలను అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉంటుందని మంత్రి లోకేష్ అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్,ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నూపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఏపి ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోంది. వివిధ పారిశ్రామిక సంస్థలు,ఉద్యోగార్ధులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నేపుణ్యం పోర్టల్‌ను త్వరలో ప్రారంభించబోతున్నాం. నైపుణ్యం కల్గిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి,పెట్టుబడులు,సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్,కొరియా,తైవాన్లతో కలిసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్‌మెంట్,ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాట్లపై దృష్టి సారించాం.ఆంధ్రప్రదేశ్ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు డాటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**కేంద్ర మంత్రులు నడ్డా, హర్దీప్ సింగ్‌లతో నారా లోకేష్ బేటీ**

ఢిల్లీ పర్యటనల్లో భాగం కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రులు జెపి నడ్డా, హర్దీప్ సింగ్‌లతో నారా లోకేష్ భేటీ అయ్యారు.లోకేష్ విజ్ఞప్తి మేరకు ఎపిలో యూరియా సమస్యను ఈ నెల 21లోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి జెపీ నడ్డా వాగ్దానం చేసారు. ఎపిలో బిపిసిఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించాలని,ఓఎన్‌జిసికి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురీని మంత్రి నారా లోకేష్ కోరారు.

# కేంద్ర మంత్రి సర్బానంద సోనేవాల్‌తో లోకేష్ భేటీ

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణాశాఖల మంత్రి సర్బానంద సోనేవాల్‌తో మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు లోకేష్ వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద హామీ ఇచ్చిన దుగరాజపట్నం ఓడరేవును వేగవంతం చేయాలని సూచించారు. దుగరాజపట్నం నౌకానిర్మాణం, ఓడరేవు క్లస్టర్ అభివృద్ధి కోసం గుర్తించారని అన్నారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు రెండు వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతు కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయనిమంత్రి నారా లోకేష్.తెలిపారు.తన పర్యటనల్లో భాగంగా నారా లోకేష్ ఉప రాష్ట్రపతికి ఎన్డీఎ అభ్యర్దిగా ఎన్నికైన రాధాకృష్ణన్‌ను కలిసారు.

# పర్యాటకాభివృద్ధికి కేంద్రం హామీ

>> కళాక్షేత్ర ఆడిటోరియం నిర్మాణం, రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో తెలుగు భాష, సాహిత్యాన్ని, సంగీత, నృత్య, నాటక కళలను సంరక్షించేందుకు, ప్రోత్సహించేందుకు, రచయితలకు అవకాశాలు కల్పించేందుకు సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా అభ్యర్థించానన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును పునర్ముద్రించాలని, భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన అవసరాన్ని వివరించానని తెలిపారు. సింగపూర్ విజిటర్ సెంటర్, దుబాయ్ టూరిజం హబ్ ల మాదిరిగా రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలు, సందర్శకుల సౌకర్యాలు మరింతబలోపేతం చేసేందుకు,అంతర్జాతీయ పర్యాటక డెస్క్ లు, ప్రధాన పర్యాటక అగ్రిగేటర్లకు స్థలాలు, వీసా ఫెసిలిటేషన్ కౌంటర్లు ఏర్పాటు కోసం రూ.100 కోట్లతో అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్ పీరియన్స్, ఇంటర్ ప్రెటేషన్ మరియు ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఏపీటీఐఎఫ్‌సీ) ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. ఇప్పటికే ఈ విషయమై అమరావతిలో 5 ఎకరాల భూమికి సిఎం చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రికి మంత్రి దుర్గేష్ వివరించారు. పై అభ్యర్ధలకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రి దుర్గేష్ కోరారు. భేటీలో భాగంగా రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, అమరావతిలో పర్యాటక భవన్ అంశం చర్చకు వచ్చిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అదేవిధంగా గతంలో సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని సంబంధిత పర్యాటక ప్రాంతాల అభివృద్ధి అంశాన్ని ఈ సందర్భంగా కేంద్రమంత్రితో మంత్రి దుర్గేష్ చర్చించారు.

# సమస్యలు రానివ్వొద్దు

>> మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్టానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్టానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభ నిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్టానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు, కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్ట్‌కు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్టానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియా కొరత కావాలని సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

# ఏకగ్రీవంగా ఉపరాష్ట్రపతి?

## ఇవిధ విపక్షాలతో చర్చిస్తున్న ఎన్‌డిఎ నేతలు

## ఖర్గేకు ఫోన్ చేసిన రాజ్‌నాథ్

## పోటీ రహితంగా ఎన్నుకొందామన్న జెపి నడ్డా

### తమిళనాడు నేత కావడంతో రాధాకృష్ణకు డిఎంకె మద్దతు?

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు18: మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ ప్రధాని మోదీని కలిశారు. సోమవారం మధ్యాహ్నం దిల్లీ చేరుకున్న రాధాకృష్ణన్ ఆ వెంటనే ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. అంతకుముందు దిల్లీ విమానాశ్రయంలో ఆయనకు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, భూపేంద్రయాదవ్ సహా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ థావడే స్వాగతం పలికారు. ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను, ఆదివారం సాయంత్రం బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఎంపిక చేసింది.ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికైనందుకు రాధాకృష్ణన్‌కు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా ప్రజాసేవ, వివిధ రంగాల్లో ఆయనకున్న అనుభవం దేశాన్ని సుసంపన్నం చేస్తుందని ఆయన్ని అభినందించారు. ఎల్లప్పుడూ అదే అంకితభావంతో దేశానికి ఆయన సేవలు కొనసాగించాలని కోరారు.

ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తరుణంలో ఎన్‌డీఏ తదుపరి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సహా సీనియర్ నాయకులు పాల్గొని ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఉపరాష్ట్రపతి ఎన్నికలు సెప్టెంబర్ 9న జరగనున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఉప రాష్ట్రపతి పదవీకాలం ఐదు సంవత్సరాలు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 64, 68 నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారు.

ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎంపికయ్యేందుకు ఎన్డీయే ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తోంది. పార్టీ తరఫున కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ వివిధ పార్టీల నేతలకు ఫోన్లు చేసి తమ ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, ఏకగ్రీవంగా ఎంపికయ్యేందుకు మద్దతు ఇవ్వాలని ఫోన్లు చేస్తున్నారు. ఎన్‌డిఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతివ్వాలని ఎఐసిసి మల్లి ఖార్జున ఖర్గేను రాజ్‌నాథ్ కోరినట్లు సమాచారం.రెండు సార్లు కోయంబత్తూరు నుంచి లోక్‌సభ ఎంపీగా విధులు నిర్వర్తించిన సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఇప్పటికే విపక్షాలను నడ్డా కోరారు. మరోవైపు ఎన్‌డీఏ తరఫున ఉపరాష్ట్రపతి ఎన్నికను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యవేక్షిస్తారని తెలిసింది.

పోలింగ్ ఏజెంట్‌గా పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వ్యవహరిస్తారని సమాచారం.సీపీ రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ రాష్ట్రంలోని అధికార డీఎంకే నుంచి మద్దతు లభిస్తుందని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే విపక్షాలు ఎలాంటి వైఖరిని అనుసరిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి ఎన్నిక ఉత్కంఠగా మారింది.ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడం పట్ల తమిళనాడు అధికార డిఎంకె సీనియర్ నేత టీకేఎస్ ఇళంగోవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి అయినప్పటికీ ఈ నిర్ణయం వల్ల తమ రాష్ట్రానికి ప్రత్యేకంగా జరిగే మంచి ఏమీ ఉండదని అభిప్రాయపడ్డారు. తమకు ఎలాంటి ప్రయోజనం లేనప్పుడు రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇండియా కూటమి తీసుకున్న నిర్ణయానికే తమ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు తమిళనాడును అన్నివిధాలుగా అవమానిస్తున్న కేంద్రం, వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న తరుణంలోనే తమిళులకు మేలు చేశామని చెప్పుకోవడానికి ఈ నామినేషన్ అంశాన్ని తెర పైకి తీసుకువచ్చిందని ఇళంగోవన్ ఆరోపించారు. ఉప రాష్ట్రపతి పదవిలో కొత్తగా నియమితులయ్యే వ్యక్తి ఆ హోదాలో ఐదేళ్లు కొనసాగుతారని చెప్తున్నప్పటికీ, రెండేళ్ల తర్వాత మరో వ్యక్తికి ఆ పదవిని కట్టబెడతారని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో ఆ పార్టీని అధికారంలోకి రానివ్వమని అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంపై శివసేన ఉద్దవ్ వర్గం నేత సంజయ్

రౌత్ స్పందించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఎన్డీఏ అభ్యర్థి కావడం వల్ల ఆయనకు మద్దతు ఇవ్వలేమని అన్నారు. మహారాష్ట్రకు సంబంధం ఉన్న వ్యక్తులు ఇలాంటి రాజ్యాంగ పదవులకు ఎంపిక అయితే ఆనందిస్తామని చెప్పారు.

తాము ఇండియా కూటమిలో ఉన్నందున ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై ఉద్దవ్ ఠాక్రేతో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడారని పేర్కొన్నారు. గతకొంతకాలంగా తమిళనాడు ప్రభుత్వానికి, కేంద్రానికి మధ్య విభేదాలు నెలకొన్నాయి. పాఠశాలల్లో త్రిభాషా విధానం, కేంద్ర నిధుల్లో కోత, భాషా వివాదం, రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రవర్తన వంటి విషయాల్లో ఇరువైపుల నుంచి పరస్పర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కేంద్రం హరిస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పలుమార్లు ఆరోపించారు.

# కొత్త మద్యం పాలసీ ఆరంభం

>> సడలించడం జరిగిందన్నారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్నిప్రభుత్వం కల్పించింది కాని కొన్ని సందర్భాల్లో ఇంకో 15 రోజుల్లోగా రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం ఫీజు పెంచుతామన్నారు. గతంలో ఒకేసారి ఆగస్ట్ లోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదన్నారు. ఈసారి 6 సార్లుగా చెల్లింపులు చేయవచ్చన్నారు. ఇవాల్టి నుంచి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 28 న లాటరీ తీసి బార్లు కేటాయిస్తామన్నారు. ధరఖాస్తుదారులు అప్లికేషన్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్, హైబ్రిడ్ మోడ్ లోనూ ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎంతో పారదర్శకంగా బార్ పాలసీ తీసుకురావడం జరుగుతుందన్నారు. కొత్త వారు ఈ బిజినెస్ లోకి రావడానికి కొన్ని మార్పులు చేశామన్నారు. గతంలో బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవన్నారు. ఈసారి ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు బార్లకు అనుమతి ఉంటుందన్నారు. అన్ని కేటగిరీలో అప్లికేషన్ ఫీజు 5 లక్షలు గా నిర్ణయించామన్నారు. గతంలో కేటగిరీల బట్టి 7.5 లక్షలు, 10 లక్షల వరకు బార్ల అప్లికేషన్ ఫీజు ఉండేదన్నారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని, వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో కంటే లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయన్నారు. ఎయిర్ పోర్ట్సులో బార్ల లైసెన్స్‌కు ప్రభుత్వంనుంచి త్వరలో గైడ్‌లైన్స్ రావాల్సి ఉందన్నారు.

# హలో! మోడీజీ!

>> పిలుపునిస్తోంది. ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తాం' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరు నేతలు ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను మోడీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు పిఎంఒ వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు అలాస్కా వేదికగా ఇటీవల ట్రంప్, పుతిన్ మధ్య రెండున్నర గంటలకుపైగా జరిగిన చర్చలు ఎటూ తేలకుండానే ముగిసిన విషయం తెలిసిందే.

# మరో 24 గంటలు భారీ వర్ష సూచన

>>ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వివరించారు.ఈ క్రమంలోవిజయవాడలో తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి.

**రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షపాతం నమోదు**

పాడేరు మండలంలో అత్యధికంగా 16.1 సెం.మీ వర్షపాతం నమోదు
చీడికాడ మండలం (అనకాపల్లి జిల్లా)లో 15.5 సెం.మీ వర్షపాతం
మాడుగుల(అనకాపల్లి జిల్లా)లో 15 సెం.మీ వర్షపాతం
కె.కోటపాడు(అనకాపల్లి జిల్లా)లో 15 సెం.మీ వర్షపాతం
పెదగంట్యాడ(విశాఖ జిల్లా)లో 14.9 సెం.మీ వర్షపాతం
దేవరపల్లి(అనకాపల్లి జిల్లా)లో 14.9 సెం.మీ వర్షపాతం
కొత్తవలస(విజయనగరం జిల్లా)లో 14.4 సెం.మీ వర్షపాతం
గాజువాక(విశాఖ జిల్లా)లో 14.1 సెం.మీ వర్షపాతం
చోడవరం(అనకాపల్లి జిల్లా)లో 14.1 సెం.మీ వర్షపాతం
ఆనందపురం(విశాఖ జిల్లా)లో 13.7 సెం.మీ వర్షపాతం నమోదైంది.ఇక సోమవారం గడిచిన 12 గంటల్లో పాడేరులో 16 సెం.మీ. అత్యధిక వర్షపాతం
7 ప్రాంతాల్లో 10 సెంటీమీటర్లకు మించి వర్షపాతం నమోదు
చోడవరంలో 14, భీమిలిలో 13, వేపాడలో 13 సెం.మీ. వర్షపాతం
అనకాపల్లిలో 12.2, నర్సీపట్నంలో 11, విశాఖలో 11 సెం.మీ. వర్షపాతం
ఎలమంచిలిలో 10, మందసలో 8, ఎస్.కోటలో 8 సెం.మీ. వర్షపాతం
రణస్థలంలో 7, తునిలో 6, విజయనగరంలో 5.9 సెం.మీ. వర్షపాతం
పలాసలో 4.7, నందికొట్కూరులో 5.4, కర్నూలులో 3.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

**ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వస్తున్న వరద నీరు**

విజయవాడ ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వస్తున్న వరద నీరు చేరుతుంది,
ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీకి 2.89 లక్షల క్యూసెక్కుల నీరు
బ్యారేజీ నుంచి దిగువకు 3.20 లక్షల క్యూసెక్కులు విడుదల
బ్యారేజీ 60 గేట్లు 8 అడుగులు, 9 గేట్లు 7 అడుగులు ఎత్తిన అధికారులు
ఒక గేటును పూర్తిగా మూసివేసినట్లు చెప్పిన జలవనరుల శాఖ
ప్రస్తుతానికి ప్రవాహం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# వారం - వర్జ్యం

19-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
ఏకాదశి మ.3.35
ఆరుద్ర రా.1.09
వర్జ్యం : మ.12.49-2.22
దు.ఉ.8.25-9.16, 2) రా.11.34-12.25
శుభసమయం: ఉ.6.30-7.15
రాహుకాలం - మ.3.00-4.30

# వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ప్రయాణాలు.

**వృషభం :** భూ వివాదులు కుటుంబ సమస్యలు తీరి ఊరటచెందుతారు. ధన లాభం.

**మిథునం:** రాజకీయ రంగాలలోని వారికి యోగదాయకమైన కాలం. మధ్యవర్తిత్వం లభించదు.

**కర్కాటకం :** శ్రమకు తగిన ఫలితం ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం.

**కన్య :** కుటుంబ సమస్యలు కొంతవరకు తీరతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**తుల :** పట్టుదలతో ముందుకు సాగుతారు. బంధువులనుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** అప్రయత్న కార్యసిద్ధి. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** హోదాలు, ఉన్నత పదవుల్లో ఉన్నవారితో పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం :** వ్యాపారాలు లాభాలబాటలో సాగుతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బస్సును ఢీకొన్న టెంపో

>> దర్శనం అనంతరం సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే తాను ఒకటి తలచినా, దైవం ఒకటి తలచిందన్న చందాన 9 గంటల ప్రాంతంలో సత్యసాయి జిల్లా తనకల్లు మండలం మండిపల్లి క్రాస్ వద్ద వారు ప్రయాణిస్తున్న టెంపో ట్రావెల్ వెళ్లి మరో టెంపో ట్రావెల్‌ను ఓవర్ టేక్ చేయబోయి మదనపల్లి నుంచి కదిరి వైపు వెళ్తున్న ఏపిఎస్ ఆర్టిసి బస్సును ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించారు. అదుపు తప్పడంతో మదనపల్లికి వెళ్తున్న ఆర్టిసి బస్సును ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఐ గోపి ప్రమాద విషయం తెలుసుకుని అక్కడ పరిస్థితిని సమీక్షించారు. ఈ రోడ్డు ప్రమాదంలో పవన్‌కుమార్ అత్త అనసూయమ్మ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగాగాయపడిన మణికంట(36), నాగేంద్రప్ప(35), జాన్వి(4)లు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యంలోనే మృతి చెందారు. రిత్విక పరిస్థితి ప్రస్తుతం అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వెనుకవైపు వస్తున్న మరో టెంపో వాహనం, ముందున్న టెంపో వాహనంను ఢీ కొనడంతో రోడ్డుప్రమాదం జరిగింది. పోలీసులు పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే కదిరి ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించడం బాధాకరం : రవాణాశాఖ మంత్రి మండ్లిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

సత్యసాయి జిల్లా తనకల్లు మండలం మండిపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం బాధాకరమని, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిందన్న సంఘటనపై మంత్రి వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# భక్తుల భద్రతే ధ్యేయంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు



- తొమ్మిది రోజులు రద్దీ, వాహనాల రాకపోకలపై అంచనాకు సాంకేతిక సాయం
- ఆర్టీసి బస్సుల్లో భక్తులు కొండకు చేరుకునేలా ప్రణాళికలు
- జిల్లాయంత్రాంగంతో సమీక్షలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రతే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించి సమన్వయంతో వ్యవహరించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు తిరుమలకు వచ్చే భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు అంచనా వేసేందుకు సాంకేతిక సాయం తీసుకోవాలని నిర్ణయించారు. వీలైనంత వరకు బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులను తిరుమలకు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల భద్రత, రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. సెప్టెంబర్ 24వతేదీ బుధవారం నుండి అక్టోబర్ 2వతేదీ గురువారం వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణ, మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణకు గ్యాలరీల్లో సౌకర్యాలు,అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం జగదీశ్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 24నుండి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయంలోపల, గ్యాలరీల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భద్రత పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల పార్కింగ్‌కు అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసులతో సమన్వయంతో ఏర్పాట్లు, ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇఒ ఆదేశించారు. అలిపిరి వద్ద ద్విచక్రవాహనాలు, నాలుగుచక్రాల వాహనాలు రాకపోకలు అంచనాకు, పార్కింగ్ ప్రాంతాలు, ఎక్కువగా వాహనాలు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తామని ఇఒ తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా, భక్తులను ఆకట్టుకునేలా శ్రీవారి ఆలయం, తిరుమలలోని పలు ముఖ్యకూడళ్లను సర్వాంగసుందరంగా అలంకరిస్తామన్నారు. ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజనీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుధ్యం, ఉద్యానవన విభాగం అలంకరణలు, శ్రీవారిసేవకుల సేవలు, మే ఐ హెల్ప్‌యు కేంద్రాలు, మీడియా, సామాజిక మాధ్యమాల ప్రచారం, సాంస్కృతిక కార్యక్రమాలు,టిటిడి ,ఏపిఎస్ఆర్టీసి రవాణా సదుపాయాలు తదితర వాటిపై సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 24వ నుండి జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు 24వతేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు పెద్దశేషవాహనసేవ ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో అశేషసంఖ్యలో విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందించాలని ఆదేశించారు. అంగరంగవైబవంగా, విజయవంతంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.


## ఉగ్ర లింకులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కీలక వ్యాఖ్యలు

**విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** మతోన్మాదం ఒక విష బీజంగా పెరిగే ప్రయత్నం విజయనగరం ప్రాంతంలో జరుగుతోందని, ఉగ్రవాద ప్రేరేపిత వ్యక్తులు దొరకడం పరిస్థితిని చాటి చెబుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివి మాధవ్ అన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలకు కూటమి ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ కఠిన చర్యలు తీసుకుని ఉగ్రవాదాన్ని అణచి వేస్తామన్నారు. సోమవారం జరిగిన విజయనగరం జిల్లా పార్టీ విస్తృత సమావేశంలో ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. విజయనగరం సాంస్కృతిక రాజధానిగా పేరొందిందన్నారు. కాలక్రమంలో ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. ఒకప్పుడు ఫైలేరియా వంటి వ్యాధులతో ప్రజలు బాధపడిన పరిస్థితి వుండేదన్నారు.

## రైతు,కౌలు రైతు, వ్యవసాయ కార్మికల సమస్యలను పరిష్కరించండి

పెదనందిపాడు ఆగస్టు 18 (ప్రభాతవార్త). రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా సోమవారం పెదనందిపాడు తాహిశీల్దార్ ఎస్. హేనప్రియకు రైతు,కౌలు రైతుసంఘం.మండల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ, కౌలు రైతులకు భూ యజమాని అనుమతితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చి, బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు కూడా వర్తింపజేయా అన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రత్తి, వరి పంట వేసిన రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని అన్నారు. గుంటూరు ఛానల్, కొండవీటి వాగు, ఇతర కాలువల పూడికలు తీసి బాగు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం క్రింద కుటుంబానికి 200 రోజులు పని కల్పించి, రోజుకు 600 రూపాయల వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కౌలు రైతు సంఘం మండల నాయకులు నల్లమోతు రాజేంద్ర, రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు, నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, మర్రి లక్ష్మి ్మ తదితరులు



## పాస్టర్ల సంక్షేమానికి అసోసియేషన్ కృషి

తెనాలి టౌన్ ఆగస్ట్ 18 (ప్రభాతవార్త): పాస్టర్ల సంక్షేమం కోసం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేస్తుందని,బిషప్ లు జాన్ పాల్,పరంజ్యోతి తెలిపారు.పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి,ఆగస్టు నెల సమావేశాన్ని సోమవారం స్థానిక నందుల పేట లోని ఏకలవ్య విగ్రహం సమీపంలో గల బిషప్ అన్నం ఆదాం యొక్క ప్రార్ధనా మందిరంలో నిర్వహించారు.సమావేశానికి అసోసియేషన్ ప్రతినిధి బిషప్ ఆదాం అధ్యక్షత వహించగా అసోసియేషన్ కోశాధికారి విలియం కేరి సభా కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి అసోసియేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్,అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుమారు వందమంది పట్టణానికి చెందిన పాస్టర్లు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ పాస్టర్ల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అసోసియేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. అసోసియేషన్ సమావేశ నిర్వహణ కార్యవర్గ సభ్యుల సహకారంతో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న కాలంలో అసోసియేషన్ ద్వారా పాస్టర్లకు గొప్ప సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. దైవ సేవకుల అవసరతల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి సమయపాలన తద్వారా జరిగే సంఘం కూర్పు, దేవుడు చేసే గొప్ప కార్యాలను వాక్య పూర్వకంగా తెలియజేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు బిషప్ గద్దం సాధుతామస్ జూనియర్ మాట్లాడుతూ వచ్చేనెల 30వ తేదీన అసోసియేషన్ మాస సమావేశం గద్దం థామస్ ప్రాంగణంలో ఐతానగర్లో జరుగుతుందని అసోసియేషన్ కార్యవర్గం,సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.ఈ సమావేశాన్ని అసోసియేషన్ కార్యదర్శి రెవరెండ్ సువర్ణ రాజు,సహాయ కార్యదర్శులు రావూరి విక్టర్ పాల్, మల్లవరపు విజయ్ కుమారులు పర్యవేక్షి ంచారు. దేవుని స్తుతి,వాక్య పరిచర్య నడుమ సాగిన ఆ సమావేశంలో పాస్టర్లకు ప్రేమ విందు అందించి, కానుకలను సమర్పించారు. బిషప్ అన్నం ఆదం వీరి కుమారులు అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ పాల్, అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు బిషప్ పరంజ్యోతి, బిషప్ సాధుతామస్ జూనియర్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గద్దం జాన్ బాబు, రజినీకాంత్,షద్రక్,పట్టణంలోని పాస్టర్లు పాల్గొన్నారు.



## మున్సిపల్ గ్రీవెన్స్ కు పది అర్జీలు:

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 18 (ప్రభాతవార్త): మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)గ్రీవెన్స్ కి మొత్తం పది అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ విఎం. లక్ష్మీ ్మపతిరావు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మురుగు కాల్వల ఏర్పాటు,మున్సిపల్ మంచినీరు రావట్లేదని, ఫిర్యాదులు అందినట్లు,ఖాళీ స్థలాల్లో పిచ్చిచెట్లు,ముళ్ళకంపలు తొలగించాలని,టౌన్ ప్లానింగ్ విభాగానికి ఆక్రమణలు తొలగించాలిసిందిగా,అలాగే ఆగిన పెన్షన్ పునరుద్ధరణ చేయాల్సిందిగా ఫిర్యాదులు అందినట్లుగా కమీషనర్ తెలిపారు.ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఓ రాంప్రసాద్,మేనేజర్ విల్సన్ జయకర్,ఏసీపి వాణి, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఫోటో నెం 4 ను క్రింది వార్తకు వాడుకోవలెను

## కాంట్రాక్టర్లతో మున్సిపల్ కమీషనర్ సమావేశం

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 18 (ప్రభాతవార్త): పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలు గురించి మున్సిపల్ కాంట్రాక్టర్లతో కమీషనర్ విఎం. లక్ష్మీ ్మపతిరావు సమావేశమయ్యారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్లో సమావేశమైన ఆయన,వార్డుల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షి ంచారు.పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు తమ సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. లక్షలరూపాయలు వెచ్చించి పనులు చేస్తున్నప్పటికి,బిల్లులు సకాలంలో మంజూరుకావటం లేదని,తమ సమస్యలను ఏకరువు పెట్టి,తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాసరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జడివానతో జలాశయాలకు అంతగా చేరని నీరు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాత వార్తప్రతి నిధి:** బంగాళా ఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాల ప్రభావంతో గత నెల రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలకు వాననీరు అంతంత మాత్రంగానే చేరుతోంది. గత నాలుగు రోజులుగా చిరుజల్లులు, జడివాన కురుస్తుండటంతో ఈ వాననీరు ఏమాత్రం జలాశయాలకు పెద్దగా చేరలేదని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం అంచనా. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తిరుమల, తిరుపతితోబాటు శ్రీకాళహస్తి, సత్యవేడు, చిత్తూరు, పుత్తూరు ప్రాంతాల్లో మాదిరిగానే వాన కురుస్తోంది. తిరుమలలోని ఐదు జలాశయాల్లో గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు,పాపవినాశనం 697.14అడుగులు , ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం. తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాలను తిరుమలలో వర్షపునీటిని నిల్వకోసం 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మించారు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్ల నీటిసామర్థ్యం ఉంటుంది. గత ఏడాది కురిసిన వరదలతో నిండిన జలాశయాల్లో నీరు ఇప్పటికీ భక్తుల అవసరాలకు ఆశించినంత ఉన్నాయి. జలాశయాల్లోని నీరు మరో ఏడెనిమిదినెలల వరకు నీటిసమస్యతలెత్తే పరిస్థితి లేదని టిటిడి అంచనా. దేవుని ఆశీస్సులతో వాన కురిసి పూర్తిస్థాయిలో జలాశయాలు నిండితే మరో ఏడాదిన్నర వరకు నీటికొరత ఉండదు.



## లంచం కేసులో వైద్యాధికారి

### తక్షణమే పెన్షన్, గ్రాట్యుటీ నిలిపివేయాలని

### మంత్రి సత్యకుమార్ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారి(డిఎంహెచ్ ఓ)గా పనిచేస్తూ రూ.30,000 లంచానికి ఆశపడిన ఒక డాక్టరుకు నేడు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. 2017లో ఆ అధికారి ఒక ప్రైవేట్ ఆసుపత్రి మరియు స్కానింగ్ సెంటర్ సేవల కొనసాగింపునకు( రెన్యువల్) లంచం అడిగినట్లు సమాచారం అందడంతో అవినీతి నిరోధక శాఖ(ఎసిబి) అధికారులు వలపన్ని రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ విషయంలో ఎసిబి 2019లో నమోదు చేసిన కేసుపై విచారణ చేపట్టిన కర్నూలు ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం గత నెల ఇచ్చిన తీర్పులో సదరు వైద్యాధికారి లంచం తీసుకున్నట్లు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో 2020లో పదవీ విరమణ చేసిన సదరు అధికారికి నియమాల ప్రకారం పింఛను మరియు గ్రాట్యుటీ చెల్లింపులను తక్షణమే నిలిపివేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారంనాడు ఆదేశాలిచ్చారు. ముడుపుల ఆరోపణలో న్యాయస్థానంలో విచారణ ఎదుర్కొంటున్న ఆ అధికారి 2020లో పదవీ విరమణ చేశారు. నియమాల ప్రకారం ఆ అధికారికి పింఛను మొత్తంలో 75 శాతాన్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. వైద్యారోగ్య శాఖామంత్రి నేటి ఆదేశాలతో ఈ నెల నుంచి పెన్షన్ చెల్లింపును నిలిపివేస్తారు. ఆంధ్రప్రదేశ్ సవరించిన పెన్షన్ నిబంధనలు,1980 ప్రకారం ముడుపుల కేసుల్లో దోషులుగా నిర్ధారణ అయిన వారికి పింఛను, గ్రాట్యుటీ చెల్లింపులు చేయబడవు. 2020లో నమోదైన ఈ కేసులో సదరు కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారిని గత నెలలో దోషిగా నిర్ధారించి ఒక ఏడాది పాటు కఠిన కారాగార శిక్షను, రూ.10,000 జరిమానాను కర్నూలు ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం విధించింది. ప్రస్తుత నియమాల ప్రకారం 62 ఏళ్లకు పదవీ విరమణ చేసిన డిఎంహెచ్ఓలకు జీవితకాలం నెలకు సుమారు రూ.1,00,000కు పైగా పెన్షన్ పొందే అవకాశముంది. దీంతోపాటు సుమారు రూ.20 లక్షలు గ్రాట్యుటీ అందుతుంది. రూ.30,000 లంచానికి ఆశపడిన సదరు కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారి ఈ మొత్తాన్ని కోల్పోయే పరిస్థితి ఎర్పడింది.

## గంజాయి ముఠా అరెస్ట్

తెనాలి టౌన్ ఆగస్ట్ 18 (ప్రభాతవార్త): గంజాయి సేవిస్తున్న 15మందిని అరెస్ట్ చేసినట్లు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బీ.జనార్ధనరావు తెలిపారు.వివరాల్లోకి వెళితే, విశ్వసనీయ సమాచారం మేరకు నిషేధిత మాదకద్రవ్యం అయిన గంజాయి ని, పట్టణంలోని సుల్తానాబాద్ సుందరయ్య నగర్ కాలనిలో టీపిఆర్ చర్చి సమీపంలోని ఖాళీస్థలాల్లో ఎనిమిది మంది వ్యక్తులు గంజాయి సేవిస్తుండగా,త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు తన సిబ్బందితో నిందితులని అరెస్ట్ చేయగా,ఒకరు పారిపోయారని వారినుండి కిలో ముప్పావుగ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నమన్నారు.అలాగే మరో గంజాయి కేసులో కొల్లిపర లో ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుండి కిలో ఆరువందల గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్నమన్నారు.అనంతరం పట్టణంలోని సుల్తానాబాద్ ప్రాంతంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దృష్టిపెట్టి,ఆప్రాంతంలోని ముళ్ల పొదలు,పిచ్చిచెట్లను సోమవారం ప్రొక్లెయిన్ సహాయంతో ఆప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. నేరస్తులు మాకాంవేసే ప్రాంతాలను ద్వంసం చేశారు. ఈ సందర్భంగా త్రీటౌన్ సీఐ ఎస్.రమేష్ బాబు,సిబ్బంది పి. మురళి,డి.సురేష్,ఎస్. జైకర్, అబ్దుల్ సలాం లను డిఎస్పి బీ. జనార్ధనరావు అభినందించారు.



# తిరుమల సమాచారం

## వేదోక్తంగా రెండోరోజూ శ్రీనివాస విశ్వశాంతిమహాయాగం

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరి వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠంలో జరుగుతున్న సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం రెండోరోజూ సోమవారం వేదోక్తంగా కొనసాగింది. సోమవారం ఉదయం యధాప్రకారం ఎస్వీవేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యం అవధాని ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా 32మంది వేదపండితులు వేదమంత్రాలతో వేదపారాయణం, సుందరకాండపారాయణం



వైదిక క్రతువులు నిర్వహించారు.

## పోలీసులకు కానిస్టేబుల్ గుర్రప్ప ఆదర్శం

- భక్తుడికి సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడినందుకు సన్మానం

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో ప్రజలకు చిన్నకష్టమొచ్చినా వెంటనే కనిపించేది పోలీసులేనని, పోలీసులు ఎక్కడ విధులు నిర్వహించినా సమయస్పూర్తితో వ్యవహరించాలని, పరిసరాలను గమనించాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. మరీ యాత్రాస్థలం,పుణ్యక్షేత్రం వంటి తిరుపతి,తిరుమలలో పనిచేసే పోలీసుకానిస్టేబుళ్ళు, అధికారులు సేవాభావంతో, మరింత జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నాలురోజుల క్రిందట తిరుమలలో ఆలయ పదమరమాఢవీధిలో తెలంగాణా సంగారెడ్డి జిల్లా భక్తుడు ఎం.శ్రీనివాస్(61)ఉన్నఫళంగా క్రిందపడిపోయాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న తిరుమల 1టౌన్ కానిస్టేబుల్ జి.గుర్రప్ప మానవతాదృక్పథంతో సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. అందరూ ఇతనిని ఆదర్శంగా తీసుకుని సేవలందించాలని సోమవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పిలిచి ప్రత్యేకంగా అభినందించి,2వేల రూపాయలు నగదు బహుమానంతో సన్మానించారు.



## పటిష్టంగా రిటైనింగ్ గోడల నిర్మాణం

- ఘాట్‌లో పూలమొక్కలు - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినుండి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో కాంక్రీట్‌తో రీటైనింగ్ గోడల నిర్మాణం నాణ్యతగా ఉండాలని, పటిష్టంగా చేపట్టాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ప్రమాదాల నివారణకు రెండోఘాట్‌లో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులతోబాటు రీటైనింగ్ వాల్ నిర్మాణపనులను ఆయన సోమవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు సురక్షితమైన ప్రయాణం కోసం ఘాట్‌రోడ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రెండోఘాట్‌లో అక్కడక్కడ తొట్లెలు ఏర్పాటుచేసి నీటిని నింపాలన్నారు. పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాలని, భక్తులు కూడా నిరుపయోగ పదార్థాలు, వస్తువులను ఘాట్‌రోడ్లపై వేయరాదని కోరారు. భక్తులకు మరింత ఆహ్లాదం కలిగించేందుకు పూలమొక్కలతో సుందరీకరించాలని, ఇందుకోసం అవసరమైన చోట భూమిచదునుచేసి మొక్కలు పెంచాలని అధికారులను ఆదేశించారు.



## నాలుగురోజులు వందవాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం

- అలిపిరిలో సాఫీగా సాగుతున్న వాహనాలు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతి నిధి:** దేశంనలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేయడంతో అలిపిరిలో టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రం సేవలందిస్తోంది. ఈనెల 15వతేదీ నుండి అమలులోకి వచ్చిన అలిపిరి టోల్‌గేట్‌లో "ఫాస్టాగ్"తప్పనిసరి ఆదేశంతో ఈ సౌకర్యం లేని వాహనాలకు అలిపిరి వద్ద ఐసిఐసిఐ బ్యాంకు సాయంతో సౌకర్యం కల్పిస్తున్నారు. ఆ బ్యాంకు సిబ్బంది ఇక్కడ ప్రత్యేక కౌంటర్ తెరిచారు. గత నాలుగురోజులుగా తమిళనాడు, తెలుగురాష్ట్రాలతోబాటు మహారాష్ట్రకు చెందిన యాత్రికుల వాహనాలకు వందవరకు ఫాస్గాగ్ స్టిక్కర్లు వేయడం జరిగింది. ఇందుకుగాను 400 రూపాయలు వసూలుచేస్తున్నారు. దీనిలో 100 రూపాయలు రీఛార్జి, మరో వంద డిపాజిట్‌గా, మరో 100 రీఫండ్,ఇంకో వంద సర్వీస్‌ఛార్జీగా వసూలుచేస్తున్నట్లు కేంద్రం సిబ్బంది తెలిపారు. మొత్తంమీద ఈ వాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం బావుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫాస్టాగ్ వల్ల టోల్‌గేట్‌లో త్వరగా వాహనాలు తిరుమలకు కదిలే వీలుంటుంది. ఇదేగాక రీఛార్జి చేయించుకోని వాహనదారులు, ఏదేని సమస్యలు ఉన్న వాహనదారులు ఇక్కడ సేవలందుకుంటున్నారు.




## మొదటిదశలో రూ.2కోట్లు నిధులు

- సిద్దేశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

**యర్రావారిపాళెం,ఆగస్టు 18ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, ఆధ్యాత్మిక క్షేత్రం తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయం మొదటి దశ పున:నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ జరిగింది. టిటిడి నుండి తొలివిడతగా 2కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేశారు. సోమవారం ఉదయం సిద్దేశ్వరస్వామి ఆలయంవద్దకు చేరుకున్న టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, మనోహర్ ,ఇఒ జగన్మోహన్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 23/ఎ.టి.ఓ/నిట్ నెం. 641-646/2025-26, తేది: 14.08.2025
గ్రా.నీ.స & పా.డివిజన్, బాపట్ల వారి కార్యాలయ పరిధిలో చినగంజాం మండలం పల్లిపాలెం టీవీలో త్రాగునీరు, డ్రస్ చేంజింగ్ రూమ్స్ & మరుగు దొడ్ల సౌకర్యాల కల్పన నిమిత్తం 6 పనులకు అంచనా విలువ: రూ.49.50 లక్షలకు టెండర్లు తేది: 21.08.2025 నుండి www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, బాపట్ల.
DIPR.NO. 17280/CL/ADVT/1/1/2022-23 తేది: 18.08.2025

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. 72/MAU61-EE0ED(OTH)/17/2025-ED, Dt:14/08/2025
E PROCUREMENT TENDER NOTICE
Name of Work: APCRDA - "Allotment of plots on Freehold Basis for Development Conventional Center at Amaravati, Andhra Pradesh".
The bid can be downloaded on AP e-procurement portal from 19.08.2025 to 04.09.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 04.09.2025 up to 15.00 Hrs, Technical bid opening 04.09.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
E PROCUREMENT TENDER NOTICE
NIT No. 73/MAU61-ADMN0IS(APWS)/23/2025-IS, Dated: 16/08/2025
Name of Work: APCRDA - "RFP for Selection of System Integrator for Implementation and Operation of Construction Command Centre (CCC) for Real-Time Monitoring of Construction Activities of APCRDA & ADCL for the period of 2 years".
The bid can be downloaded on AP e-procurement portal from 19.08.2025 to 04.09.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 04.09.2025 up to 15.00 Hrs, Technical bid opening 04.09.2025 @ 16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner
APCRDA, Vijayawada

వార్త


కఠినంగా ఉన్నదాన్ని సరళంగానూ, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ, అలవాటుగా ఉన్నదాన్ని ఆహ్లాదంగానూ తయారు చేసుకో.

న- కె. స్టాన్ స్లావిస్కి

# చిక్కుల్లో ఎన్నికల సంఘం!

సమయం, సందర్భమూ ఒకటే. కానీ వాటిపై స్పందించేవారు వేర్వేరు. ఒక ఔనంటే, మరొకరు కాదంటారు. అది రాజకీయపక్షాల నైజం. కానీ ఇక్కడ ఇద్దరూ ప్రజాస్వామ్యబద్ధంగా మెలగాల్సినవాళ్లే ! అయినా ఎవరి తీరు వారిదే, ఎవరి వాదన వారిదే .మధ్యన ఓటరు హక్కులకు చిక్కొచ్చిపడింది. బీహార్ లో ఓటర్ సమగ్ర జాబితా సవరణ ప్రక్రియ తదనంతర పరిణామాలలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్లో 'ఓటు అధికార్ యాత్ర'కి శ్రీకారం చుట్టడంతో కేంద్ర ఎన్నికల సంఘం అత్యవసరంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి 'ఓట్ చోర్' అనడమే రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. రాజకీయులు ఎవరు ఏం చేసినా విపక్షం వారు ఖచ్చితంగా దానిని కాదనడం ఇప్పుడున్న రాజకీయాల్లో ధోరణి. కానీ స్వయం ప్రతిపత్తి ఉన్న సర్వస్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం సవాళ్లతో ముందుకొచ్చింది. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) జరిగిన విశేషాలను, అంతకు ముందు కర్ణాటకలోని మహదేవపురం నియోజకవర్గంలో జరిగిన దొంగ ఓట్లు తంతును విశ్లేషిస్తూ పలుమార్లు దేశమంతా యాగీ చేస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నిజానికి రాహుల్ గాంధీ ఇంత క్రితం చేపట్టిన అన్ని కార్యక్రమాలు కన్నా మిన్నగా ఓట్ అధికార యాత్రకు మంచి స్పందన లభిస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన కర్ణాటక ఎన్నికలనాటి నకిలీ దొంగ ఓట్ల విశేషాలను ఇన్నాళ్లకు పూర్తి సాక్ష్యాలతో కనుగొని ప్రచారంలోకి తేవడం ఎన్నికల సంఘానికి చికాకు కలిగించింది. త్వరలో జరగబోవు బీహార్ ఎన్నికలకు ఓటర్ల సవరణలతో ఎన్నికలకు సంసిద్ధమవుతున్న తీరును రాహుల్ గాంధీ చర్చలోకి తెచ్చారు. ఇవన్నీ ఎన్నికల కమిషనర్‌కు రుచించినట్లుగా లేదు. ఏకంగా ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీకి అల్టిమేటం జారీ చేసే స్థాయికి వెళ్లిపోయింది. ఆదివారం జరిగిన ఎన్నికల సంఘం విస్తృత మీడియా సమావేశంలో చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ స్వయంగా పాల్గొన్నారు. సాధారణంగా ఇలాంటి వివరణలకు ఇతర కమిషనర్లు పాల్గొంటారు. కానీ ఈసారి ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలకు స్వయంగా ప్రధాన ఎన్నికల కమిషనరే నడుం కట్టారు. అందరి ఓటు హక్కు కాపాడటమే తమ ప్రధాన విధి అని బీహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ అత్యంత పారదర్శకంగా కొనసాగుతోందని సిఇసి స్పష్టం చేశారు. అంతేకాదు సాదాసీదా వివరణలతో సరిపెట్టకుండా రాహుల్ గాంధీ మీద తీవ్ర ఆరోపణలు కూడా చేశారు. విపక్షాల ఆరోపణలకు అధికారపక్షాల నుంచి వివరణలొస్తుంటాయి. అందులో ప్రత్యారోపణలు కూడా ఉంటుంటాయి. "మా భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయొద్దని పరోక్షంగా రాహుల్ గాంధీని ప్రస్తావిస్తూ సీఈసీ హెచ్చరించారు. అలాంటి వారి ఆటలు సాగనివ్వబోమని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్లపై నకిలీలనే ముద్ర వేస్తే ఎత్తుగడలను తాము అంగీకరించబోమని కూడా హెచ్చరించారు. ఓటర్లలో చైతన్యానికి బీహార్‌లో రాహుల్ గాంధీ యాత్రకు శ్రీకారం చుట్టిన సందర్భంలో అదే రోజు ఆదివారం ఇతర ఎన్నికల కమిషనర్లతో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జాతీయ మీడియాతో మాట్లాడారు. ఒక పక్క ఓటు హక్కు ఉండి కూడా మృతుల జాబితాలో చేర్చబడిన కొందరు ఓటర్లతో రాహుల్ గాంధీ భేటీ అయిన వార్తలు విస్తృతంగా మీడియా కెక్కాయి. తద్వారా తాము ఆధార పూరిత ఆరోపణలే చేశామని రాహుల్ గాంధీ చెప్పజూసారు. కాగా అలాంటి విషయాలనే మీ ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. తమ వద్దనున్న ఆరోపణలకు ఆధారాలుంటే వారం రోజుల్లో ప్రమాణ పత్ర రూపంలో సంతకంతో సమర్పించాలని లేని పక్షంలో అలాంటి ఆరోపణలను నిరాధారంగా పరిగణిస్తామని వివరించారు. అనుమానాలు ఉన్నచోట ఆధారాలు తప్పుకాదు. కానీ విపక్షాలు రాజకీయం చేస్తున్నారంటూ ఆరోపించడం, సవాళ్లు విసరడం ఎన్నికల సంఘానికి అంతగా నప్పని పని. ఎన్నికల సంఘ వ్యవహార శైలి హేతుబద్ధంగా ఉండాలి. భవిష్యత్ తరాలకు అనుసరణీయంగా ఉండాలి. అందుచేత రాజకీయ పక్షాల ఆరోపణలు ఎలాంటివైనా వ్యక్తిగతంగా తీసుకోరాదు. వాటికి వివరణలిచ్చేటపుడు అనుకోకుండా జరిగిన లోపాలను సరిదిద్దే ప్రక్రియలా కాకుండా సాగతీత వ్యవహారంలా ఉండనీయరాదు. కాగా తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ ప్రమాణ పత్రాలు దాఖలు చేయలేని పక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని హుకుం జారీ చేశారు. ఈ రెండూ తప్ప మరో ప్రత్యామ్నాయమే లేదని స్పష్టం చేశారు. 'ఓట్ల చోరీ' అనే పదాన్ని విపక్ష నేత ఉపయోగించడం రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆగ్రహం వెలిబుచ్చారు. దొంగ ఓట్లు, నకిలీ ఓట్లు, డబుల్‌ఓట్లు పేరిట ఓటర్లను అవమానిస్తే ఎన్నికల సంఘం మౌనంగా ఉండదని మరో హెచ్చరిక. చివరికి ఈ విషయం సిఇసి జ్ఞానేశ్‌కుమార్‌పై ఇండియా కూటమి అభిశంసన తీర్మానం పెట్టేంతవరకు వెళ్లింది. ఇలాంటి పరిణామాలు దురదృష్టకరం. ఇరువర్గాలు చెబుతున్నట్లు 'ఒక వ్యక్తికి ఒకే ఓటు' అన్న మౌలిక ప్రాథమిక హక్కు లక్ష్యగా రాజకీయ పక్షాలు, ఎన్నికల సంఘం కలిసి ప్రయాణం సాగిస్తే పది కాలాలపాటు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.!

> ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.
>
> — అబ్రహాంలింకన్



> భయం వలన పొందే ఆధిపత్యం కన్నా, అభిమానంతో పొందే బానిసత్వం మిన్న.
>
> — మహాత్మా గాంధీ



# ప్రజావాక్కు



### చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదికప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతందాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది.ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్యవీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదు .న్యాయవ్యవస్థ వేగంగా స్పందించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

కరోనా వైరస్ కన్న ముందు నడిచిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి పునఃప్రారంభించాలి. రైలు కొన్నిరోజులు నిలుపుదల చేసి తిరిగిప్రారంభించడం జరిగింది. కానీ ఎక్కువగా ప్యాసింజర్ రైళ్లు అప్పటిలాగా తిరిగి ప్రారంభించలేదు. కొన్ని ఎక్స్‌ప్రెస్ రైలు కూడా ప్రతి రైల్వేస్టేషన్లలో వచ్చేటప్పుడు పోయేటప్పుడు తప్పనిసరిగా ఆగాలి. గతంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. కొన్ని రైళ్లు నడవకపోవడంతో పేద ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కరోనా వైరస్‌కన్నా ముందు గతంలో ప్రతి రైల్వే స్టేషన్లలో ఆగిన ప్రతి రైలు ఇప్పుడు కూడా నడిచే విధంగా రైల్వే ఉన్నత అధికారులు కృషి చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### మాదకద్రవ్యాలపై నియంత్రణ అవసరం

మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి.వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. మద్యం,మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘాఏర్పాటుచేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ పంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయ కక్ష్యలు,కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదం లేకుండా మనకు ఓటు వేయమని వారిని ఏ ప్రభుత్వ పథకాలు ఇచ్చి వారిని ఆ ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి. కానీ అలాకాకుండా వారిని ఎత్తిపొడుస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడంతోపాటు, వారిని అభివృద్ధికి దూరం చేయడం తగిన పని.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

### అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగం

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో అన్న దాతలు ఆగం అవుతూ వున్నారు. బహుళ సమస్యలతో సతమతం అవుతున్న రైతన్నలను చెడ గొట్టు వానలు నిండా ముంచుతూ వున్నాయి వారం రోజుల నుండి వివిధ జిల్లాలలో గాలి వాన అలజడి చేస్తుంది ఈదురు గాలులు వడ గండ్ల తో కురుస్తున్న వర్షాల వల్ల పొలాల్లో పంటలే కాక తోటలకు నష్టం కలుగుతూ వుంది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి రేకుల ఇల్లు కూలాయి మామిడి మునగ బొప్పాయి తోటలు నష్టం కలుగుతూ వుంది పిడుగు పాటుకు జీవాలు మరణిస్తూ వున్నాయి అకాల వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలి సర్వే చేసి వారికి పంట నష్టం అందచేయాలి.

-కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

రాష్ట్రంలో రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్లు మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము. ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు. వారు చేర్పించి అందరిని ఇన్స్పైర్ చేయచ్చుకదా.

- సునీల్ కుర్రే, ఆరేపల్లి,భూపాలపల్లి

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పాఠశాల విద్యలో మాతృభాష తప్పనిసరి!

*నిజానికి ఆల్ ఇండియా సర్వీసు కోసం జరిపే పరీక్షల్లో కూడా మాతృభాష వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదిం చుకుంటున్నారు. ఏ భాష అయినా అవసరాలకు ఉపయోగ పడే ఆయుధంగా మారిన ఈ ఆధునిక కాలంలో మాతృ భాష ప్రాముఖ్యతను వాడకాన్ని ఎవ్వరూ కాదనలేరు కానీ దురదృష్టవశాత్తు తెలుగు భాషను స్కూలు విద్యావిధానంలో తెలుగు రాష్ట్రాలలో వెనక్కి నెట్టేసే ప్రమాదం కాలక్రమేణా ఏర్పడుతున్నది. ప్రభుత్వాలు ఆ పరిణామాన్ని గమనించి మాతృభాష స్థానాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకొన్న నాడే మాతృభాష సజీవంగా ఉండిపోతుంది. ఇంగ్లీషును హిందీని ఎవరూ కాదనరు కానీ తెలుగు మన మాతృభాష మరుగునపడే పరిస్థితులు మనం కానీ, ప్రభుత్వం కానీ గమనిస్తున్న దాఖలాలు కనపడకపోవడం అత్యంత బాధాకరం. హిందీని ఇంగ్లీషును విద్యావిధానంలో ప్రోత్సహించండి కానీ మాతృ భాషను అవసరాల నిమిత్తం పరాయి భాషగా చూడకండి! రాజకీయ కారణాల వల్ల తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు 'భాష'ను అడ్డంపెట్టి కేంద్రంపై పోరాడుతున్నా అనుకోకుండా మాతృభాష ప్రాముఖ్యతను పైకి తెస్తున్నారు. అది అందరూ గుర్తించక తప్పదు.*



రావులపాటి సీతారాం రావు

ఈ మధ్య దేశంలో విద్య విషయంలో అసలు సమస్యలు ప్రక్కకు నెట్టేసి భాషను టార్గెట్‌గా పెట్టుకొని కేంద్రం, రాష్ట్రాలు గొడవలకు దిగుతున్న వైనం పాత రోజులను జ్ఞప్తికి తెస్తున్నాయి.హిందీ, ఇంగ్లీషు రెండు భాషలు సమస్యకు కేంద్ర బిందువుగా మారాయి! చాలా సంవత్సరాల క్రిందట తమిళనాడు ప్రభుత్వం ప్రజలూ 'హిందీ'ని మూడు భాషల ఫార్ములాగా ఉంచటాన్ని బాహాటంగా ఒప్పుకోకపోవటమే కాకుండా కేంద్రంతో హిందీకి వ్యతిరేకంగా వీధి పోరాటాలే చేశారు. రాజకీయాలు విచిత్రంగా పాతవాటినే కొత్త సమస్యలుగా తెరమీదికి తెస్తుంటాయి. కారణాలు అందరికీ తెలిసినవే! తమిళనాడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని సపోర్టు చేసినంత కాలం భాషమీద యుద్ధం కనుమరుగవుతుంది. కేంద్రం, రాష్ట్రం, విభిన్న దారులు తొక్కి రాజకీయంగా శత్రువులుగా మారగానేభాషో, మరో సమస్యో పైకి లేస్తుంది. నిజానికి రాజకీయ నాయకులే వారి స్వలాభం కోసం అధికారం నిలుపుకోటానికి ఏదో ఒక సమస్యను రాజేసి నిప్పుగా మార్చి, మంటలు మండిస్తారు. అది భారత్‌లో ప్రతి అయిదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకో జరిగే తతంగమే. పాఠశాల విద్యలో ఏయే భాషలను ప్రత్యేకంగా గుర్తించిపిల్లలకు విద్య నేర్పాలన్నది చాలా చిన్న సమస్యగానే బయటకు కనపడ్తుంది కానీ నాయకులు ఆ సమస్యలో రాజకీయ కోణాన్ని ప్రవేశపెట్టిన ప్పుడు పెద్ద సమస్యగా మారి తీరుతుంది. మాతృభాష స్థానాన్ని ఎవరూ కాదనలేరుగా! మాతృభాష ఫస్ట్ లాంగ్వేజి' స్థానాన్ని కల్పించిన తరువాత మిగిలినవి ప్రత్యేకంగా అందరి దృష్టిలో ఉన్నవి హిందీ, ఇంగ్లీషు ఆధునిక విద్యావిధానంలో ఇంగ్లీషు ఉంటేనే అంతర్జాతీయంగా ఏ దేశమైనా ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. చైనా, తదితర దేశాలు పైకి ఏది చెప్పినా ఇంగ్లీషును విస్మరించకుండా, నిష్ణాతను సంపాదించుకొనే ప్రయత్నంలో ఎప్పుడూ ఉంటూనే ఉంటారు. పైకి మాత్రం మా దేశంలోని భాషలకే చోటు ఉంది. ఇంగ్లీషుకు లేదు అన్న ధోరణిలో తమ ప్రత్యేకత నిల్పుకోవటానికి అధికారికంగా భాష విషయం వచ్చినప్పుడు ప్రకటిస్తుంటారు. ఎవరు అవునన్నా, కాదన్నా సాంకేతిక నైపుణ్యంతోపాటు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలంటే ఇంగ్లీషు తప్పనిసరిగా ప్రతి దేశంలోని ప్రజలూ నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు అధికారికంగా ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, ఇంగ్లీషు వాడకాన్ని కాదనలేని పరిస్థితి దాదాపు అన్ని దేశాల్లోనూ ఉన్నమాట బహిరంగ రహస్యమే. భారత్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు రెండు భాష ఫార్ములా (టూ లాంగ్వేజి ఫార్ములా)ను స్కూలు విద్యలో అమలు చేయాలన్న సంకల్పంతో బలంగా ఉన్నట్లు కనపడుతున్నది. ఇది ఒక విధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్.ఇ.పి)ని అంటే త్రీ లాంగ్వేజి ఫార్ములాను కాదనటానికి అన్నట్లు వ్యూహరచన చేస్తున్న అభిప్రాయం సర్వత్రా వినపడుతున్నది. రెండు రాష్ట్రాలూ తమిళం, కన్నడం అంటే



లోకల్ లాంగ్వేజెస్‌కు ప్రాధాన్యత ఇవ్వటానికే. దానితోపాటు ఇంగ్లీషును కూడా స్కూలు విద్యలో మరో భాషగా ఉంచే విధానంతో ముందుకు వెళ్తున్న సూచనలుకన్పడుతున్నాయి. మూడు భాషల ఫార్ములా బదులు రెండు భాషల ఫార్ములాను స్కూలు విద్యావిధానంలో ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్నారు. తమిళనాడు ఇప్పటికే స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ప్రకటించింది. కర్ణాటకలో ఒక కమిషన్,అక్కడి ఎస్.ఇ.పికి తమ ప్రతిపాదనలు పంపించింది. నిజానికి తమిళనాడులో ద్విభాషా ఫార్ములా అమలు చేస్తుండటం చేత మరొక్కసారి ఆ విధానాన్నే బహిర్గతపర్చింది. కర్ణాటక మాత్రం తీ-లాంగ్వేజీ పాలసీని అమలు చేయడం లేదన్నట్లు సూచనాప్రాయంగా తెలపకనే తెల్పుతున్నది. కర్ణాటకలో ఏర్పడిన కమిషన్ కన్నడ గానీ, పిల్లవాడి మాతృభాషకానీ అయిద తరగతి వరకు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా ఉండాలి. పన్నెండవ తరగతి వరకూ అదే ఉన్నా లాభమే అన్న రీతిలో సూచించినట్లుగా తెలుస్తున్నది. ఇంగ్లీషు మాత్రం రెండవ కంపల్సరీ లంగ్వేజీగా ఉండాలని కూడా చెప్పింది. ఒకవేళయిది జరిగితే హిందీ మూడవ కంపల్సరీ లాంగ్వేజిగా ఉన్న ఫార్ములా అమలులో ఉండకపోవచ్చు. కర్ణాటకలోని కమిషన్ మరికొన్ని ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం ముందుంచింది. ఎన్.సి.ఇ.ఆర్.ఐ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసెర్చి అండ్ ట్రయినింగ్) టెక్ట్స్‌బుక్స్ కాకుండా కర్ణాటకకు సంబంధించిన పాఠ్య ప్రణాళిక (కరికులమ్)తో పాటు రెండు భాషల్లోనూ బోధనా పద్ధతులను ప్రవేశపెట్టాలి అన్నది ఒక ప్రతిపాదన! తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆ రాష్ట్ర ఎడ్యుకేషన్ పాలసీ ప్రకటనలో పదవ తరగతి వరకు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా తమిళం కంపల్సరీ అని తేల్చారు.మహారాష్ట్రలో స్కూలు ఎడ్యుకేషన్‌లోమరాఠీ, ఇంగ్లీషులతోపాటు హిందీ ఉన్నా మాండేటరీ కాదు, జనరల్‌గా నేర్చుకోవచ్చు అన్నవిధానం రూపుదిద్దుకోవటంతో మహారాష్ట్రతో పాటు కొన్ని రాష్ట్రాలలో కూడా ఒక విధంగా త్రీ-లాంగ్వేజీ ఫార్ములా మార్పులకు లోనవుతున్నదని చెప్పక తప్పదు. 'హిందీ' కంపల్సరీ అని కేంద్రం ఎక్కడా ఒత్తిడి చేయటం లేదు కానీ, కేంద్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని వారు ఇష్టమొచ్చిన రీతిలో హిందీకి అనుకూలంగా అన్వయించటంతో ఈ అనవసరపు అపోహలకు తావిచ్చినట్లయింది. నిజానికి ఎక్కువ మంది ప్రజలు ఈ దేశంలోని ఇంగ్లీషుతోపాటు హిందీని కూడా వారి జీవన విధానంలోకి ఆహ్వానించారు. ఇంగ్లీషు ఉన్నత ఉద్యోగాలు పొందటానికి, దేశమంతటా ముఖ్యంగా దక్షిణాది ప్రజలు సందర్శిస్తున్నప్పుడు హిందీని దాదాపు వాడుక భాషగా చేసుకున్నారు. సర్వీసు కమిషన్ ఉద్యోగాలలో ఎక్కువ మార్కులు సంపాదించుకోటానికి సంస్కృత భాషలో కూడా పరీక్షలు రాస్తున్నారు. అంత మాత్రాన దేశమంతటా సంస్కృతం ప్రాచుర్యం పొందిందని చెప్పలేము. నిజానికి ఆల్ ఇండియా సర్వీసు కోసం జరిపే పరీక్షల్లో కూడా మాతృభాష వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. ఏ భాష అయినా అవసరాలకు ఉపయోగ పడే ఆయుధంగా మారిన ఈ ఆధునిక కాలంలో మాతృభాష ప్రాముఖ్యతను వాడకాన్ని ఎవ్వరూ కాదనలేరు కానీ దురదృష్టవశాత్తు తెలుగు భాషను స్కూలు విద్యావిధానంలో తెలుగు రాష్ట్రాలలో వెనక్కి నెట్టేసే ప్రమాదం కాలక్రమేణా ఏర్పడుతున్నది. ప్రభుత్వాలు ఆ పరిణామాన్ని గమనించి మాతృభాష స్థానాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకొన్న నాడే మాతృభాష సజీవంగా ఉండిపోతుంది. ఇంగ్లీషును హిందీని ఎవరూ కాదనరు కానీ తెలుగు మన మాతృభాష మరుగున పడే పరిస్థితులు మనం కానీ, ప్రభుత్వం కానీ గమనిస్తున్న దాఖలాలు కనపడకపోవడం అత్యంత బాధాకరం. హిందీని ఇంగ్లీషును విద్యావిధానంలో ప్రోత్సహించండి కానీ మాతృ భాషను అవసరాల నిమిత్తం పరాయి భాషగా చూడకండి! రాజకీయ కారణాల వల్ల తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు 'భాష'ను అడ్డంపెట్టి కేంద్రంపై పోరాడుతున్నా అనుకోకుండా మాతృభాష ప్రాముఖ్యతను పైకి తెస్తున్నారు. అది అందరూ గుర్తించక తప్పదు. ●

# ప్రకృతి విపత్తులకు మూలం మానవ తప్పిదాలే


డి జె మోహన రావు

ఉత్తరాఖండ్‌లోని ధారాలీ గ్రామంలో సంభవించిన ఆకస్మిక వరదలకు మొదట్లో మేఘవిస్ఫోటనం (క్లౌడ్‌బరస్ట్) కారణమని అందరూ భావించారు. అయితే శాస్త్రీయ పరిశీలన, వాతావరణ, ఉపగ్రహ డేటా ఆధారంగా ఒక భిన్నమైన, మరింత ఆందోళన కలిగించే వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఈ వరదలకు ప్రధాన కారణం మేఘవిస్ఫోటనం కాదు. హిమనీనదం సరస్సు విస్ఫోటనం (గ్లేసియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్ గ్లోఫ్) లేదా ఒక భారీ హిమనీనదం కూలిపోవడమే. ఇది ప్రకృతి విసిరిన సవాలు మాత్రమే కాదు, మన స్వయంకృత తప్పిదాల వల్ల ఏర్పడిన విలయం. ఈ వాదనకు బలమైన ఆధారాలు ఉన్నాయి. హిమాలయాల్లోని మంచు పర్వతాలు (గ్లేసియర్స్) కరిగినప్పుడు ఆ నీరు ఒక సరస్సులాగా పేరుకుపోతుంది. ఈ సరస్సు చుట్టూ మట్టి, రాళ్లు, మంచుతో ఏర్పడిన సహజ సిద్ధమైన గట్టుఉంటుంది. ఈ గట్టును మొరైన్ డ్యామ్ అంటారు. ఈ గట్టు బలహీనంగా ఉన్నప్పుడు లేదా ఏదైనా కారణంతో విరిగిపోయినప్పుడు, సరస్సులోని నీరు ఒక్కసారిగా, చాలా వేగంగా కిందకు ప్రవహిస్తుంది. దీనినే హిమనీనదం సరస్సు విస్ఫోటనం అంటారు. దీనికి ప్రధాన కారణం వాతావరణ మార్పులు. భూమి వేడెక్కడం వల్ల హిమాలయాల్లోని మంచు గడ్డలు చాలా వేగంగా కరిగిపోతున్నాయి. మంచు కరగడం వల్ల కొత్తగా చాలా సరస్సులు ఏర్పడుతున్నాయి. ఈ సరస్సుల చుట్టూ ఉన్న గట్లు చాలా బలహీనంగా ఉంటాయి. కొత్తగా ఏర్పడిన సరస్సులలో నీరు ఎక్కువగా చేరడం వల్ల, బలహీనమైన గట్లపై ఒత్తిడి పెరిగి, అవి సులభంగా విరిగిపోతున్నాయి. ఈ కారణాల వల్ల గ్లోఫ్లు ఎక్కువగా సంభవిస్తున్నాయి.ఎత్తైన మంచు పర్వతాల మధ్య నుంచి అకస్మాత్తుగా నీరు, మట్టి, రాళ్లు భారీగా విడుదలయ్యాయి.హిమానీనదం కూలిపోయినా లేదా మంచు సరస్సు పేలిపోయినా ఇలాంటి జల ప్రళయమే సంభవిస్తుందని నిపుణులు అంటున్నారు. భారత వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఆ రోజుల్లో ఉత్తరకాశీలో కేవలం 27 మిల్లీమీటర్ల స్వల్ప వర్షం మాత్రమే పడింది. ఇంత తక్కువ వర్షం పడితే ఇంత పెద్ద వరద రావడం అసంభవం. ఇది క్లౌడ్‌బర్స్ట్ కాదనేది నిర్ధారించింది. ఉపగ్రహ చిత్రాలు,ధరాలీ గ్రామానికి పైన రెండు పెద్ద మంచు సరస్సులున్నాయని చూపిస్తున్నాయి. ఆ సరస్సులు పేలిపోవడం వల్లనే ఈ వరద వచ్చిందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఈ వరద సాధారణంగా కనిపించేనీటి ప్రవాహం కాదు. అది ఒక బురద,రాళ్లు,మంచు శిథిలాలతో కూడిన వరద.అంచనాల ప్రకారం 360 మిలియన్ క్యూబిక్ మీటర్ల పదార్థం అంటే 1.4 లక్షల ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సరిపడా మట్టి, రాళ్లు పర్వతాలపై నుంచి కిందకు జారిపడ్డాయి. ధరాలీ విపత్తు కేవలం ఒకే కారణం వల్ల జరగలేదు. దీనికి ఇంకా అనేక అంశాలు తోడయ్యాయి. ధరాలీ గ్రామం ఉన్న ప్రాంతం భౌగోళికంగా చాలా బలహీనమైనది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఎక్కువ ఉన్న ప్రాంతం. వరదలకు తక్షణ కారణం ప్రకృతిదే అయినప్పటికీ, విపత్తు ఇంత పెద్దదిగా మారడానికి మనుషులే కారణం. సహజసిద్ధమైన కారణంతో విపత్తు మొదలైనా దాని తీవ్రత ఇంతగా పెరగడానికి కారణం మానవ తప్పిదాలే. హిమాలయ పర్వతాల్లో మనం సృష్టించిన సున్నితత్వం ఈ విలయానికి దారితీసింది. పర్యావరణపరంగా సున్నితమైన భగీరథి ఎకో సెన్సిటివ్ జోన్లో కూడా నిబంధనలకు విరుద్ధంగా నదీ పరీవాహక ప్రాంతాల్లోని భూములపై ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టారు. ఈ నిర్మాణాలవల్ల నది సహజ ప్రవాహ మార్గం కుంచించుకుపోయింది. భారీ స్థాయిలో నీరు,శిథిలాలు కిందకు దూసుకొచ్చినప్పుడువాటికి వ్యాపించడానికి స్థలం లేకపోయింది. ఆ నీరు మరింత వేగవంతమైన ప్రవాహంగా మారి దారిలో ఉన్న నిర్మాణాలను నాశనం చేసింది. అంతేకాకుండా రోడ్లవిస్తరణ వంటి ప్రాజెక్టుల కోసం భారీగా అడవులను నరికివేయడం వల్ల కొండ వాలులు బలహీనపడ్డాయి. చెట్ల వేళ్ల నేలను పట్టి ఉంచి, కొండచరియలు విరిగిపడకుండా నిరోధిస్తాయి.వాటిని తొలగించడం వల్ల కొండలు మరింత సులభంగా కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వాతావరణ మార్పులు కూడా ఈ విపత్తుకు పరోక్షంగా కారణమయ్యాయి. మానవ కార్యకలాపాల వల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతలు హిమనీనదాలు వేగంగా కరిగిపోవడానికి కారణమవుతున్నాయి. మనం కేవలం సురక్షితం కాని నిర్మాణాలే కాకుండా ఈ విపత్తులకు కారణమయ్యే శక్తులకు కూడా ఊతమిస్తున్నాం. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే మన ఆలోచనా విధానాల్లో సమూలమైన మార్పులు అనివార్యం. కేవలం విపత్తు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలి. ఎకోసెన్సిటివ్ జోన్‌లలో ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి. నదీ పరీవాహక ప్రాంతాల్లో కొత్త నిర్మాణాలకు అనుమతులు నిలిపివేయాలి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అక్కడ నిర్మాణాలను పూర్తిగా నిషేధించే 'నోగో జోన్' విధానాన్ని రూపొందించాలి. ●

# ఎఐతో పర్యావరణ హననం.. ఉన్నదా పరిష్కారం!

ఫిరోజ్ ఖాన్

చాట్ జీపీటీలో అడిగే ప్రతి ప్రశ్నకు ఒక చుక్క నీరు ఖర్చవుతుంది. ఇటీవల ఒక సమావేశంలో ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన మాటలివి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు చాట్ జీపీటీకి 2.5 బిలియన్ల అంటే 250 కోట్ల క్వరీస్ వస్తాయి. ఈ లెక్కన తీసుకున్నా ప్రతి రోజు లక్షల లీటర్ల నీరు ఒక్క చాట్ జీపీటీ వంటి ఏఐకు అవసరం. అయితే ఇది సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన అతి తక్కువ లెక్క మాత్రమే. దీనికి పది రెట్లు ఎక్కువ నీరు ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ ప్రకారం చూసుకున్నా.. ఏఐ వల్ల మనుషుల ఉద్యోగం, ఉపాధి మీద ప్రభావం పడడమే కాదు భూమిపై పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతున్నది. గ్లోబల్ వార్మింగ్‌కు ఇది కారణమవుతున్నది. అయితే ఏఐ వల్ల నష్టాలను పక్కనపెడితే శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య, వాతావరణ మార్పుల అంచనా, ఖగోళ పరిశోధన రంగాలు ఏఐ వల్ల దూసుకుపోతున్నాయి. క్యాన్సర్ వంటి రోగాలు పూర్తిస్థాయిలో నయమయ్యేలా సమీప భవిష్యత్తులో వ్యాక్సిన్, మందులు ఏఐ వల్ల సాధ్యమయ్యే అవకాశాలున్నాయి. విద్యారంగంలోనూ సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలో అనేకసమస్యలకు, రోగాలకు పరిష్కారమార్గాలు చూపుతున్న ఏఐ.. తన వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యకు కూడా పరిష్కారం వెతికే ప్రయత్నం చేయాలి. ఆయా కంపెనీలు ముందుగా అటువైపు దృష్టిసారించాలి. ఏఐ వెనక ఊహించని విధ్వంసం జరుగుతున్నదని అనేక మంది పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాట్ జీపీటీ (ఓపెన్ ఏఐ), గ్రోక్ (ఎక్స్), జెమినీ (గూగుల్), డీప్‌సీక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), మెటా, ఎన్‌విడియా, ఇంటెల్, సిస్కో, ఎక్స్ వంటి కంపెనీలు ఏఐని అభివృద్ధి చేస్తూ వినియోగంలోకి తీసుకువస్తున్నాయి. ఇంకా అనేక కంపెనీలు ఈ రంగంలో తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే ఏఐ కోసం ఇలాంటి కంపెనీలకు డేటా సెంటర్లు అత్యంత ప్రాముఖ్యం కలిగి ఉంటాయి. ఏఐ విస్తృత వినియోగం వల్ల ఈ డేటా సెంటర్లలో ఉండే సర్వర్లు, సూపర్ కంప్యూటర్లు నిరంతరం వేడెక్కుతాయి.వీటిని చల్లబర్చడానికి ప్రతి రోజు కోట్ల లీటర్ల నీరు అవసరమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా డేటాసెంటర్లు ప్రస్తుతం 560 బిలియన్ లీటర్ల నీటిని వినియోగిస్తున్నా



యి. సమీప భవిష్యత్తులో ఇది 1200 బిలియన్ లీటర్లకు పెరగవచ్చు. ఒక సాధారణ డేటా సెంటర్ రోజుకు 5 మిలియన్ గ్యాలన్ల నీటిని వాడుతుంది. ఇది 10,000 నుండి 50,000 మంది నివసించే ఒక పట్టణ ప్రజల నీటి వినియోగానికి సమానం. 2027 నాటికి ఏఐ కోసం 6.6 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు 2022లోనే 580 బిలియన్ గ్యాలన్ల నీటిని వాడాయి. ఈ నేపథ్యంలో ఏఐ కంపెనీలు వినియోగించే డేటా సెంటర్లు ఉన్నఅమెరికా, ఐరోపా, సింగపూర్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో నీటి కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. ఏఐకి నీటి కేటాయింపులు చేస్తుండడంతో స్థానిక ప్రజల తాగునీరు, వ్యవసాయ అవసరాలకు కేటాయింపులు తగ్గుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. అనేక రకాలుగా పర్యావరణంపై ప్రభావం..ఓపెన్ ఏఐ లాంటి సంస్థలు లాంగ్ ఏఐ మోడల్స్ శిక్షణ కోసం వేలకొద్దీ గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో విపరీతమైన విద్యుత్ ఖర్చవుతుంది.2023లో యూఎస్‌లోని డేటా సెంటర్లు ఆ దేశ వినియోగంలో ఉన్న విద్యుత్‌లో 4.4 శాతం కరెంట్‌ను వాడాయి.2028నాటికి ఇది 12 శాతానికి పెరిగే అవకాశముంది. అయితే ఆ విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించే బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాల వల్ల వందల టన్నుల కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయి. ఏఐ కోసం వినియోగించే చిప్‌ల వల్ల కూడా పర్యావరణానికి హాని ఏర్పడుతున్నది. చిప్‌ల తయారీ కోసం వేల గ్యాలన్ల శుద్ధి చేసిన నీరు అవసరం. అంతేకాకుండా సిలికాన్, బంగారం, ప్లాటినం వంటి ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయడానికి భారీగా మైనింగ్ చేయాల్సి ఉంటుంది. దీనికోసం అడవులను నిర్మూలిస్తున్నారు. భూమి సైతం కోతకు గురవుతున్నది. అంతేకాకుండా పాడైపోయాక ఆ చిప్‌లను పారేస్తుండడం వల్ల పర్యావరణానికి మరింత నష్టం జరుగుతున్నది. ముందుగా పరిష్కారం వెతకాల్సింది దీనికే.అనేక రంగాల్లోని క్లిష్టమైన సమస్యలకు పరిష్కార మార్గాలు వెతుకుతున్న ఏఐ ముందుగా తన వల్ల జరిగే పర్యావరణ హననానికి పరిష్కారాన్ని వెతకాలి. సౌర, పవన శక్తి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించే ఏఐ అల్గారిథమ్స్‌ను రూపొందించుకోవాలి. తమ కంపెనీల వల్ల కలిగేపర్యావరణ ప్రభావాన్ని ముందుగా ఈ కంపెనీలు ప్రజలకువివరించాలి. ప్రజలు కూడా ఏఐ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అనవసర ప్రశ్నలకు, ఏఐలో హాయ్, హలో, ధన్యవాదాలు వంటి పదాలకు దూరంగా ఉండాలి. ఏఐ వల్ల అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతున్నాయనుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రపంచం ముందు పర్యావరణానికి సంబంధించి మరో పెద్ద సమస్య ఏర్పడే ప్రమాదముంది. ●

# గుంటూరు వార్త



# అభివృద్ధికి కేరాఫ్ గుంటూరు

### ---నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణంలో రాజీలేదు: తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు తూర్పు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : నగరాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయని తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్ మొహమ్మద్ నసీర్ దీమా వ్యక్తం చేశారు. పాత గుంటూరులోని నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఇప్పటి వరకు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి, ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారు, వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి, వంటి అంశాలను కాంట్రాక్టర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామని తెలిపారు. ఎనిమిది నెలల కాలంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పట్టుదలగా ఉన్నామని వెల్లడించారు. బ్రిడ్జి క్వాలిటీ విషయంలో కొంచెం కూడా రాలేదని స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణ సందర్భంగా వాహనదారులు ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. అదికారులు బ్రిడ్జికి ఇరువైపులా రోడ్లు నిర్మించారని, దీంతో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణానికి ఒక రూపాయి కూడా కేటాయించలేదని, దీంతో ప్రజలు అవస్థలు పడ్డారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.



## ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్, ఆగష్టు 18, ప్రభాతవార్త : స్థానిక శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ చేసిన క్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ట్రాఫిక్ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే ద్వి చక్రవాహనంపై స్వయంగా ప్రయాణీస్తూ పట్టాభిపురం, గుజ్జనగుండ్ల, కొరిటెపాడు, బ్రాడీపేట, శ్యామలనగర్ రైల్వేగేట్, కంకరగుంట ఆర్‌యుబి, జెకెసి కళాశాల రోడ్డు, ఐటిసి ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించారు. ట్రాఫిక్ డైవర్షన్ అమల్లో ఉన్న విధానాన్ని గమనించి స్థానికులతో కూడా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని పశ్చిమ ట్రాఫిక్ సిఐ సింగయ్యకు సూచించారు. ముఖ్యమైన రోడ్డు జంక్షన్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించడంతోపాటు వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడానికి ప్రభుత్వ ఒకట్టుబడి ఉంది. పనులు పూర్తయిన తర్వాత గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిసుంది. అప్పటివరకు ప్రజలు కొంత సహనం పాటించి, సహకరించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను నిరంతరం మానిటరింగ్ చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు.



## అమరావతిపై వైసీపీ తప్పుడు ప్రచారం :ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్

గుంటూరు క్రైమ్, ఆగష్టు 18, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం చేపట్టిన అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి వంటి పథకాలకు ప్రజల నుండి విశేషమైన స్పందన చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో చైర్మన్ ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంలో జగన్ పాత్ర పై వస్తున్న ఆరోపణల నేపధ్యంలో ప్రజల దృష్టిని మళ్ళించేందుకు తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టారని మండి పడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆగస్టు 11నుంచి వారం రోజులపాటు భారీ వర్షాలు కురుస్తున్నాయి సుమారు 16సెంమీ పైగా వర్షపాతం నమోదైంది. రికార్డు స్థాయిలో సీఆర్‌డిఏ పరిసర ప్రాంతాల్లో వర్షపాతం నమోదైనప్పటికీ ఎక్కడా ఏ కార్యాలయమైనా మునిగిపోయిందా? అని ప్రశ్నించారు. ఇబ్బందల్లా వైసీపీ మీడియా సాక్షి, దాని అనుబంధ సంస్థలకే అని ఎద్దేవ చేశారు. కొండవీటివాగు నీటిని పొన్నూరు. ఇతర ప్రాంతాలకు తరలించి లక్షల ఎకరాల పంట పొలాలను ముంచారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. రాజధాని మునిగిపోయిందంటూ కుట్రలు చేస్తూ పెట్టుబడులు రాకుండా చేసేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడ ఏ ప్రభుత్వ కార్యాలయం మునిగిపోయిందో చూపించండి అని సవాల్ విసిరారు. వైసీపీనేతలు ఎవరోస్తారో రండి భవనం, వెలగపూడి సచివాలయం, హైకోర్టు, ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్వార్టర్లకు వెళదాం. ఎక్కడ మునిగిపోయిందో చూపించండన్నారు. జగన్‌రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని తప్పుడు ప్రచారాలు చేయడం కాదు. జగన్‌రెడ్డి ఇక్కడకు వస్తే అమరావతికి తీసుకెళ్ళి వాస్తవాలు చూపిస్తామన్నారు. ఫేక్ ప్రచారాలతో ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించవద్దని హితవు పలికారు.



## బిసిలకు 50శాతం రిజర్వేషన్ అమలుపరచాలి

గుంటూరు విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్త : బిసిలకు 50శాతం రిజర్వేషన్ విద్య, ఉద్యోగ, రాజకీయ, స్థానిక సంస్థల్లో అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధన కార్యక్రమం జరిగింది. పార్టీజిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు నేతృత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ ఆదేశానుసారం పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో కార్యక్రమం జరిగింది. ఇదే అంశంపై కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. బిసిలకు తమ వాటా ప్రకారం జనాభా నిష్పత్తిన కేటాయించి వారికి రిజర్వేషన్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. పాల్గొన్న ప్రతిఒక్కరూ బహుజన రాజ్యాధికార దిశగా పయనించవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని, బిసీలు మేల్కొని హక్కులు అమలుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి బిసిలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు, జిల్లా ఇన్‌చార్జి జి. మణికుమారి, బిఎస్‌పి నాయకులు శృంగారపాటి బాబురావు, చీరతానగండ్ల వాసు సునీల్ దళిత ప్రజా సంఘాల నాయకులు భాగత్‌సింగ్, జూపూడి శ్రీనివాసరావు, తన్నీరు సాంబయ్య, డేవిడ్ విలియమ్స్, ఎస్‌వి సత్యనారాయణ, మత్తయ్య, ప్రకాష్, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వసతిగృహాల్లో వాషింగ్‌మిషన్‌లు ఏర్పాటు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్18, ప్రభాతవార్త: వర్సిటీలోని బాలుర వసతిగృహాల్లో సోమవారం వాషింగ్‌మిషన్‌లను ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు ప్రారంభించారు. హైయర్ కంపెనీ ఆధ్వర్యంలో అమరావతి వసతిగృహంలో 35 వాషింగ్‌మిషన్‌లను ఏర్పాటుచేశారు. ఈ వాషింగ్ మిషన్‌లు పే అండ్ యూజ్ విధానంలో విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మొబైల్‌యాప్ ద్వారా నగదు చెల్లించి విద్యార్థులు వాషింగ్ మిషన్‌లు



వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని వీసి వివరించారు. తద్వారా విద్యార్థులకు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి రెక్టర్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సి.హెచ్.లింగరాజు, ఆచార్య ఎ.మ్రీళారాణి, ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్, సిడిసి డీన్ ఆచార్య రవికుమార్, హైయర్ కంపెనీ న్యూఢిల్లీ మేనేజర్ హర్ష, ఏపి, తెలంగాణ సౌత్ మేనేజర్ ఎస్.మనోజ్‌కుమార్, బాలుర వసతిగృహాల్ చీఫ్ వార్డెన్ ఆచార్య కె.మల్లికార్జున, అడిషినల్ వార్డెన్‌లు డా. శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్.బాబు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ పార్థసారధి, డాక్టర్ పుణ్యశేఖర్, రెసిడెన్షియల్ వార్డెన్, డిఇఇ ఎన్.వెంకటేశ్వర్లు, ఏఇలు సతీష్, ధనుంజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలుంటే తొలగించండి...

గుంటూరు తూర్పు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : నార్ల ఆడిటోరియం, పరిసర ప్రాంతాల్లో సమగ్ర సర్వే చేసి ఆక్రమణలు ఉంటే తొలగించుకోవడానికి నోటీసులు ఇవ్వాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమీషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని నార్ల ఆడిటోరియంని మేయర్, కమీషనర్, స్థానిక పెద్దలు, జిఎంసి అధికారులతో కలిసి పరిశీలించార. ఈ సందర్భంగా మేయర్, కమీషనర్లులు ఆడిటోరియం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి మ్యాప్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన నిర్మాణం, పెండింగ్ అంశాలపై అధికారులు, స్థానిక పెద్దలతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడిటోరియం అభివృద్ధిపై ప్రభుత్వం నుండి వచ్చిన రిమార్క్స్‌ని క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. ఆడిటోరియం ప్రాంగణానికి చెందిన స్థలాన్ని సమగ్రంగా సర్వే చేసి ఆక్రమణలకు గురైనట్లు నిర్ధారణ జరిగితే నోటీసులు ఇవ్వాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్‌ఈ సుందరామిరెడ్డి, డిఈఈ రమేష్‌బాబు, ఏఈ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి అద్భుతమైన స్పందన

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 18:** ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం స్త్రీశక్తికి అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. రోజు రోజుకీ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం ఒక్క రోజులోనే 18 లక్షల మందికి పైగా మహిళలు జీరో ఫేర్ టికెట్ తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా

**సోమవారం ఒక్క రోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు**

ప్రయాణించారు. దీంతో వారికి రూ.7 కోట్లకు పైగా ఆదా అయ్యింది. పథకం ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో 47 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగా.. దాదాపు రూ.19 కోట్ల మేర వారికి ఆదా అయ్యింది. రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం అమలు తీరుపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్షించారు. ఘాట్ రూట్‌లలోని ఆర్టీసీ సర్వీసుల్లో స్త్రీ శక్తి పథకం అమలుకు ముఖ్యమంత్రి అంగీకారాన్ని తెలిపారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ప్రయాణించే మహిళల గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ జిరాక్సుతో పాటు మొబైల్ డిజిటల్ లాకర్లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు రోజువారీ ప్రయాణంలో తమకు ఎంత మేర ఆదా అవుతుందన్న అంశాలను మహిళలు తమతో సంతోషంగా పంచుకుంటున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు.



## డ్రెయిన్ల నిర్మాణంలో లోపాలు గురిస్తే సంబంధిత అధికారులు, కార్యదర్శులపై కఠిన చర్యలు

### ---కమీషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు తూర్పు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గోరంట్ల, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సరఫరా, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు, త్రాగునీటి కుళాయి కనెక్షన్ల వంటి మౌలిక వసతుల కల్పనకు ఇంజనీరింగ్ ధికారులు దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మాణం చేసే డ్రైన్లు తప్పని సరిగా లెవల్స్ ఉండేలా నాణ్యత పాటించేలా పర్యవేక్షణ చేయాలని, తమ పరిశీలనలో లోపాలు గుర్తిస్తే సంబంధిత అధికారులు, కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కృష్ణానదికి వరద నీరు వస్తున్నందున నగరంలో ప్రజలు త్రాగునీటిని కాచి చల్లార్చి వాడుకోవాలని, ప్రతి సచివాలయం పరిధిలో శ్యాంపిల్స్ తీయాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. గోరంట్ల, ఇన్నర్‌రింగ్ రోడ్ చుట్టు ప్రక్కల నివాసాలు పెరుగుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి నివాసితులకు దోమలు, పురుగులతో ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తెస్తున్నారని, సదరు ఖాళీ స్థల యజమానులచే స్థలాన్ని శుభ్రం చేసుకునేలా తెలియజేయాలని, స్పందించని వాటికి జిఎంసి బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం రవీంద్రనగర్‌లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి నిబంధనల మేరకు నిర్మాణాలు జరిగేలా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనధికార, అక్రమ నిర్మాణాలను తొలిదశలోనే అడ్డుకోవాలన్నారు. ఆయన వెంట డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వీధికుక్కల సమస్యలను పరిష్కరించండి: ఐఎంఎ

గుంటూరు తూర్పు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : వీధి కుక్కల నియంత్రణకు ఇటీవల సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను నగరపాలక సంస్థ పరిధిలో అమలు చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ సభ్యులు కోరారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నాని, కమీషనర్ పులి శ్రీనివాసులులకు వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ నగరంలో వీధి కుక్కలు అధికంగా ఉంటున్నాయని, వాటి వలన వివిధ పనులపై రోడ్లపైకి వస్తున్న విద్యార్థులు, ప్రజలపై దాడి చేసి గాయపరచుట వలన ఎంతో మంది రేబిస్ వ్యాధిన బారీన పడుతున్నారన్నారు. సమస్యను నియంత్రించుటకు సుప్రీమ్ కోర్ట్ వీధి కుక్కలకు షెల్టర్ హోంస్ ఏర్పాటు చేసి అవి రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆదేశాలను నగరపాలక సంస్థ పరిధిలో అమలు చేసి కుక్కలక్కు షెల్టర్ హోంస్ ఏర్పాటు చేసి వీధి కుక్కలు రోడ్లపై తిరగకుండా చేసి, నగర ప్రజలను వీధి కుక్కలా బారీన పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మేయర్, కమీషనర్లు గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను పరిశీలించి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బరాయుడు యార్లగడ్డ, డాక్టర్ రామ్ తారకనాధ్, డాక్టర్ సతీష్‌కుమర్, బి.సుబ్బయ్య, కె.వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## 'డయల్ యువర్ కమిషనర్'కు 16 ఫిర్యాదులు

గుంటూరు తూర్పు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : జీఎంసి డయల్ యువర్ కమీషనర్‌కి 16, పీజీఆర్ఎస్‌కి 33ఫిర్యాదులు అందాయని కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్‌యువర్ కమీషనర్, పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమీషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ఛాంబర్‌లో డయల్ యువర్ కమీషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. పిజిఆర్ఎస్‌లో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డయల్ యువర్ కమీషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 16ఫిర్యాదులు తీసుకుని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగిని వేరు వేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్‌యువర్ కమీషనర్‌కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమీషనర్ ఛాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకుని మేయర్, కమీషనర్లు అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్ళడానికి వీలులేదన్నారు. క్షేత్రస్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్ళి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, స్థానికంగా పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పిజిఆర్ఎస్‌కు 33ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజనీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 2, ఉపా సెల్ విభాగం సంబంధించి 3ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్‌ఈ సుందరామిరెడ్డి, ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ రామారావు, ఆయా విభాగ సూపరింటెండ్లు పాల్గొన్నారు.



## మహిళల్లో నూతనోత్సాహాన్ని ఆహ్లాదాన్ని తెచ్చిన స్త్రీశక్తి

### -- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

సచివాలయం, ఆగష్టు 18, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణంహామీ స్త్రీశక్తి పథకం మహిళల్లో నూతనోత్సాహాన్ని ఆహ్లాదాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 2.62కోట్ల మహిళల గౌరవార్థం 79వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన కానుక అన్నారు. ఈ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలు అవుతుందని రోజుకి దాదాపు 25లక్షల మంది మహిళలు ఐదు రకాల ఆర్టీసి బసుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని ఆమె తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50శాతం మంది మహిళలేఉన్నారని వారి అభ్యున్నతిని సక్షేమాన్ని కాంక్షిస్తూ వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్త్రీశక్తి పథకాన్ని రాష్ట్రంలో అమలుచేయడం జరుగుతుందన్నారు. ఏపిఎస్ఆర్టీసి కి ఉన్న మొత్తం బస్సుల్లో దాదాపు 74శాతం అంటే 8,458బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జండర్లు, బాలికలు రాష్ట్రంలో ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని చంద్రన్న ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బసుల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూరా ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలుగుతుందని గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయాణ చార్జీల రూపంలో నెలకు రూ.2నుంచి 3వేల వరకు ఆదా అవుతుందన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని పార్టీలు సమర్ధిస్తుంటే ఒక్క వైసీపీ ప్రతినిధులు మాత్రమే లేనిపోని విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా కొండ ప్రాంతాల్లోని ఘాట్ రోడ్లలో మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతించలేదన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో భారీ వర్షాల కారణంగా నేడు అంగన్‌వాడీలు అన్నింటికి శెలవును ప్రకటించడం జరిగిందన్నారు. భారీ వర్షాల పరిస్థితులను బట్టి మంగళవారం అంగన్ వాడీలకు శెలవు ఇచ్చేది, లేనిది కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. రానున్న మూడేళ్లలో డోలి రహిత గ్రామాలుగా గిరిజన గ్రామాలను తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. తొలి ఏడాది రూ.7,500కోట్ల బడ్జెట్‌ను గిరిజన సంక్షేమానికి కేటాయించడం జరిగిందని, అందులో ఇప్పటికే రూ.1,300కోట్లను వెచ్చించి దాదాపు 60-70శాతం గ్రామాలకు రోడ్ల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, రానున మూడేళ్ళలో గిరిజన గ్రామాలు అన్నింటికి రోడ్ల కనెక్టివిటినీ కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.



# నూతన మద్యం పాలసీ

గుంటూరు తూర్పు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : నూతన బార్ పాలసీ 2025-2028సంవత్సరములకు ప్రకారం గుంటూరు జిల్లాలో (110) బారులను లాటరీ ద్వారా కేటాయిస్తారు. సామాజిక న్యాయము మరియు ఆర్థిక స్వావలంబన కొరకు గీత కులాల వారికి 10బారులను అదనంగా కేటాయిస్తారు. లైసెన్సుల ఫీజును రిటైల్ ఆబ్కారీ టాక్స్ రూపంలో ఈ కింద విధముగా నిర్ణయించారు. రూ.50,000లోపు జనాభాకు స్లాబ్ 35లక్షలు, మరియు 50,001నుండి 5,00,000జనాభాకు 55లక్షలు మరియు 5,00,000జనాభాకు 55లక్షలు మరియు 5,00,000పైబడి జనాభాకు 75లక్షలుగా నిర్ణయించారు. మరియు సంవత్సరానికి 10అధనంగా రిటైల్ ఆబ్కారీ టాక్స్ చెల్లించాలి. బార్ లైసెన్సులను మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లు మరియు నగర పంచాయితీ పరిధిలో ఇవ్వబడును. గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 73బార్లకు, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 17బార్లకు, తెనాలి మున్సిపాలిటీ పరిధిలో 17బార్లను మరియు పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో 3బార్లకు గెజిట్ నెం.43, సోమవారం ద్వారా నోటిఫికేషన్ ఇచ్చియున్నారు. లైసెన్స్ కొరకు దరఖాస్తుదారులు ప్రతి దరఖాస్తుకు రూ.5,10,000 (తిరిగి ఇవ్వబడని దరఖాస్తు రుసుము రూ.5,00,000 మరియు రూ.10,000నిర్వహణ రుసుము)చెల్లించి తమ దరఖాస్తులను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఎన్ని దరఖాస్తులు ఎన్ని బార్లకైనా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఆఫ్‌లైన్ ద్వారా మరియు హైబ్రిడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఇవ్వదలచిన వారు రూ.5,00,000చలానా రూపంలోను, రూ.10,000డీడీని కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి పేరున తీసుకొని సంబంధిత డిస్ట్రిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ కార్యాలయంలో సమర్పించిన ఎడల అక్కడ సిబ్బంది దానిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి ఫారం-1బి, ఫారం-బిఆర్1 రిజిస్ట్రేషన్ సర్టిఫికెట మరియు ఎంట్రీ పాస్ కాఫీలను అందజేస్తారన్నారు. లాటరీ తేది ఈనెల 28వ తేది ఉదయం 8గంటల నుండి గుంటూరు కలెక్టర్ వారి కార్యాలయంలోని యస్.ఆర్.శంకరన్ కాన్ఫరెన్సు హాల్ నందు లాటరీ నిర్వహించి బార్లను కేటాయించదరు. సరైన ఎంట్రీపాస్ ఉన్న వారికి మాత్రమే లాటరీ జరుగు ప్రదేశములోనికి అనుమతిస్తారు.




IN THE COURT OF THE HONOURABLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: L. B. NAGAR
I. P. No. 52 OF 2020

BETWEEN:
**Gottimukkala Srinivas Rao & Another** ...Petitioners
And
**A. Bhaskar Reddy & 43 Others** ...Respondents

To
**Alla Srinivasa Rao,** S/o. Not known to Petitioners, Aged about Major, Occ: Business, R/o Near Hanuman Temple, Penumudi, Andhra Pradesh - 522265 ...Defendant No. 21
**Gottimukkala Madhusudhana Rao,** S/o not known to Petitioner, Aged about Major, Occ: Business, R/o Near Hanuman Temple, Penumudi - 522265, Andhra Pradesh ...Defendant No. 32

Please take notice that the PETITIONERS HAVE FILED THE ABOVE PETITION AGAINST YOU TO declare THE PETITIONERS AS INSOLVENTS AFTER ADJUDICATING THE MATTER AND GRANT ABSOLUTE DISCHARGE OF THE PETITIONER FROM HIS LIABILITIES AND DEBTS DUE TO THE RESPONDENTS OR TO ANY OTHER PERSONS. Whereas in the said Petition, Notices were sent to you through process of Court and through R.P.A.D, but could not be served upon you as the same were returned unserved. Therefore as per Orders of the Honourable Court, this notice is published, the said Petition stands posted on **03-09-2025** for your appearance in the said court at **10.30 A.M.** and in case you do not appear either in person or through an Advocate, the saidsuit will be heard and decided in your absence setting you exparte.

(By Order Of The Court)
**GOTURU KRISHNA RAO**
**P. ANITHA**
**ADVOCATES**
PLOT NO. 297, I FLOOR, ROAD NO. 11, VASAVI COLONY, SRK PURAM, HYDERABAD **9948316457;**
**krgotur@gmail.com**

# పల్నాడు జిల్లా వార్త



## నేడు వ్యవసాయ మార్కెట్‌యార్డులో మెగా కిసాన్ మేళా

వినుకొండ,ఆగస్టు18,ప్రభాతవార్త: నేడు స్థానిక ఏనుగుపాలెం రోడ్డు నందు గల వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్ద జరగనున్న మెగా కిసాన్ మేళా కార్యక్రమానికి రైతులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు,ఆచార్య ఎన్జీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీనియర్ శాస్త్రవేత్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు రైతులతో కలిసి ట్రాక్టర్లుతో ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంతోపాటు నూతన సాగు పద్ధతులు,ఎరువులు,క్రిమిసంహారిక మందులు వాడకం ,రైతుల ఆదాయం రెట్టింపు మార్గాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు తదితర అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.



## వినుకొండ ఫోటోగ్రాఫర్లకు గోల్డ్‌మెడల్స్

వినుకొండ,ఆగస్టు18,ప్రభాతవార్త: ప్రపంచ గిరిజన దినోత్సవం పురస్కరించుకొని ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐఐపిసి),ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పిఏఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటో ఎగ్జిబిషన్ నందు వినుకొండకు చెందిన ఫోటోగ్రాఫర్లు వంగపల్లి బ్రహ్మయ్య,కేసానపల్లి సుబ్బారావులు ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ అవార్డులు అందుకున్నారు. విజయవాడ భాగలోత్సవ భవన్ నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక ఛైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, అవనిగడ్డ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్,మాజీ ఎంపి గోకరాజు గంగరాజు,టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సీఈవో ఆర్. మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినుకొండకు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, కళాకారులు,మేధావులు,రాజకీయ ప్రముఖులు అవార్డులు అందుకున్న వంగపల్లి బ్రహ్మయ్య,కేసానపల్లి సుబ్బారావులకు అభినందనలు తెలియజేశారు.





## ఉత్తమ అధికారిగా పురస్కారం అందుకున్న కమీషనర్ శ్రీహరిబాబును సత్కరించిన ఛైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట, ఆగస్టు18,ప్రభాతవార్త: స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని మరియు పురస్కారాన్ని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు అందుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబును మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మరియు కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పురస్కారం అందుకున్న మున్సిపల్ ఆర్ఓ సుబ్బారావును కూడా ఛైర్మన్ మరియు కార్యాలయ సిబ్బంది సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మొహిద్దీన్,డిఈ అబ్దుల్‌రహీమ్,ఆర్ఐ గిరిబాబు, మున్సిపల్ ఎఈలు అన్సర్, అల్తాఫ్,మణి, అకౌంటెంట్స్ అవినాష్, ఆంజనేయులు, రాజేంద్ర, టిపిఎస్ వెంకటేశ్వర్లు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రమణరావు,సునీత మరియు కార్యాలయ సిబ్బంది వారిని అభినందించారు.



## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు నగదు బహుమతులు

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో ఇటీవల కాలంలో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పలువురు విద్యార్థినీలకు నగదు బహుమతులు సోమవారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు నార్నె జయలక్ష్మీ మాట్లాడుతూ క్లబ్ మాజీ అధ్యక్షురాలు కారుమంచి సరళాదేవి జ్ఞాపకార్థం ఆమె భర్త శివరావు ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 95శాతం మార్కులు పైగా ప్రతిభ కనపరిచిన నలుగురు విద్యార్థినిలకు రూ5వేలు, 90శాతం పైగా వచ్చిన ఒక విద్యార్థినికి రూ 3వేలు, 85శాతం వచ్చిన 7మంది విద్యార్థినీలకు రూ 2వేలు మొత్తం రూ37వేలు నగదు బహుమతులు పంపిణీ చేసినట్లు ఆర్థిక సహాయం అందించిన కారుమంచి శివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చెన్నుపాటి చైతన్య, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రాజధాని అమరావతిపై వైకాపా నేతల దుష్ప్రచారం: పెంటేల బాలాజీ

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతిపై వైసిపి దుష్ప్రచారం చేస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఏది రాజధానో తెలియక ప్రజలు ఇబ్బందులు పడ్డారని,రాజధాని పేరుతో మూడు ముక్కలాడుతూఆయా ప్రాంతాల ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టారని బాలాజీ అన్నారు. రాజధాని రైతుల ఉద్యమంపై ఉక్కుపాదం మోపారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాక తిరిగి వైసిపి నేతలు విషయం చిమ్ముతున్నారని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని వదిలేసిన జగన్‌కు అన్ని ఎదురుదెబ్బలు తగిలాయని బాలాజీ గుర్తుచేశారు. కేంద్రంతో సంప్రదించకుండా మూడు రాజధానుల బిల్లులు అసెంబ్లీలో పెట్టిన జగన్ ఆబిల్లులను ఉపసంహరించుకోవలసి వచ్చిందని అన్నారు. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వకుండా మూడు ముక్కలాడిన జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు.



## విద్యార్థినులకు రూ1,16వేల విలువైన ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: రోటరిక్లబ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నాగభైరువారిపాలెం గ్రామానికి చెందిన ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు విద్యార్థినీలకు ల్యాప్‌ట్యాప్‌లు బహుకరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రోత్సహించేందుకు కొల్లా సాకేత్ ఫౌండేషన్ తరుపున కొల్లా సాకేత్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తాతగారైన యన్ సుబ్బారావు ఆర్థిక సహాయంతో రూ1,16,వేలు విలువగలిగిన ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేశామని అన్నారు. నాగభైరు గాయత్రి, నాగభైరు తరుణశ్రీలకు ఒక్కొక్కటి రూ 58వేలు విలువైన రెండు ల్యాప్‌ట్యాప్‌లను బహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు రోటరి చేస్తున్న సేవలను గ్రామ ప్రజలకు వివరించారు. దాత యన్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన వనరులను ఏర్పాటుచేయడంలో రోటరి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు పి సదానందరెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, కోట శ్రీనివాసరావు,గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ యాగంటి బొల్లారావు, గొట్టిపాడు సర్పంచ్ ధూళిపాళ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## టిడిపి లీగల్‌సెల్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన గంజినబోయిన శివరామకృష్ణ, ప్రత్తిపాటి వీరయ్య

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో బాగంగా సోమవారం టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన న్యాయవాది గంజినబోయిన శివరామకృష్ణ, మరియు ప్రత్తిపాటి వీరయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, ఈవూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డిపాలెం గ్రామ కళ్యాణ మండపం అడ్డం పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే పై ఆరోపణలు...

నరసరావుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై రంగారెడ్డి గ్రామంలోని కళ్యాణ మండపం అడ్డుపెట్టుకుని నిరాధార ఆరోపణలను పాదయాత్ర వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి చేస్తున్నారని గ్రామ పెద్దలు, మహిళలు, వైఎస్సార్‌సిసి నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళ్యాణమండపం స్థల దాత దొండేటి అచ్చిరెడ్డి, రాఘవమ్మ ,శ్యామల శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. కళ్యాణ మండపంకు సంబంధించి తన స్వంత స్థలాన్ని అచ్చిరెడ్డి కుటుంబం దానం చేసారని తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు విదేశాలలో, ఇతర పట్టణాలలో, రాష్ట్రాలలో ఉన్నారని వారు మండపం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే తమకు ఇసుక, సిమెంట్, గ్రానైట్ వంటివి వ్యక్తిగతంగా ఆయన సహాయం చేసారని తెలిపారు.అస్సలు పూర్తి స్థాయిలో కళ్యాణ మండపం నిర్మాణం కాలేదన్నారు. వర్షాలు కురుస్తుండటంతో రెండు శుభకార్యలను గ్రామస్థులు అక్కడ చేసుకోన్నారని ఎవ్వరికి డబ్బులు ఇవ్వాలేదన్నారు. కళ్యాణ మండపంలో శుభ్రం చేసే కార్మికులకు మాత్రమే నామ మాత్రపు కూలీని కార్యక్రమాలు నిర్వహించుకున్న వారు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరోపణలు చేసిన వ్యక్తి రాజకీయ నాయకులతో ఫోటోలు దిగి వాటిని చూపించి చందాలు వసూళ్లు చేసే వాడన్నారు. అటువంటి వ్యక్తి గ్రామాభివృద్ధికి సైతం అడ్డు పడుతున్నాడని గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేసారు.



## పల్నాడు జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌కు 86 ఫిర్యాదులు

నరసరావుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ కె శ్రీనివాసరావు నిర్వహించినగ్రీవెన్స్ కార్యక్రమానికి 86 ఆర్జీలను వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు అందించారు. ఆర్టీలు రాసేందుకు, వాటిని అధికారులకు అందించేందుకు, వారికి భోజనం పెట్టేందుకు పోలీస్ సిబ్బంది సహకరించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల నుండి తమకు కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు రావటం జరిగిందన్నారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. నాదెండ్ల మండలానికి చెందినఇంజనీరింగ్ విద్యార్థులు హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగాలకు డబ్బులు చెల్లించి జబ్బర్, నరేంద్రలు మోసం చేసారని తెలిపారు. ఎడ్లపాడుయూనియన్ బ్యాంకులో దొంగ బంగారం రైతులకు తెలియకుండా వారి పేర్లుపై అప్రైజర్ హరీష్ కుదువ పెట్టి పెద్ద ఎత్తున రుణాలుతీసుకుని మోసం చేసారని, తమకు న్యాయం చేయాలని బాధితులు ఎస్పీకి విజ్ఞప్తి చేసారు. నరసరావుపేటకు చెందిన డ్వాక్రా సురక్షమహిళ సభ్యులు సెకండ్ లీడర్‌గా ఉన్న సుజాతకు రూ.3,51,000లను చెల్లించారని ఆమె స్వంత అవసరాలకు వాడుకొని తమనుమోసం చేసిన్నట్లు గ్రూప్ సభ్యులు తమ ఆర్జీలో తెలిపారు.



## పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చనున్న కూటమి ప్రభుత్వ హామీలు

### - హామీల కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ మంత్రులు ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చుతున్నాయని ప్రభుత్వ హామీల కమిటీ సభ్యులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం ఏపీ అసెంబ్లీ కమిటీ సమావేశ మందిరంలో ప్రభుత్వ హామీల కమిటీ ఛైర్మన్ కామినేని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభలో మంత్రులు అభివృద్ధి పనులపై ప్రజలకు ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలపై తయారు చేసిన ప్రణాళికలపై చర్చించినట్లు వెల్లడించారు. అభివృద్ధే ధ్యేయంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, ఇచ్చిన ప్రతి హామీ అమలవుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతంపైగా అమలయ్యాయని వివరించారు. అలాగే ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, మౌలిక వసతులు, మానవ వనరుల కల్పనలో సింహభాగం నిధులు ఖర్చు చేస్తోందని ఆయన చెప్పారు.



## ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా మత్తేకుమార్

మాచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం వ్యాయామ ఉపాధ్యాయుడు మత్తేకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమం గుంటూరు, పల్నాడు జిల్లా డీఎస్డీవో పి.నరసింహారెడ్డి, శ్రీకాకుళం జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ రమణబాబు, ఏపీ సాఫ్ట్‌బాల్ కోఆర్డినేషన్ సెక్రటరీ పి.నరసింహారెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రటరీ పి.సామంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన వ్యాయామ ఉపాధ్యాయుడు మత్తేకుమార్‌ను సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సంతోష్, ప్రతాప్, ప్రకాష్, వినేష్, వెంకట్, సబిత, శ్రీను, అనూష, వర్ధిని పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్య శిబిరం

గురజాల, ఆగస్టు 18 ప్రభాతవార్తః ప్రత్యేక అవసరతల పిల్లల భవితను మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వారికి అవసరాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. సమగ్ర శిక్షణ ఆధ్వర్యాన బుధవారం పిడుగురాళ్ల పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి హైస్కూల్‌లో 18 యేళ్లలోపు ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్య శిభిరం ఏర్పాటు చేయనున్నట్లు గురజాల పట్టణంలోని ప్రత్యేక అవసరాల పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి తెలిపారు. ఈ శిభిరంలో డాక్టర్లు వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్, రోలేటర్స్, కాలిపస్ వంటి అందజేయనున్నట్లు చెప్పారు. మెడికల్ క్యాంపునకు హాజరయ్యే వారు పాసుపోర్టు సైజు ఫోటోలు రెండు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుబుక్ ఫస్ట్‌పేజీ, రేషన్‌కార్డు, యూడీఐడి కార్డు వెంట తీసుకురావాలన్నారు.


## యడ్లపాడు సొసైటీ ఛైర్ పర్సన్‌గా మద్దినేని



యడ్లపాడు, అగస్టు 18, ప్రభాతవార్త : యడ్లపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్ పర్సన్‌గా మద్దినేని వెంకటసుబ్బారావు, సభ్యులుగా మిరియాల నాగేశ్వరరావు, యనగందుల వీరాంజనేయులు నియమితులయ్యారు. స్థానిక సొసైటీ మద్దినేని వెంకటసుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ శ్రీనివాసరావు, సిబ్బంది, నేతలు అయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## 26వ వార్డులో వీధికుక్కల స్వైరవిహారం : నలుగురికి గాయాలు

చిలకలూరిపేటటౌన్,ఆగస్టు18,ప్రభాతవార్త: పట్టణంలోని 26వ వార్డులో వీధికుక్కలు స్వేం విహారం చేస్తున్నాయి. వార్డులో ఆదివారం, సోమవారాలలో నలుగురు బాలురను వీధికుక్కలు దారుణంగా కరిచాయి. తల్లిదండ్రులు వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకపోయి వాక్సిన్ వేయించారు. తమ పిల్లలను వీధికుక్కలు కరవడంతో తల్లిదండ్రులు ఆందోళనలకు గురయ్యారు. పిల్లలను ఆడుకోవటానికి కూడా లేకుండా కుక్కల భయభ్రాంతులకు



గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికి వీధికుక్కల సమస్యను పరిష్కరించటంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వార్డులో వీధీకుక్కలను వెంటనే వేరే ప్రాంతానికి తరలించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## రెంటచింతల వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అరుణ్‌బాబు

మాచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త: స్వయానా మహాత్మాగాంధీ శంకుస్థాపన చేసిన రెంటచింతల వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలను సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సందర్శించారు. పాఠశాలలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తనంతరం పదోతరగతి



విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగారు. గణితం, ఇంగ్లీషు సబ్జెక్టులలో విద్యార్థులను మరింత మెరగుపరచాలని హెచ్‌ఎంను ఆదేశించారు. హాస్టర్ వార్డెన్లు విద్యార్థుల హోం వర్కులు తప్పనిసరిగా చేసేలా చూడాలన్నారు. ఘనచరిత్ర ఉన్న ఈ పాఠశాలను మరోసారి తప్పకుండా సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిలను సమీక్షిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, పాఠశాల హెచ్‌ఎం కె.చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల గిరిజన సంక్షేమ వసతిగృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

మాచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త: మాచర్ల మండలంలోని ఎత్తిపోతల గిరిజన బాలికల సంక్షేమ వసతిగృహాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావులు సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. వసతిగృహంలో బాలికల భద్రత అత్యంత ప్రాధ్యాతన అంశమని స్పష్టం చేశారు. బాలికలకు భరోసా ఉండేలా వసతిగృహం నలువైపులా వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు నిర్వహించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. రాత్రివేళల్లో వార్డెన్లు తప్పనిసరిగా వసతిగృహంలోనే ఉండాలన్నారు. బయటివారిని ఎట్టి పరిస్థితుల్లో వసతిగృహంలోకి రానివ్వకూడదన్నారు. హాస్టల్‌లో కోతుల బెడద గురించి విద్యార్థినులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, నివారణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, మాచర్ల తహశీల్దారు బి.కిరణ్, తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఉత్తమ హౌసింగ్ ఏఈని సన్మానించిన సిబ్బంది

మాచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త: ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ హౌసింగ్ ఏఈగా అవార్డు అందుకున్న ఎస్.మరియదాసును డీఈ వేముల దుర్గాప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ఏఈని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మరియదాసు మాట్లాడుతూ డీఈఈ, హౌసింగ్ సిబ్బంది కృషి, ప్రోత్సాహం వల్లనే ఈ అవార్డు సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ కిన్నెర తేజ, ఎం.మహేంద్ర కుమార్, ఎలిసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మాచర్ల ప్రెస్‌క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలంటూ వినతి

మాచర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో ప్రెస్‌క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ తహశీల్దారు బందెల కిరణ్‌కుమార్‌కు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు గ్రీవెన్స్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రెస్‌క్లబ్ భవన ఆవశ్యకత, ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి తహశీల్దారుకు వివరించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, జిల్లా సమాయ కార్యదర్శి మాగులూరి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్‌ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్టు దాసరి రాధాకృష్ణమూర్తి, నంధ్యాల చెన్నారెడ్డి, కోవూరి శ్రీనివాసరావు, షేక్ సుభాని ఉన్నారు.



## టిడిపి నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్ష,కార్యదర్శులుగా బాణావత్ శివానాయక్, సత్తెనపల్లి చిన్న అప్పయ్య ఎన్నిక

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో బాగంగా సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా పట్టణానికి చెందిన బాణావత్ శివానాయక్, సత్తెనపల్లి చిన్న అప్పయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, ఈవూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



## వీవీఆర్ మోటార్స్‌ను ప్రారంభించిన చరణ్‌తేజ

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన వీవీఆర్ మోటార్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం జనసేన పార్టీ నియోజకవర్గ యువనాయకుడు మండలినేని చరణ్‌తేజ ముఖ్య అతిథిగా పాల్గొని వీవీఆర్ మోటార్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవీఆర్ మోటార్స్ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నాణ్యమైన వాహనాలను, ఉత్పత్తులను వినియోగదారులకు అందించి వారి మన్ననలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం యాజమాన్యం మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓగేరు వాగు ఒడ్డున ఉన్న హిందూ స్మశాన వాటికను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: పట్టణంలోని 26వ వార్డు ఓగేరు వాగు ఒడ్డున ఉన్న హిందూ స్మశాన వాటికను సోమవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ స్మశాన వాటిక మొత్తం శిధిలావస్థకు చేరిందని, స్మశాన వాటికలోకి వెళ్లేందుకు కూడా మార్గం లేదని ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. చనిపోయిన వారి ఆంత్యక్రియలు నిర్వహించుకునేందుకు కూడా పలు ఇబ్బందులు పడుతున్నామని, ఓగేరు వాగు అవతలి ఒడ్డున అంత్యక్రియలు అతికష్టంమీద నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్మశాన వాటికను బాగుచేయించి, స్మశాన వాటికలోని వెళ్లేందుకు మార్గం కూడా ఏర్పాటుచేయాలని చైర్మన్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ నజీరున్నీసా బేగం, మస్తాన్‌వలి, నాగరాజు, అనిత, రాఘవులు, అజీజ్, బాజీభాష, మీరావలి, ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జస్వంత్‌కు ఆల్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ కటా విభాగంలో సిల్వర్ మెడల్

చిలకలూరిపేట,ఆగస్టు18,ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి డి జస్వంత్ ఆదివారం ఒంగోలు పట్టణం పార్వతిరెడ్డి ఆనంద్ మినీ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటి కటా విభాగంలో సిల్వర్ మెడల్ సాదించాడు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జస్వంత్‌ను మోడరన్ విద్యాసంస్థల డైరక్టర్ చేబ్రోలు మహేష్,ప్రిన్సిపల్ విజయలక్ష్మీ ప్రసూన, కరాటేకోచ్ రాజు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.



## ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా జీఎంఎస్ గుప్తా

పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్దిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన జీఎంఎస్ గుప్తాను నియమిస్తూ దేవాదాయశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిఎంఎస్ గుప్తా రోటరీక్లబ్ అధ్యక్షుడిగా ఉంటూ ఎన్నో సేవ



కార్యక్రమాలు నిర్వహిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలిచారు. పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా కూడా పేరు గడించారు. దీంతో ఈయన సేవలను ధర్మకర్తల మండలికి వినియోగించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జీఎంఎస్ గుప్తాను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిఎంఎస్ గుప్తాను ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకరలక్ష్మీ ప్రసాదరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి అవ్వారు వెంకటేశ్వరరావు తదితరులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎంఎస్ గుప్తా మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా దేవాలయం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానన్నారు. భక్తుల విశ్వాసాన్ని పొందే విధంగా పరిపాలన చేస్తానని చెప్పారు.

## పెరుగుతున్న వరద..లంకవాసులు అప్రమత్తం

కొల్లిపర,అగస్టు 18 ప్రభాతవార్త: ప్రకాశం బ్యారేజీ నుండి 2 లక్షల 82 వేల 350 క్యూసెక్కులు నీటిని కృష్ణానది దిగువకు విడుదల చేయటంతో మండల యంత్రాంగం అప్రమత్తం



అయ్యారు.కొల్లిపర తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్ధ విఆర్‌వోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కృష్ణానదిలో వరద ఉధృతి తగ్గేవరకు ప్రతి విఆర్‌ఓ డ్యూటీ చేయాలని ఆదేశించారు.తదనంతరం తహశీల్దార్ సిద్ధార్థ,ఎస్ఐ కోటేశ్వరరావు మండలంలోని బొమ్ముువానిపాలెం, కొల్లిపర,అన్నవరం గ్రామాల్లోని రేవులను సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు.కృష్ణానదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేసారు.పడవ నడిపే జాలర్లకు తగిన జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.పడవ నడిపే జాలర్లు తగిన జాగ్రత్తగా ఉండాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం

కొల్లిపర,అగస్టు 18 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని ప్రకృతి వ్యవసాయాధికారి మాధవి అన్నారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రైతు సాధికార సంస్థ ఆద్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా



పండించిన కూరగాయల పంటలను కొల్లిపర మండలటీమ్ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసి బావితరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలన్నారు.ప్రకృతి వ్యవసాయంతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు.కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యానిట్ ఇన్‌ఇన్‌చార్జ్‌లు నాగజ్యోతి,సుధారాణి,రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో గరుడ స్థంభం వద్ద ప్రత్యేక పూజలు



కొల్లిపర,అగస్టు 18 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలో వేంచేసి ఉన్న శ్రీజనార్ధనస్వామి ఆలయం ఎదురుగా ఉన్నటువంటి గరుడ స్థంభం పైన ఏర్పాటు చేసిన మండపం ఇటీవల విచ్ఛిన్నమైంది.దీంతో సోమవారం పండితులు పరాశరం జగన్నాధాచార్యులు నూతనంగా తయారు చేయించిన మండపాన్ని గరుడ స్థంభం పైన ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

### లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి

### బాపట్ల ఎస్పీ తుషార్ డూడి



కొల్లూరు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : దోనేపూడి చిన్నరేవు చప్టాపై ప్రవహిస్తున్న వరద నీటిని బాపట్ల ఎస్పీ తుషార్ డూడి సోమవారం పరిశీలించారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రకాశం బ్యారేజీకి వరద నీరు చేరుతుందన్నారు. ఆ నీటిని ఒకేసారి దిగువకు వదిలే అవకాశం ఉందని నీటి పారుదల శాఖ అధికారులు తెలుపుతున్నారు. దీనిపై ఆర్డీవో రామలక్ష్మీ కొల్లూరు మండలం అధికారులతో సమీక్షించారు. లంక గ్రామాల అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులపై నుండి వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రక్షణ పరమైన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ఇచ్చిన సూచనల మేరకు ఎగువ నుండి ప్రకాశం బ్యారేజ్‌కు వస్తున్న వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకుని బాపట్ల జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలలోని లోతట్టు ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. వరద ఉధృతి కారణంగా భట్టిప్రోలు మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామంలో ఉన్న చినరేవు, కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి వద్ద ఉన్న చిన్న కాలువల కల్వర్టులపై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపధ్యంలో పరిస్థితులు గురించి స్థానిక అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో 12చోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటిప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీస్ శాఖ విధులు నిర్వహిస్తుందని తెలిపారు. వరద ఉధృతి దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలలోని ప్రజలు నదులలో దిగటం, లోతట్టు ప్రాంతాల్లో ఈతకు వెళ్ళటం చేయకూడదన్నారు. నీట మునిగిన కల్వర్టులపై నుండి ప్రయాణించే సాహసాలు చేయవద్దని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు టోల్ ఫ్రీ నెం.112, 100లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. 24/7బాపట్ల పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసరావు, నారాయణ, భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## వరదపై అధికారులతో సమీక్ష నిర్వహించిన రేపల్లె ఆర్డీవో రామలక్ష్మీ

కొల్లూరు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నదిలోకి 2లక్షల50వేలు క్యూసెక్కులు నీరు వదలడం వల్ల కృష్ణానది పరివాహ ప్రాంత ముంపుకు గురయ్యే గ్రామాలను గుర్తించాలని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మీ అధికారులకు సూచించారు. సోమవారం ఎంపిడీవో ఆఫీసులో సర్పంచులు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణానదికి రెండు లక్షల 50వేల క్యూసెక్కుల నీరు వదలడం జరిగిందని, నదీ పరివాహ ముంపుకు గురయ్యే గ్రామాల్ని గుర్తించి ఆ గ్రామాల్లో వృద్దులు, చిన్నా పిల్లలు



బాలింతలు అనారోగ్యముగా ఉన్న వారి డేటాను తీసుకోవాలని ఆర్డీవో కోరారు. వాతవరణ శాఖ మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ వర్షాలతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రిలీఫ్ సెంటర్లను గుర్తించి ముంపుకు గరయ్య గ్రామాల ప్రజలను రిలీఫ్ సెంటర్లకు తరలించే విధంగా అధికార యంత్రాంగం సిద్దంగా ఉండాలని వరద ఉధృతి పెరిగితే లంక గ్రామ ప్రజలు అపరిమితంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రతి రిలీఫ్ సెంటర్ దగ్గర ఒక మండల స్ధాయి అధికారి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. లంక గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. ఈ విషయాలలో గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఆ గ్రామాల్లో ఉన్న పూర్తి సమాచారాన్ని దగ్గర ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కె.నరసింహారావు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ డ్యాంను సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్



విజయపురిసౌత్, ఆగస్టు 18 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సోమవారం సాయంత్రం 7 గంటల సమయంలో నాగార్జునసాగర్ డ్యాంను సందర్శించారు. సాగర్ జలాశయానికి వరద ఉధృతంగా వస్తుండటంతో జలాశయాన్ని పరిశీలించారు. సాగర్ డ్యాం అధికారులతో మాట్లాడారు. 26 క్రస్టుగేట్ల ద్వారా ప్రవహిస్తున్న కృష్ణమ్మ పరవళ్లను ఆస్వాదించారు. కలెక్టర్ వెంట గురజాల ఆర్‌డీఓ మురళి, మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు.



ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి నిడుబ్రోలులోని రజక చెరువు పూర్తిగా వర్షపునీటితో నిండిపోయింది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు వాటిల్లకుండా ఉండేందుకు ఆయిల్ ఇంజన్ల ద్వారా చెరువులోని అదనపు నీటిని బయటకు తోడిస్తున్నారు. మునిసిపల్ కమిషనర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు. స్థానిక పదకొండో వార్డులో పర్యటించి కమిషనర్‌కు చెరువు నిండిన విధానాన్ని చూసిన ఆయన తక్షణమే స్పందించి ముందస్తు చర్యలు చేపట్టారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. ఇంటి పరిసరాలలో వర్షపునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా మునిసిపాలిటీ నుంచి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామన్నారు. వర్షం వల్ల ప్రజలకు ఏవైనా ఇబ్బందులున్నట్లయితే మునిసిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

## రహీం సాహెబ్‌కు సత్కారం



పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: పొన్నూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న షేక్ రహీంసాహెబ్‌కు ఘన సత్కారం జరిగింది. విజయవాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో విశ్వ సాహితీ కళా వేదిక ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన కవులు సమ్మేళనంలో రహీంసాహెబ్‌కు ఉత్తమ సత్కారానికి ఎన్నికయ్యారు. రహీంసాహెబ్ స్త్రీ అంటే అమ్మ అనే వచన కవితా పఠనం చేసి సత్కారాన్ని పొందారు. గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్, సంస్థ అధ్యక్షుడు కొల్లి రమావతి, రంగిశెట్టి రమేష్ తదితరుల చేతుల మీదుగా సత్కారాన్ని రహీం సాహెబ్ అందుకున్నారు. ఉత్తమ సత్కారం పొందిన రహీం సాహెబ్‌ను డిపో మేనేజర్ లంకా వెంకటేశ్వరరావు, పలువురు సిబ్బంది అభినందించారు.

## రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

-జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు



పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడ గాదె వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు.నియోజకవర్గ పరిధిలోని చేబ్రోలు, పొన్నూరు మండలాల్లో ఆయన సోమవారం పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు వరి వెదసాగు చేసి నష్టపోయామని, మళ్ళీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పూర్తిస్థాయిలో నష్టపోయాని వెంకటేశ్వరరావుకు మొరపెట్టుకున్నారు. రైతులకు నష్టపరిహారం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా సానుకూలంగా స్పందిస్తున్నారని, త్వరలో నష్టపరిహారానికి సంబంధించిన వివరాలను సేకరించి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులు అధైర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లంశెట్టి శ్రీధర్, యరసాని నాగభూషణం, చట్టాల త్రినాథ్, మేకల రామయ్య, చందు శ్రీరాములు, నాగిశెట్టి సుబ్బారావు, వసంత్, రత్న, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందజేయాలి

-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: ఇటీవల కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారాన్ని అందజేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. చేబ్రోలు మండల పరిధిలోని ముంపుకు గురైన వీరానాయకునిపాలెం, శలపాడు తదితర గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. పంట పొలాలన్నీ తటాకాలుగా మారిపోయాయన్నారు. వేసిన పంట అంతా నీటిలో కొట్టుకుపోయిందన్నారు. దీంతో రైతులకు అపార నష్టం సంభవించిందన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా వరి వెద సాగు చేపట్టిన రైతాంగానికి ప్రస్తుత వర్షం పూర్తిగా నష్టాల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రభుత్వం ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ పంట వేసుకునేందుకు ఎకరాకు రూ.10వేలు తక్షణ సాయంతోపాటు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందజేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తప్పిందాల వల్లే ఈ ప్రాంతంలోని పొలాన్నీ నీట మునిగాయన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులకు న్యాయం జరిగే వరకు పార్టీ తరపున రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. అంబటి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఆధార్ ప్రత్యేక క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: ఈ నెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు, 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వకు సచివాలయాల పరిధిలో నిర్వహించే ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్



కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. అందుకు సంబంధించిన వివరాలను ఆయన మునిసిపల్ కార్యాలయంలో వివరించారు. 19వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 25వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, 9వ వార్డు, రైలుపేటలోని ఆదికుమార మునిసిపల్ స్కూల్, ఒకటోవార్డు ఆర్టీసి డిపో వద్ద ఉన్న సాయి ఆదర్శ హైస్కూల్‌లో ఆదార్ క్యాంపులు జరుగుతాయన్నారు. 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 25వ వార్డు, ఇటికంపాడు రోడ్డు, శ్రీరామ మునిసిపల్ హైస్కూల్, 22నుంచి 23 వరకు 8వ వార్డు, నిడుబ్రోలు ఎపి హైస్కూల్‌లో ధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 26వ వార్డు పాత పొన్నూరు శ్రీరామ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో, 7వ వార్డు డివిసీ కాలనీ మునిసిపల్ స్కూల్‌లో, 1వ వార్డు, భావనగర్ కాలనీ, శ్రీ వేద హైస్కూల్‌లో ఆధార క్యాంపులు జరుగుతాయన్నారు. ఆయా సెంటర్లలో ఆపరేటర్లుగా షేక్ ఆషిఫ్ బాషా, అల్లాడి ధీరజ్, కె.షీబారాణి వ్యవహరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని అవసరమైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రమేష్‌బాబు కోరారు.

## కొల్లూరులో ఎరువులు షాపులను తనిఖీ చేసిన మండల ఏవో



కొల్లూరు, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : మండలంలోని ఎరువులు షాపులను సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి వి.నరేంద్రబాబు తనిఖీ చేశారు. ఈ తనిఖీలు సమయము నందు ఎరువులు స్టాక్ రిజిస్టర్ బిల్లు పుస్తక పరిశీలించారు. ఈ పాస్ మిషన్‌లో ఉన్న ఎరువుల స్టాక్‌ను ఎరువుల షాపుల్లో ఉన్న స్టాక్‌ను సరిపోల్స్ చూశారు. మండలంలో యూరియా 80, ఎంటిఎస్‌డిఏపి 120ఎమ్‌టిఎస్ పోటాస్ 60 ఎమ్‌టిఎస్ కాంప్లెక్స్ 200ఎంటిఎస్ ఎరువులు నిల్వ ఉన్నాయని ఏవో తెలియజేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. పిఎసిఎస్ ప్రైవేట్ డీలర్ల ద్వారా మరియు జిడిసిఎంఎస్ సమస్థ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. ఈనెల 20వ తేదిన నుంచి రైతు సేవా కేంద్రం ద్వారా ఎరువులు అందజేస్తామని రైతులకు ఆయన తెలియజేశారు. ప్రైవేట్ వ్యాపారస్తులు నుంచి ఎరువులు కొన్నపుడు బిల్లులు తప్పని సరిగా తీసుకోవాలని ఆయన తెలియజేశారు.

## కొత్త వీసి నియామకంపై కొద్దిరోజుల్లో ప్రకటన

### - ఇప్పటికే ముగిసిన సెర్చ్ కమిటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్18, ప్రభాతవార్త: విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అనుమతి కోసం ఏఎన్‌యు వీసి దస్త్రం సిద్దమైంది. గత వారం జరిగిన సెర్చ్ కమిటీ బృందం సీల్డ్ కవర్‌లో వర్శిటీకి నూతన వీసి నియామకంపై ముగ్గురి పేర్లతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఆ నివేదికపై విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్ అనుమతి తప్పనిసరి. ఆయన అనుమతి అనంతరం సీయం చంద్రబాబు ఆదేశాలతో ఈ దస్త్రాన్ని చాన్సలర్‌గా ఉన్న గవర్నర్‌కు పంపుతారు. ఆయన దస్త్రాన్ని పరిశీలించి ఒకరిని వీసిగా నియమిస్తారు. వీసిగా నియమితులైన వారు 3ఏళ్ళపాటు రెగ్యులర్ వీసిగా విధులు నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా బెనారస్ హిందూ యూనివర్సిటీ, వరంగల్ ఎన్ఐటి, ఆంధ్రాయూనివర్సిటీ, తిరుపతి ఎస్.వి.యూనివర్సిటీ, ఏఎన్‌యు లనుంచి పలువురు అధ్యాపకులు నాగార్జున వర్సిటీకి వీసిగా వచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరు వీసిగా వస్తారో అని వర్సిటీలో ప్రతీ రోజు ఒకరిపేరును వైరల్ చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క పేరును ప్రకటిస్తూ తమ వర్గానికే వీసి పదవిఅంటూ ప్రచారంలో మునిగారు.

**నా పదవి నీకు.. నీ పదవి నాకు!**

వీసి నియామకం పూర్తయిన వెంటనే కోఆర్డినేటర్‌ల మార్పులు చేర్పులు ఉండనున్నాయి. ముఖ్యంగా 5గురు కోఆర్డినేటర్‌లకు ఉద్వాసన పలుకుతున్నారని వర్సిటీలో వినికిడి. దీంతో కొత్తవారి కోసం ఆయా వర్గాలు వెతుకులాటకు సిద్ధమయ్యారు. తమ వర్గానికి కనీసం 3పోస్టులకు తగ్గకుండా చూసుకోవాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న వారిని కొందరిని తొలగించడం, మరికొందరిని మార్పుచేయడం వంటి అంశాలు కూడా తెరపైకి వస్తున్నాయి. కోఆర్డినేటర్‌ల వ్యవహారంలో పలువురు ప్రొఫెసర్‌ల మధ్య విచిత్ర సంభాషణలు వినిపిస్తున్నాయి. నా పదవి నీవు తీసుకో, నీపదవి నాకు ఇవ్వు అని మాట్లాడుకోవడం, ఇద్దరం పరస్పరం మార్చుకుందామా అని గుసగుసలు చేసుకోవడం నిత్యం జరుగుతున్న తంతు. కొందరైతే ఏడాది చేశాం మహా అయితే మరొక 6నెలలు చేస్తామేమో ఆ తరువాత వచ్చే వీసిని బట్టి పదవులు ఉంటాయని పేర్కొంటున్నారు. రానున్న ఏడాదిన్నరలో సీనియర్‌లలో 40శాతం వరకు ప్రొఫెసర్‌లు ఉద్యోగ విరమణ చేస్తున్నారని వారి స్థానాలను మనం పదవి పొందవచ్చుననే ఆలోచనను కూడా కొందరు చేస్తున్నారు. స్థానిక వీసి అయితే కొందరికి మోదం, కొందరికి ఖేదం అని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం స్థానికులవైపు చూస్తుందా? లేక దిగుమతి అంశాన్ని పరిశీలిస్తుందా అనేది మరికొద్ది రోజుల్లో తెలయనుంది.

## అన్నదాత సుఖీభవ ద్వారా నగదు పొందని రైతులు 25లోగా దరఖాస్తు చేసు కోండి

యడ్లపాడు, అగస్టు 18, ప్రభాతవార్త : సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు పొందని రైతులు ఈ నెల 25లోపు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ విజయశ్రీ సోమవారం తెలిపారు. భూయజమానుల వివరాలను వెబ్‌లాండ్‌లో సరి చేసి లబ్దిదారులు సుఖీభవ పథకం ద్వారా నగదు జమ పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ధరఖాస్తు సమయంలో అధార్, పాస్‌బుక్ సమర్పించాలన్నారు.

## దాసరి రాముకు కంకణాల శంకర్ పరామర్శ



మంగళగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త :కాపు, తెలగ, బలిజ సమాఖ్య జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వాహకులు, సామాజిక, పర్యావరణ వేత్త దాసరి రామును నియోజకవర్గ కాపు సంఘ నేత కంకణాల శంకర్ పరామర్శించారు. నిరంతరం దైవ చింతన, సమాజ సేవలో గడిపే దాసరి రాము కుమార్తె శేష సాయి ప్రియాంక ఈనెల 12వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం నియోజకవర్గ కాపు సంఘ నేత కంకణాల శంకర్ గుంటూరు నగరంలోని దాసరి రాము నివాస గృహానికి చేరుకుని పరామర్శించారు. శేష సాయి ప్రియాంక చిన్న వయస్సులో అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాపు సంఘ నాయకులు చెన్నం వీరాంజనేయులు, బోనం రామారావు, నీలాద్రి వంశీ సాయి తదితరులు దాసరి రామును పరామర్శించిన వారిలో ఉన్నారు.

## చిలువూరులో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేయాలి



మంగళగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆదేశాలుమేరకు చిలువూరు తుమ్మపూడి గ్రామాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అమరావతి లోని పాఠశాల కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ కన్వీనర్, విద్యావేత్త న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆదేశాలు జారీ చేసి కలెక్టర్ నియమించబడిన జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ నివేదిక సమర్పించి, స్థల పరిశీలన చేసి సంవత్సరాలు గడుస్తున్న చిలువూరు తుమ్మపూడి గ్రామాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయకుండా అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు బాధ్యతా రాహిత్యంగా నిరక్ష్యంగా ప్రవర్తించడం గర్హనీయం, క్షమించరాని నేరం అని నాగ రాజు మాదిగ విమర్శించారు.ఈ కార్యక్రమంలో అభ్యాస ఫౌండేషన్ ఛైర్మన్ చిలువూరు ప్రసాద్ , ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు రామగిరి రాజు మాదిగ, చిలువూరు గోపి మాదిగ , పందుల కిరణ్ మాదిగ, చిలువూరు దేవ దాస్ మాదిగ, పినపాటి సందీప్ మాదిగ, కొండమూది ప్రియతమ కళ్యాణ్ మాదిగ, మేకల రవి మాదిగ, , కొండమూది సుధాకర్ మాదిగ, కొండమూది పవన్ మాదిగ, చిలువూరు మూర్తి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నియోజకవర్గంలోని శ్మశాన వాటికలకు కొత్తరూపు



తాడేపల్లి,ఆగస్టు 18,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గంలో ఒకప్పుడు చెట్లు,పుట్టల మధ్య దర్శనమిచ్చే శ్మశాన వాటికలు ఇప్పుడు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి.మంత్రి నారా లోకేష్ కృషితో నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల స్మశాన వాటికల రూపురేఖలు మారుతున్నాయి.రాష్ట్ర మంత్రి లోకేష్ సొంత నిధులతో వడ్డేశ్వరం గ్రామంలో ఉన్న 8స్మశాల వాటికలను ఆధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేయించారు.ఆయా అభివృద్ధి పనులను మంత్రి ఆదేశాలతో స్థానిక నాయకులు ప్రారంభించారు.స్మశాన వాటికలకు చుట్టూరా ప్రహరీ గోడలు లేకపోవడంతో పాటు ఇతర సమస్యలను గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ప్రత్యేక నిర్మాణాలతో కూడిన చితులు,వెయిటింగ్ హాళ్ళు,తాగునీరు,మరుగుదొడ్లు,స్నానపు గదులు వంటి సదుపాయాలతో కేశఖండనం,దుస్తులు మార్చుకునుందుకు గదులు,బూడిద నిల్వ తదితర అభివృద్ధి పనులు చేయించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందన అబద్దయ్య మాట్లాడుతూ మంత్రి లోకేష్ సొంత నిధులతో వడ్డేశ్వరం గ్రామంలో హిందూ,ముస్లీం,మాదిగ,మాల, గౌడ,రజక,కన్వెర్టడ్, యాదవ-మరాఠా సామాజిక వర్గాల స్మశాల వాటికలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈపూరి బాబు,నాయకులు కాట్రగడ్డ మధుసూదన్‌రావు,ఎర్రగుంట్ల భాగ్యరావు,మల్లవరపు వెంకట్,షేక్ రియాజ్,వేమూరి మైనర్‌బాబు,ఎండి ఇబ్రహీం,కొల్లి శేషు,దాసరి కృష్ణ,కాంట్రాక్టర్ వెలగపూడి కిషోర్‌బాబు,బొర్రా కృష్ణవందన,షేక్ అక్రమ్,ఎస్‌కె ఇబ్రహీం,యలమంచిలి పద్మజ,మద్దినేని సుబ్రహ్మణ్యం,జోరుగా దాసు,గుంపెన నాగేశ్వరరావు,షేక్ ఇమాంస,అంజుమన్,కమిటీ పెద్దలు,క్రిస్టియన్ పాస్టర్లు,గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కమనీయం...శ్రీ వేంకటేశ్వరుని పరిణయం

పొన్నూరు, ఆగస్టు 18,ప్రభాతవార్త: కళ్యాణం...కమనీయం....శ్రీ వేంకటేశ్వరుని పరిణయం...చూతమురారండి అంటూ స్వర్ణపురి పట్టణంలోని భక్తులు శ్రీ స్వర్ణవేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు బారులు తీరారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ



కాళ్యాణోత్సవంలో కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అవంన్ద్ర దంపతులు ఎలాంటి స్వామివారికి వఖ్యాల తలంబ్రాలను అందజేశారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేవదేవుని కళ్యాణోత్సవాన్ని తిలకిస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి జివి అమర్నాథ్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

18-8-TERA PAGE 8_18-8-TERA PAGE 8.qxd 8/19/2025 1:00 AM Page 1



# 'హేభగవాన్!' ఖచ్చితంగా హిట్ సినిమా!

ప్రస్తుతం నూతన దర్శకుడు గోపి అచ్చర దర్శకత్వంలో కొత్త ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌ను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్ 2. రైటర్ పద్మభూషణ్ ఫేం షణ్ముక ప్రశాంత్ ఈ కథను రాశారు.సుహాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను లాంచ్ చేసి ఫన్ ని డబుల్ చేశారు. ఈ చిత్రానికి హే భగవాన్! అనే టైటిల్ పెట్టారు. ఈ టీజర్ సస్పెన్స్, కామెడీతో అదిరిపోయింది.ఒక టీమ్ వీడియో బయటికి వస్తే ఫ్యామిలీ సీక్రెట్ బిజినెస్ బయటపడిపోతుందని నరేష్ పిఎ హెచ్చరించే సన్నివేశంతో టైటిల్ టీజర్ ప్రారంభమవుతుంది. సుహాస్ స్టైలిష్ ఎంట్రీ ఆకట్టుకుంది. సుహాస్, శివానీ నగరం మధ్య సీక్రెట్ ఫ్యామిలీ బిజినెస్ పై జరిగే ఓఆర్గ్యుమెంట్ హిలేరియస్‌గా వుంది. డైరెక్టర్ గోపీ అచ్చర టీజర్‌ని స్మార్ట్‌గా కట్ చేశారు. మిస్టరీ బయటపెట్టకుండా, సిట్యుయేషన్స్, క్యారెక్టర్స్ తోనే లాఫ్స్ జనరేట్ చేశారు.సుహాస్ స్లీక్ లుక్‌లో కామెడీ టైమింగ్‌తో అదరగొట్టాడు. హీరోయిన్‌గా శివాని నాగరం గ్లామరస్‌గా కనిపించింది. సుహాస్ ఫాదర్‌గా నటించిన సీనియర్ నరేశ్ తన నేచురల్ కామెడీతోఆకట్టుకున్నాడు. సుదర్శన్ కూడా తన కామెడీతో ఎంటర్టైన్మెంట్ డబుల్ చేశాడు.మాహిరెడ్డి పండుగుల సినిమాటోగ్రఫీ సినిమాకి కలర్, ఎనర్జీ ఇచ్చింది. వివేక్‌సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తోఎంటర్టైన్మెంట్‌ను రెట్టింపు చేశాడు. ఎడిటింగ్ విప్లవ్ నైషదం, ఆర్ట్ డైరెక్షన్ ఏ.రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రమణా రెడ్డి. మొత్తానికి ఎంగేజింగ్ టీజర్ 'హే భగవాన్!' ఫుల్ ఎంటర్టైన్మెంట్ ప్యాకేజీ అవుతుందనే హైప్ క్రియేట్ చేసింది.టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుహాస్ మాట్లాడుతూ, హే భగవాన్ షూటింగు మంచి ఫ్లోలో స్టార్ట్ అయింది. ఈ సినిమాలో సుదర్శన్ నా ఫ్రెండ్ క్యారెక్టర్ చేశాడు. మా ఇద్దరి కాంబినేషన్ చాలా అద్భుతంగా వచ్చింది. తనకి ఈ సినిమాతో చాలా మంచి పేరు వస్తుందని నమ్మకం ఉంది. శివానితో వర్క్ చేయడం రెండోసారి. సినిమాలో మరింత



మంచి పేరు వస్తుంది. ప్రొడ్యూసర్ నరేంద్రకి థాంక్యూ. .కథ చెప్పిన వెంటనే పట్టాలెక్కించారు. ఆయన ప్రొడక్షన్లో మరో సినిమా చేస్తున్నాను. త్వరలోనే అది అనౌన్స్ అవుతుంది. ఈ సినిమాకి సపోర్ట్‌గా నిలిచిన వంశీకిధన్యవాదములు.ఆయన చెప్పినట్టు కచ్చితంగా ఈ సినిమా చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది. కచ్చితంగా మంచి హిట్ కొడతాం. నా ఫేవరెట్ నరేష్‌తో పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాని యాక్సెప్ట్ చేసినందుకు నరేష్‌కి థాంక్యూ సో మచ్. హీరోయిన్ శివాని మాట్లాడుతూసుహాస్‌తో నాకు ఇది సెకండ్ ఫిల్మ్. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. సుహాస్ చాలా న్యూ లుక్ లో కనిపిస్తున్నారు. నరేష్‌తో వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది.. డాక్టర్ నరేష్ వి కె మాట్లాడుతూ,. నేను చాలా బిజీగా ఉన్నప్పుడు సామజవరగమన సినిమా వచ్చింది. డేట్స్ అడ్జస్ట్ కావేమో అనుకున్నాను. కానీ రెండు నెలల ఆగి ఆ సినిమా చేయడం జరిగింది. అ సినిమా నాకు నా కెరీర్లో మర్చిపోలేని సినిమా అయింది. హే భగవాన్ కూడా అలాంటి సినిమా అవుతుంది. నాకోసం డేట్స్‌ని అడ్జస్ట్ చేశారు. ఈ సినిమా చేయకపోతే నిజంగా ఒక అద్భుతమైన సినిమా, క్యారెక్టర్‌ని మిస్ అయ్యేవాడిని.హే భగవాన్ ఈ టైటిల్ ఎందుకు పెట్టామో మీరు సినిమా చూసి తెలుసుకోవాలి. డైరెక్టర్ గోపికి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంటుంది. నిర్మాత నరేందర్ రెడ్డికి అద్భుతమైన విజయాలు రావాలని కోరుకుంటున్నాను. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాల్లో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. హే భగవాన్ మాస్ ఫ్యామిలీ వంశీ నందిపాటి మాట్లాడుతూ,ఈ సినిమా నిర్మాతలకు అభినందనలు. వారి ప్రొడక్షన్ హౌస్ మరింత గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. సుహాస్ జర్నీ చాలా ఇన్స్పిరేషనల్‌గా ఉంటుంది. తను ఇప్పుడు వరకు చాలా అద్భుతమైన సినిమాలు చేశారు. ఇకపై కూడా సుహాస్ 2.0 చూస్తారు. దానికి పునాది హే భగవాన్ అవుతుంది. నరేష్ అప్పటికి ఇప్పటికీ ఒకే ఎనర్జీతో ఉన్నారు. ఈ సినిమాల్లో కూడా అద్భుతంగా పెర్ఫాం చేశారు. చాలా మంచి టీంతో వస్తున్న సినిమా ఇది. తప్పకుండా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను.తారాగణం: సుహాస్, శివాని నగరం, నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ తదితరులు.



## నిధిఅగర్వాల్ స్పెషల్ పోస్టర్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో కలిసి హైబడ్జెట్ స్పెక్టికల్ హరి హర వీర మల్లులో నటించిన నటి నిధి అగర్వాల్, ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'రాజా సాబ్‌లో కీలక పాత్రలో కనిపించనున్నారు. వరుస ఎక్సయిటింగ్ ప్రాజెక్టులతో తన అభిమానులను అలరుస్తున్న నిధి అగర్వాల్ ఇప్పుడు ఓ గ్రిప్పింగ్ హారర్ థ్రిల్లర్‌కి సైన్ చేశారు. నిధి అగర్వాల్ లీడ్ రోల్ లో చేస్తున్న ఈ సినిమాని తన పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ కింద శ్రీపుప్పాల అప్పల రాజు (ఎ.ఆర్.) నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్1. ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో దర్శకుడిగా నిఖిల్ కార్తిక్.ఎన్ అరంగేట్రం చేస్తున్నారు. నిధి స్పెషల్ డేను సెలబ్రేట్ చేస్తూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ ద్వారా నిధికి విషెస్ చెప్తూ, రాబోయే సినిమా హారర్ థ్రిల్ ని ముందుగానే టోన్ సెట్ చేశారు. ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది.

## అమర్ దీప్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న'సుమతీ శతకం'నుంచి కృష్ణాష్టమి సందర్భంగా అమర్ దీప్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల..విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న'సుమతీ శతకం'నుంచి కృష్ణాష్టమి సందర్భంగా అమర్ దీప్‌ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల.విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై అమర్ దీప్, సైలీ హీరో హీరోయిన్లుగా కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న చిత్రం సుమతీ శతకం ఈ సినిమాకు ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఈ మూవీ నుంచి హీరోయిన్ సైలీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. కృష్ణాష్టమి సందర్భంగా నేడు (ఆగస్ట్ 16) హీరో పాత్రని పరిచయం చేశారు. అమర్ దీప్ ఇందులో ఓ మిడిల్ క్లాస్ కుర్రాడిలా కనిపించబోతున్నారు. ఇక ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చూస్తుంటే కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని అర్థం అవుతోంది. అమర్ దీప్ మెడలో కూరగాయలతో అల్లిన దండలు, ఆ బ్యాక్ గ్రౌండ్ వాతావరణం, ఆయన క్యాస్టూమ్స్ ఇలా అన్నీ కూడా ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అని చెప్పకనే చెప్పేస్తున్నాయి.ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. త్వరలోనే టీజర్, ట్రైలర్‌ను కూడా ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి విడుదల తేదీని ప్రకటించాలని మేకర్లు భావిస్తున్నారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా యూనిట్ అహర్నిశలు కష్టపడుతోంది.ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్, డైలాగ్స్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్,ఆర్ట్ డైరెక్టర్‌గా విశ్వ ప్రసాద్, కెమెరామెన్‌గా హాలేష్ పని చేస్తున్నారు.



## రాజమౌళి లాంచ్ చేసిన రావుబహదూర్

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి లాంచ్ చేసిన జి ఎ బి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రెజెంట్స్, సత్య దేవ్, వెంకటేష్ మహా, ఎ+ఎస్ మూవీస్,శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రావు బహదూర్' నాట్ ఈవెన్ ఎ టీజర్ సూపర్‌స్టార్‌మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్

జిఎంబి ఎంటర్‌టైన్ మెంట్ ఫిల్మ్ మేకర్ వెంకటేష్ మహా కొత్త చిత్రంరావు బహదూర్‌ను గర్వంగా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో వెర్సటైల్ హీరో సత్య దేవ్ ప్రధాన పాత్రలో నటించారు.కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వరఉగ్రరూపస్య చిత్రాలతో విమర్శకుల ప్రశంసలు పొందిన వెంకటేష్ మహా ఇప్పుడు తెలుగుసినిమా బౌండరీలు దాటే ఒక ఎక్సయిటింగ్ సైకాలజిక్ డ్రామాలోకి అడుగు పెడుతున్నారు. పరిశ్రమలో నిఅత్యంత విజయ వంతమైన రెండు బ్యానర్‌లు ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న రావు బహదూర్ ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తోంది. టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈరోజు దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి 'నాట్ ఈవెన్ ఎ టీజర్' లాంచ్ చేశారు. జమీందారీ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఓ పాత కోటలో ఒంటరిగా జీవిస్తున్న హీరోని పరిచయం చేస్తారు. తనకి అనుమానం అనే భూతం పట్టుకుందని నమ్ముతాడు. ఆ అనుమాన భూతమే తన జీవితాన్ని మార్చేస్తుంది. నిజం, భ్రమ మధ్య గీతే కనిపించకుండా చేస్తుంది. అతని గతంలో ఒక రహస్యమైన ప్రేమకథ కూడా ఉంటుంది. ఆ ప్రేమకథలోనూ లోతైన భావోద్వేగాలు, సైకాలజికల్ లేయర్స్ దాగి ఉంటాయి.మరోవైపు పోలీస్ ఇన్వెస్టిగేషన్ లైన్ కూడా నడుస్తుంది. కానీ వాళ్ల ప్రశ్నలతో క్లారిటీ రాకుండా, మిస్టరీ మరింత పెరుగుతుంది. ఇవన్నీ కేవలం స్టార్ట్ మాత్రమే, ఇక్కడి నుంచి ఇంకా టెర్రిఫిక్ ట్విస్ట్ మొదలౌతుంది. . తన ప్రత్యేకమైన నేరేషన్‌తో వెంకటేశ్ మహా మరోసారి తన స్టోరీటెల్లింగ్‌కి స్పెషల్ మార్క్ వేశారు. డ్రామా, సైకాలజికల్ థ్రిల్, డార్క్ హ్యూమర్ థ్రిల్ చేశాయి. హీరో సత్యదేవ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. యవ్వనం నుంచి వృద్ధాప్యం వరకు వేర్వేరు లుక్స్‌లో, వేర్వేరు భావాలతో పాత్రను అద్భుతంగా పోషించాడు. అతని నటనలోని డెప్త్, న్యూయాన్స్ కట్టిపడేశాయి. అతనితో పాటు వికాస్ ముప్పాల, దీపా థామస్, ఆనంద్ భారతి లాంటి ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేశారు. సినిమాటోగ్రాఫర్ కార్తిక్ పర్మార్ విజువల్స్ ట్రీట్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ స్మరన్ సాయి బ్యాక్‌డ్రాప్‌ని ఎలివేట్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ రోహన్ సింగ్ సెట్‌లతో రియలిస్టిక్ ఫీల్ ఇచ్చాడు. మొత్తంగా గ్రాండ్ సినిమాటిక్ విజన్ కనపడుతుంది.నాట్ ఈవెన్ ఎ టీజర్"తో క్యూరియాసిటీ రెట్టింపైంది. రావు బహదూర్ తెలుగుతో పాటు ఇతర భాషల సబ్టైటిల్స్‌తో 2026 సమ్మర్‌లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతుంది. తారాగణం: సత్య దేవ్, వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్,ఆనంద్ భారతి, ప్రణయ్‌వాక, మాస్టర్ కిరణ్,సాంకేతికసిబ్బంది: రచన, దర్శకత్వం, ఎడిటర్: వెంకటేష్ మహాసమర్పణ: మహేష్‌బాబు,నమ్రత శిరోద్కర్ జీఎమ్‌బి ఎంటర్‌టైన్‌మెంట్ ,నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి ,శరత్ చంద్ర ప్రొడక్షన్ బ్యానర్స్: ఎ+ఎస్‌మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్.



## 'సుందరకాండ'లో స్ట్రాంగ్ క్యారెక్టర్‌చేశా

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వమూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మల పూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్ పి పి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్‌కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**రీఎంట్రీలో కూడా హీరోయిన్‌గా వస్తున్నారు. ఎలా ఫీలవుతున్నారు?**

చాలా హ్యాపీగా ఉంది. ఏ యాక్టర్ కైన మంచి క్యారెక్టర్ చేయాలని ఉంటుంది. ఏదైనా క్యారెక్టర్ స్ట్రాంగ్‌గా ఉండాలి. ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నాను. అన్నిచోట్ల నుంచి చాలా మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఇది చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా కొత్త పాయింట్ తో వస్తున్న ప్రాజెక్టు. ఒక ఆడియన్‌గా ఈ సినిమా నాకు చాలా నచ్చింది. అవుట్ పుట్ చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఫ్రెష్ కంటెంట్. అందరూ థియేటర్ కి వెళ్లి చాలా ఎంజాయ్ చేయొచ్చు.

**మీరు సినిమాలకి బ్రేక్ ఇవ్వడానికి కారణం ఏమిటి?**

నేను హీరోయిన్‌గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకున్నాను. పెళ్లి ఇంట్లో ముందుగానే ప్లాన్ చేశారు. తర్వాత అమ్మాయి పుట్టింది. అలా సినిమాలకి ఒక బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత టీవీలోకొన్నిప్రోగ్రామ్స్ చేశాను.ఇన్నిసంవత్సరాలగ్యాప్‌తర్వాత స్క్రీన్ మీదచూసుకోవడంచాలా ఎక్సైటింగ్‌గా ఉంది.లాస్ట్ ఇయర్ ఈశ్వర్ సినిమా రీరిలీజ్ అయింది. అదికూడా చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఇప్పుడుమా అమ్మాయి ఎద్దదయింది. మరిన్నిసినిమాలు చేయడానికి అవకాశం దొరికింది. సుందర కాండలో మీ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపించింది? డైరెక్టర్ ఈ కథ చెప్పగానే షాక్ అయ్యాను. చాలా కొత్త స్క్రిప్ట్. కొంచెం సమయం కావాలని అడిగాను. కానీడైరెక్టర్‌అంత టైం ఇవ్వలేదు. ఆయన చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. చెప్పినట్టే అద్భుతంగా తీశారు. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి ఎంటర్టైనర్ ఇది.

## మ్యూజికల్ లవ్ స్టోరీ



'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' చాలా మంచి మ్యూజికల్ లవ్ స్టోరీ. కథ, మ్యూజిక్, విజువల్స్ ఆడియన్స్‌కి గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తాయి: నిర్మాత ఉమా దేవి కోట డైరెక్టర్ విపిన్ యంగ్ హీరోనరేష్‌అగస్త్య, దర్శకుడువిపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పైఉమాదేవి కోటనిర్మించిన మ్యూజికల రొమాంటి క్డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా తూన్ కథా నాయిక. ఇప్పటికే రిలీజ్ అయినరెండు టీజర్లు,సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 22న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత ఉమా దేవి కోట, డైరెక్టర్ విపిన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మా డైరెక్టర్ తెలుగు ప్రియుడు, కవి.ఈ ప్రేమ కథలో కొత్తదనం ఏమిటి?**

ఒక మనిషి మరో మనిషి చూసినప్పుడు ఎలా ఇన్స్పైర్ అవుతారు .ప్రేమ ఎలా పుడుతుంది అనేది ఈ కథలో మీరు చూస్తారు. ప్రేమ ఇన్స్పైర్ తో పాటు కొన్నిసార్లు ఇన్ఫ్లుయెన్స్ కూడా చేస్తుంది. ఆ ఆ కోణం కూడా ఈ కథలో ఉంటుంది.

**రాధిక క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

-ఇందులో రాధిక హీరో గ్రాండ్ మదర్‌గా కనిపిస్తారు. ఆవిడ చాలా మంచి సింగర్. కానీ కొన్ని కారణాల వల్ల పాడడం మానేసి మామూలు ఫ్యామిలీ లైఫ్ గడుపుతారు.

**అలా గడిపినప్పుడు ఆవిడ ఎంత ఫీలై ఉంటారు?**

ఆ క్యారెక్టర్‌లో చాలా అద్భుతంగా చూపించడం జరిగింది. రాధిక స్క్రీన్ ప్రజెన్స్ చాలా అద్భుతంగా ఉంటుంది ఒక డివైన్ ఫీలింగ్ వస్తుంది. హీరో క్యారెక్టర్ ని ఇన్స్పైర్ చేసే క్యారెక్టర్ అది. ఈ సినిమా రోలింగ్ వరకు కూడా చూడాలని కోరుకుంటున్నాను. రోలింగ్ టైటిల్ వచ్చే సీన్ అందరికీ నచ్చుతుంది.


**ఇది మ్యూజికల్ స్టోరీనా?**

-ఇందులో హీరోది మ్యూజికల్‌గా ప్రూవ్ చేసుకోవాలనుకునే క్యారెక్టర్. ఈ సినిమా కోసం ట్రావెన్ కోర్ ప్రిన్స్‌ని నటింప చేయడం జరిగింది. ఆయన శాస్త్రీయ సంగీతం కోసం చేసిన సేవ మనం ఊహించలేము. అలాంటి ఒక క్యారెక్టర్‌ని పరిచయం చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **భవిష్యత్తులో ఇంకా ఎలాంటి సినిమాలు నిర్మించాలనుకుంటున్నారు?**


నాకురియలిస్టిక్‌డ్రావఉండేసినిమాలుఅంటేఇష్టం. భవిష్యత్తులో కూడా రియల్ ఎమోషన్స్ ఉండే సినిమాలు తీయాలని వుంది . థాంక్ యూ.

## సోనీ పిక్చర్స్ఎంటర్‌టైన్‌మెంట్ "డీమన్ స్లేయర్ : విడుదల

క్రంచిరోల్, సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క మొదటి చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో 2025 సెప్టెంబర్ 12న విడుదల అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా యానిమేకు ఒక బెంచ్ మార్క్ అయిన క్రంచిరోల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా – ఇన్ఫినిటీ క్యాసిల్" తమిళ, తెలుగు ట్రైలర్లను రిలీజ్ చేసింది. ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క ఫస్ట్ పార్ట్ ని భారతదేశంలో 2025 సెప్టెంబర్ 12న ప్రత్యేకంగా థియేటర్లలో మాత్రమే విడుదల అవుతుంది. ఇందులో, ఇంకా ప్రీమియం లార్జ్ ఫార్మాట్‌లలో కూడా రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా జపనీస్‌లో ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో డబ్బింగ్ చేశారు.కథ విషయానికి వస్తే: టాంజిరో కామాడో అనే పిల్లోడి ఫ్యామిలీని ఒక రాక్షసుడు చంపేస్తాడు. అతని చెల్లెలు నెజుకో రాక్షసిగా మారుతుంది. ఆమెను మళ్లీ మాములు మనిషిలా తిరిగి మార్చాలనే సంకల్పంతో టాంజిరో డీమన్ స్లేయర్ కార్ప్స్ చేరతాడు.ఈ సిరీస్, మనుషులు, రాక్షసుల మధ్య జరిగే విషాదగాథ, కత్తి యుద్ధాలు, ఆకట్టుకునే కారక్టర్స్, కామెడీ సీన్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ సినిమా మొత్తం త్రీ పార్ట్‌లో రానుంది: ఈ త్రీ పార్ట్ సినిమాటిక్ మూవీ, అత్యంత ప్రజాదరణ పొందిన అవార్డు గెలుచుకున్న షోనెన్ యానిమే సిరీస్ యొక్క లాస్ట్ ఆర్క్ గా నిలుస్తుంది. ఈ చిత్రాన్ని జపాన్ కొన్ని ఆసియా దేశాల్లో తప్ప, ప్రపంచవ్యాప్తంగా క్రంచిరోల్ సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ వాళ్ళు రిలీజ్ చేయనున్నారు.



## పరదా నా కెరీర్ లో బెస్ట్ ఫిల్మ్




సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాగ్ మయూర్ ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ దొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా'ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ ప్రవీణ్ చాలా ప్యాషన్‌తో ఈ సినిమా తీశారు. ఆయన ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తారు. నిర్మాతలు విజయ్ శ్రీధర్ ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ సినిమాని బలంగా నమ్మి ఎక్కడ రాజీ పడకుండా చాలా అద్భుతంగా నిర్మించారు. చిరంజీవి బర్త్ డే ఆగస్టు 22 నఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. దర్శనకి తెలుగు ఇండస్ట్రీకి వెల్కమ్ చెప్తున్నాను. దర్శన ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. ఒక తెలుగు అమ్మాయిలాగే డైలాగ్స్ అన్నీ నేర్చుకుంది. సంగీత ఈ సినిమాకి మరో బిగ్ పిల్లర్. అందరూ రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన నటీనటులకు టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నా కెరీర్ లోనే బెస్ట్ ఫిలిం పరదా. ఆగస్టు 22 మీరు కూడా అదే చెప్తారని నమ్మకం నాకుంది. మీరు సినిమా చూడండి. నచ్చితే ఫ్రెండ్స్‌కి సజెస్ట్ చేయండి. రివ్యూస్ చూసే థియేటర్స్‌కి వెళ్ళండి. మీకు తప్పకుండా సినిమా నచ్చుతుంది. అందరికీ థాంక్యూ. దర్శన రాజేంద్రన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పరదా చాలా స్పెషల్ ఫిలిం. ఆగస్టు 22న తప్పకుండా ఈ సినిమా చూడండి. ఒక మ్యాజిక్ ని ఎక్స్పీరియన్స్ చేస్తారు. అనుపమ స్క్రీన్ పై గ్రేట్ మ్యాజిక్ చేస్తుంది. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. మీకు చాలా గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ, పరదా చాలా మంచి ఫిలిం. తెలుగులో విమెన్ సెంట్రిక్ ఫిలిమ్స్ చాలా తక్కువగా వస్తాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇలాంటి మరెన్నో సినిమాలు వస్తాయి. అనుపమ కూడా పెద్ద స్టార్. మీరందరూ కూడా ఫ్యామిలీతో కలిసి వెళ్లి ఈ సినిమా చూడండి. అనుపమ సంగీత దర్శన ఇలా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఈ సినిమా తీయడం జరిగింది. ఈ సినిమా డబ్బులు వస్తే మిగతా ప్రొడ్యూసర్స్‌కి ఒక మంచి హోప్‌ని ఇస్తుందని భావిస్తున్నాను. పరదా సినిమా మలయాళం లో బ్లాక్ బస్టర్ అవ్వాలి. మన తెలుగు సినిమా మలయాళం లో బ్లాక్ బస్టర్ అవ్వాలి. అది నా కోరిక.

19-8Pg5 9th_19-8Pg5.qxd 8/19/2025 12:26 AM Page 1




# పార్లమెంటులో బిసి బిల్లు పెట్టండి

## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం

### ఢిల్లీలో భారీ ప్రదర్శన జరిపిన జాతీయ బిసి సంక్షేమ సంఘం

### మోడీ నాయకత్వంలోనే రిజర్వేషన్లు సాధిస్తాం: ఎంపి ఆర్ కృష్ణయ్య



**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు. ఈ మహాప్రదర్శనలో పార్లమెంట్ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్, జిల్లపల్లి అంజి,పగిళ్ల సతీష్ తదితర బిసి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్లమెంట్‌కు రావడంతో జంతర్ మంతర్ దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ఎంపి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 'కేంద్రంలోని ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. కుల గణన తర్వాత బిసిలకు చట్టసభలలో 50 రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లుపెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు. బిసిలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారని, ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు.

అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22శాతం నుంచి 50 శాతంకు పెంచాలి.

ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బిసిల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బిసిల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎసీ,ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బిసి యాక్ట్ తీసుకురావాలని కోరారు. జడ్జీల నియామకాలలో ఎస్సీ,ఎస్టీ బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బిసిలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంధ్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బిసిసబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన రాధాకృష్ణన్

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

## రేపు నామినేషన్ వేసే అవకాశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్రమోడీని సోమవారం కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. రాధాకృష్ణన్‌తో భేటీ తర్వాత ప్రధాని మోడీ ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. 'రాధాకృష్ణన్‌ను కలుసుకున్నాను. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజాసేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను' అని ఆ ట్వీట్‌లో మోడీ పేర్కొన్నారు. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఈ నెల 20న రాధాకృష్ణన్ నామినేషన్‌వేసే అవకాశం ఉంది. మంగళవారం జరిగే ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో ఆయనను సన్మానించనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఆదివారం జరిగిన పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం తర్వాత రాధాకృష్ణ పేరును సమావేశంలో ఎంపిక చేసినట్లు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ప్రకటించారు. ఏకగ్రీవంగా యానకు విపక్షాలు మద్దతు తెలపాలని కోరారు. గత వారంరోజులుగా విపక్ష నేతలతో బిజెపి నేతలు మాట్లాడుతున్నారని, తిరిగి వారిని కలుస్తారని చెప్పారు. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుంది. ఈ నెల 21వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది.

## ఇండియా కూటమి అభ్యర్థిగా డిఎంకె నేత, ఎంపి తిరుచ్చి శివ!

### ఉపరాష్ట్రపతి ఎన్నిక

**చెన్నై, ఆగస్టు 18:** వచ్చే నెల 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డిఎ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్లు కూటమికి నేతృత్వం వహిస్తున్న బిజెపి వెల్లడించింది. అయితే విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ విపక్ష కూటమిపార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా డిఎంకె పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపి తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డిఎంకె కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపి తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలుతెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్‌డియే ప్రకటించడంతో అదే తమిళనాడు నుంచి డిఎంకె అభ్యర్థిని దించడం ద్వారా బిజెపి వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అలాస్కా భేటీకి ఆ సూట్‌కేస్ తీసుకెళ్లిన బాడీగార్డులు!

**వాషింగ్టన్, ఆగస్టు 18:** తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటకు చిక్కకుండా ప్రపంచ నేతలు జాగ్రత్తలు పాటిస్తుంటారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై చర్చించేందుకు ఇటీవల అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇలాంటి జాగ్రత్తే తీసుకున్నారట. పుతిన్ మలవ్యర్థాలను తీసుకెల్లడానికి ప్రత్యేకంగా ఓసూట్‌కేసును ఆయన బాడీగార్డులు మోసుకెళ్లారట. ఆ పూప్ సూట్‌కేసులో వాటిని సేకరిస్తారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పుతిన్ ఎప్పుడు విదేశాల్లో పర్యటించినా ఇలావాటినిసేకరించి స్వదేశానికితీసుకెళతారని గతంలోనూవార్తలు వచ్చాయి.

**ఎందుకు సేకరిస్తారు?**

పుతిన్ విదేశాల్లో పర్యటించినప్పుడు ఆయన రక్షణ బాధ్యత ఫెడరల్ ప్రొటెక్షన్ సర్వీస్ నిర్వహిస్తుంది. పుతిన్‌తోపాటు ఇతర ప్రభుత్వ అధికారుల సంరక్షణనూ ఈ ఎఫ్‌పిఎస్ చూసుకుంటుంది. పుతిన్ కాలకృత్యాలకు వెళ్లిన ప్రతిసారి ఓ ఎఫ్ఎస్ఒ ఏజెంట్ (ఫెడరల్ గార్డ్ సర్వీస్) వ్యర్థాలను సేకరించి ఓ ప్రత్యేకమైన ప్యాకెట్‌లో భద్రపరుస్తారు. తర్వాత వాటిని ఓ సూట్‌కేసులో ఉంచి రష్యాకు తీసుకెళ్తారు. గతంలో ఫ్రాన్స్ పర్యటనలో పుతిన్ బాత్‌రూమ్‌కు వెళ్లినప్పుడు ఆయన వెంట ఆరుగురు బాడీగార్డులు తోడుగా ఉన్నారు. అందులో ఒక వ్యక్తి చిన్న సూట్‌కేసును తీసుకొని బాత్‌రూమ్ నుంచి బయటకు వచ్చినట్లు ఉన్న విడియో గతంలో వైరల్‌అయింది. వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్య రహస్యాలు విదేశీ గూఢచారులకు చిక్కకుండా ఉండేందుకు క్రెమ్లిన్ ఇటువంటి జాగ్రత్తలు తీసుకుంటుందని పలు కథనాలు వెల్లడించాయి.

## కాశ్మీర్‌లో భద్రతా బలగాలకు సవాల్ విసురుతున్న బెడ్‌రూం జిహాదీలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడుతున్న భద్రతా బలగాలకు కొన్నిరోజులుగా కొత్తసమస్య వచ్చి పడింది. ఫలానా ప్రాంతంలో రెండు వర్గాల మధ్య గొడవలు తలెత్తాయని, ఈ గొడవల్లో కొందరు చనిపోయారని, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారని, గొడవలను అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారని సోషల్ మీడియాలో వస్తున్న వరుస కథనాలు కాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సోషల్ మీడియాలోవస్తున్న ఈ కథనాలను పాక్‌ప్రేరితఉగ్రవాదులకు సానుభూతి పరులుగా వుంటున్న కొందరు యువకులు తమ ఇంట్లో కూర్చుని వ్యాపింప చేస్తున్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ క్రమంలోనే వీటికి బెడ్‌రూం జిహాదీలుగా పేరు ఏర్పడింది. కాశ్మీర్ అంతటా ఈతరహా కార్యక్రమం పెరిగే అవకాశాలున్నాయని గుర్తించిన నిఘావర్గాలు పోలీసులను అప్రమత్తం చేశాయి. ఇందుకోసం ఉగ్రవాద సానుభూతిపరులు నకిలీ ఖాతాలను తెరిచి వాటి ద్వారా తప్పుడు కథనాలను వ్యాపింప చేస్తున్నట్లు నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి. ఉగ్రవాదులకు సానుభూతి పరులుగా వున్న యువకులకు పాక్‌లోని ఉగ్రవాద సంస్థల నుంచి నిధులు అందుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి, దాదాపు రెండు నెలలుగా కాశ్మీర్‌లో కొనసాగుతున్న బెడ్‌రూం జిహాదీ ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని భద్రతా బలగాలకు కేంద్ర హోంశాఖ ఆదేశించింది. వేల సంఖ్యలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలను వెంటనే నియంత్రించాలని భద్రతా బలగాలకు కేంద్ర హోం శాఖ ఆదేశించింది. వీరికి పాక్‌లోని హ్యాండర్లకు సంబంధం వుందని కేంద్ర హోం శాఖకు ఆధారాలు లభించాయి. కంప్యూటర్లు స్మార్ట్ ఫోన్ల సహాయంతో జిహాదీలు ఎక్కడపడితే అక్కడి నుంచి సోషల్ మీడియాలో పోలీసులను టార్గెట్‌చేస్తూ ఆయా ప్రాంతాలలలో అల్లర్లు చెలరేగాయని, అశాంతి నెలకొందని తప్పుడు కథనాలను ప్రసారం చేస్తున్నారు.

# యుద్ధం ముగింపు నమ్మేటట్లు ఉండాలి

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, ఆగస్టు 18:** రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ప్రపంచం నమ్మేలా ముగించాలి అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడితో శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన సోమవారం సాయంత్రం వాషింగ్టన్ డిసికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్, ఐరోపా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'యుద్ధం ముగియాలనే బలమైన మా ఆకాంక్షను తెలియజేశాం. ఉక్రెయిన్‌ను రక్షించుకొంటానన్న నమ్మకం నాకుఉంది. అదే సమయంలో మా భద్రతకు హామీ కూడా పొందుతాననేభావిస్తున్నాను. రష్యా ప్రారంభించిన యుద్ధాన్ని అదే ఆపేయాలి' అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. గతంలో అంతగా ప్రయోజనం లేని సెక్యూరిటీ గ్యారెంటీ కాకుండా.. ఈసారి భద్రతకు బలమైన హామీ ఇవ్వాలని జెలెన్‌స్కీ కోరారు. ఉక్రెయిన్‌వాసులు వారి భూమి, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారన్నారు. అమెరికా, ఐరోపా నుంచి వచ్చే ఒత్తిడితో రష్యా శాంతి ఒప్పందం వైపు మళ్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**వాటిని మర్చిపోవాల్సిందే.. : ట్రంప్**

అంతకుముందే ట్రంప్ జెలెన్‌స్కీకి పూర్తిగా భిన్నమైన ప్రకటనచేశారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌లో పోస్టుచేశారు. 'ఉక్రెయిన్ అధినేత జెలన్‌స్కీ తక్షణమే యుద్ధం విరమించవచ్చు లేదా కావాలనుకుంటే కొనసాగించవచ్చు. కానీ, ఒబామా ఇచ్చేసిన క్రిమియాను మాత్రం తిరిగి పొందలేరు. మరో విషయం ఉక్రెయిన్ నాటో సభ్యత్వం పొందలేదు. కొన్నివిషయాలను మార్చలేము' అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. జెలెన్‌స్కీ-ట్రంప్ మధ్య గతంలో వివాదం జరిగిన నేపథ్యంలో ఈసారి భేటీకి పెద్దఎత్తున ఐరోపా, నాటో నేతలు తరలివచ్చారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, ఇటలీప్రధాని మెలోని, ఫిన్లాండ్ ప్రధాని అలెగ్జాండర్‌స్టబ్, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్, నాటోచీఫ్ మార్క్ రుట్టె పాల్గొననున్నారు.

**మాకూ సెక్యూరిటీ గ్యారెంటీ కావాలి: రష్యా**

భవిష్యత్తులో జరగబోయే శాంతి ఒప్పందంలో తమకు కూడా సెక్యూరిటీ గ్యారెంటీ కావాలని రష్యా పేర్కొంది. ఈ మేరకు రష్యా ప్రతినిధి మిఖాయిల్ ఉల్యానోవ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'చాలా ఐరోపా దేశాలు భవిష్యత్తు శాంతి ఒప్పందంలో ఉక్రెయిన్ శాంతికి హామీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. దీనికి రష్యా అంగీకరిస్తుంది. కానీ, అదే రక్షణ హామీ మా దేశానికి కూడా అవసరమే' అని పేర్కొన్నారు.

# కొనుగోలుదార్లను వెతుక్కుంటూ రష్యా సహజవాయువు నౌకలు



## అమెరికా ఆంక్షల నేపథ్యం

**మాస్కో, ఆగస్టు 18:** అమెరికా ఆంక్షలకు గురైన రష్యాలోని ఓ సహజవాయువు కేంద్రం నుంచి రెండు ట్యాంకర్లు కొనుగోలుదార్లను వెతుక్కుంటూ ఆసియాకు బయల్దేరాయి. ఓవైపు వాషింగ్టన్‌లో శాంతిచర్చల వేళ.. ఈ ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా చేస్తున్న భారీ నౌకలు ఆసియ వైపు రావడం చర్చనీయాంశంగా మారింది. ది ఐరిస్, వోస్కోడ్ నౌకలు సైబీరియాలోని ఆర్కిటిక్ ఎల్ఎన్‌జి-2 ప్లాంట్ నుంచి ఉత్తర ఆసియాకు బయల్దేరాయి. ఉత్తర సముద్ర మార్గంలో ప్రయాణం మొదలుపెట్టాయని బ్లూమ్‌బెర్గ్‌షిప్ ట్రాకింగ్ డేటా వెల్లడిస్తోంది. వాస్తవానికి ఈ ట్యాంకర్లు కొన్ని నెలలపాటు సముద్రంలో ఖాళీగా ఉన్నాయి.

ఆర్కిటిక్-2 ప్లాంట్‌ను నోవాటెక్ పిజెఎస్‌సి నిర్వహిస్తోంది. 2030 నాటికి రష్యా గ్యాస్ ఎగుమతులను మూడింతలు చేయాలన్న లక్ష్య సాధనకు ఈ కంపెనీ అత్యంత కీలకమైంది. ఐరోపా నుంచి పైప్‌లైన్‌లో గ్యాస్ కొనుగోళ్లు తగ్గాక ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తూ మాస్కో ఈ లక్ష్యాన్ని ఎంచుకుంది. ఆర్కిటిక్-2 ప్లాంట్ గత వేసవిలో దాదాపు ఎనిమిది కార్గోలను ఎగుమతి చేసింది. కానీ, అక్టోబర్ నాటికి మంచు తీవ్రం కావడంతో కొనుగోలుదారులు దొరక్క ఉత్పత్తి నిలిపివేసింది. ఈ ప్లాంట్‌పై బైడెన్ కార్యవర్గం ఆంక్షలు విధించింది. ఆర్కిటిక్-2 ఈ యేడాది జూన్‌లో తిరిగి నౌకల్లో ఎల్ఎన్‌జి నింపడం మొదలుపెట్టింది. ఇప్పటివరకు అక్కడి నుంచి బయల్దేరిన నౌకలు ఏ పోర్టులోనూ ఆగలేదు. ఇక్కడి నుంచి ఆసియాకు బయల్దేరిన నాలుగు నౌకలు కొనుగోలుదారులను వెతుక్కుంటూ ఆసియాకు బయల్దేరాయి. మంచులో ప్రయాణించే మరో డజన్ నౌకలను ఆర్కిటిక్-2 కోసం సిద్ధంగా ఉంచారు. రష్యా నుంచి చమురు, సహజవాయువు అత్యధికంగా కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్, చైనా ముందు వరుసలో ఉన్నాయి. ఇప్పటికే న్యూఢిల్లీపై వాషింగ్టన్ పెనాల్టీలు విధించిన విషయం తెలిసిందే.

# ముంబయి గణేశుడి మండపానికి రూ.474 కోట్ల ఇన్సూరెన్స్!



**ముంబయి, ఆగస్టు 18:** యావత్ భారతదేశం గణపతి నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది. విభిన్న ఆకృతుల్లో కొలువుదీరే వినాయకుల కోసం అంతటా మండపాలను ముస్తాబు చేస్తున్నారు. ప్రతియేటా ఖరీదైన గణేశుడి విగ్రహాలు, భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటయ్యే తాత్కాలిక మండపాలు ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఏదైనా జరిగితే భారీగా నష్టపోకుండా కొన్ని మండపాలకు ఇన్సూరెన్స్ చేస్తారు. ఈ నేపథ్యంలోనే ముంబైలోని ఓ గణేశుడి మండపానికి కూడా ఏకంగా రూ.474.46 కోట్లకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ముంబై శివారులోని మతుంగా ప్రాంతంలో గత ఏడు దశాబ్దాలుగా జిఎస్‌బి సేవామండల్ వినాయక చవితి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నది. ఈసారి 71వ వార్షికోత్సవం జరగనుంది. దేశంలోనే సంపన్న వినాయకుడిగా పేరొందిన ఈ విఘ్నేశ్వరుడి వేడుకలకు ఈ ఏడాది ఏకంగా రూ.474.46 కోట్లతో బీమా చేయించారు. ఇక్కడి విగ్రహాన్ని భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించనుండటమే అందుకు కారణం.

గత ఏడాది సైతం ఈ గణేష్ మండపానికి రూ.400.58 కోట్లతో బీమా చేయించినట్లు నిర్వాహకులు మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు బంగారం, వెండి ధరలు పెరగడంతో బీమా విలువను కూడా పెంచారు. అందులో పూజారులు, నిర్వాహకులు, సహాయకులు, భద్రతా సిబ్బందికి రూ.375 కోట్లతో వ్యక్తిగత ప్రమాద బీమా తీసుకున్నారు. గణపయ్యకు అలంకరించే బంగారం, వెండి ఆభరణాలకు రూ.67 కోట్లతో బీమా చేయించారు. 2023, 2024 సంవత్సరాల్లో గణపయ్య ఆభరణాలకు వరుసగా రూ.38 కోట్లు, రూ.43 కోట్లు బీమా కవరేజ్ తీసుకున్నారు. అంతేగాక అగ్నిప్రమాదం, భూకంపం ముప్పు వంటి వాటికోసం ప్రత్యేకంగా మరో రూ.2 కోట్ల బీమా చేయించారు. అక్కడి ఫర్నీచర్‌కు, కంప్యూటర్‌లు, సిసిటివిలు, స్కానర్‌లు ఇన్సూరెన్స్ పరిధిలో ఉన్నాయి. పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద రూ.30 కోట్లు కేటాయించారు. భక్తుల సౌలభ్యంకోసం క్యూఆర్ కోడ్, డిజిటల్ లైవ్ సేవలను కూడా నిర్వాహకులు అందుబాటులోకి తెచ్చారు. భద్రతా చర్యల్లో భాగంగా ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు.

# సంక్షిప్తంగా..

## నిరుపయోగంగా 13 కోట్ల జనధన్ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** దేశవ్యాప్తంగా 56.04 కోట్ల పిఎం జన్‌ధన్ ఖాతాల్లో దాదాపు 23 శాతం నిరుపయోగంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరీ వెల్లడించారు. ఈ యేడాది జూలై 31 నాటికి 13.04 కోట్ల జన్‌ధన్ ఖాతాలు ఇన్‌ఆపరేటివ్‌లో ఉన్నట్లు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఇటువంటి ఖాతాలు అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో (2.75 కోట్లు) ఉన్నట్లు చెప్పారు. బీహార్ (1.39 కోట్లు), మధ్యప్రదేశ్ (1.07 కోట్లు) రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఆర్బీఐ నిబంధనల ప్రకారం.. ఒక పొదుపు ఖాతాలో వినియోగదారుడి తరపు నుంచి రెండేళ్లకుపైగా ఎలాంటి లావాదేవీలు జరగకపోతే వాటిని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తారు. 'యుపిఐ సేవలు సజావుగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం గత నాలుగు ఆర్థిక సంవత్సరాలల్లో దాదాపు రూ.8,730 కోట్ల ప్రోత్సహకాలు అందించింది' అనిచెప్పారు. 2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు బ్యాంకు ఖాతా సౌకర్యంకల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్‌పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిందని, పెద్ద సంఖ్యలో ఖాతాలకు రీ-కెవైసి చేయాల్సి ఉందని ఇటీవల గవర్నర్ సంజయ్‌మల్హోత్రా వెల్లడించారు. రీ-కెవైసికి ఈయేడాది సెప్టెంబరు 30వరకు గడువు ఉందన్నారు.

## ఢిల్లీలో పలు స్కూళ్లకు బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదరింపులు మరోసారి కలకలం రేపాయి. సోమవారం ఉదయం నగరంలోని పలు విద్యాసంస్థలకు ఇలాంటి బెదరింపులే వచ్చాయి. ద్వారకా ప్రాంతంలోని రెండు పాఠశాలలు, ఓ కళాశాలకు ఉదయం బాంబు బెదరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇ మెయిల్ ద్వారా ఆయా విద్యా సంస్థలకు బెదరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. సోమవారం ఉదయం 7:24 గంటల సమయంలో బాంబు బెదరింపులకు సంబంధించిన సమాచారం తమకు అందినట్లు ఢిల్లీ ఫైర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. సమాచారం అందగానే ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఆయా విద్యాసంస్థల వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలలు, కళాశాల ప్రాంగణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అయితే ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

## ఫుడ్‌పాయిజనింగ్: 100 మంది సినీకార్మికులకు అస్వస్థత

**లేహ్, ఆగస్టు 18:** జమ్మూకశ్మీర్‌లోని లేహ్‌లో కలుషిత ఆహారం తిని 100 మంది సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. ప్రస్తుతం ఆ ఫిల్మ్ యూనిట్ వర్కర్ల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఆదివారం రాత్రివేళ ఎస్ఎన్ఎం ఆస్పత్రికి ఆ పేషెంట్లకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పి, తలనొప్పి, వాంతులు అవుతున్నట్లు ఆ వర్కర్లు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ఆ బృందం లేహ్‌లో ఉన్నది. ఆ కార్మికులు ఎవరూ స్థానికులుకాదు. ఆ లొకేషన్‌లో సుమారు 600 మంది భోజనం చేసినట్లుతెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశంనుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు.

## రైలు ఢీకొని ముగ్గురు మహిళలు మృతి

**డిస్‌పూర్, ఆగస్టు 18:** అస్సాంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఉదయం నడకకు వెళ్లిన ముగ్గురు మహిళలను రైలు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో వారు ప్రాణాలు కోల్పోయారు. అస్సాంలోని బామునిగావ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోకో గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు ఇవాళ ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. ఈ క్రమంలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో పూరి ఎక్స్‌ప్రెస్ రైలు వారిని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బాధిత మహిళలను రూమి దాస్ (55), కొరాబి మాలు (60), ఉత్తర దాస్ (60)గా గుర్తించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేరళలోని పద్మనాభస్వామి ఆలయ కంప్యూటర్లు హ్యాక్

**తిరువనంతపురం, ఆగస్టు 18:** కేరళలోని శ్రీపద్మనాభస్వామి ఆలయం సైబర్ దాడికి గురైంది. ఆలయా నికి చెందిన కంప్యూటర్ వ్యవస్థ, సర్వర్ డేటాబేస్ హ్యాకైంది. ఆలయ నిర్వాహణ అధికారి.. సైబర్ పోలీసులకు ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జూన్ 13న హ్యాకింగ్ జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నది. టెంపుల్ ఆపరేషన్స్‌ను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో కంప్యూటర్లను హ్యాక్ చేసినట్లు పేర్కొన్నారు. కంప్యూటర్లలో స్టోర్‌చేసిన కీలక సమాచారాన్ని ట్యాంపర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతర్గత వివాదాల వల్ల హ్యాకింగ్ ఘటన జరిగి ఉంటుందని ప్రాథమిక విచారణ ద్వారా తెలుస్తోంది.

19-08pg6exHMNWJQEP 10_19-08pg6exHMNWJQEP.qxd 8/19/2025 1:23 AM Page 1



# ప్రధాని మోడీ దృష్టికి బిసి రిజర్వేషన్ల అంశం

## - న్యూఢిల్లీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



జంతర్‌మంతర్ వద్ద బిసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ధర్నా

**చిత్తూరు, ఆగస్టు 18 (ప్రభాతవార్త):** బీసీల రిజర్వేషన్ల అంశంను ప్రధానమంత్రి నరేంద్రమోడి దృష్టికి తీసుకెళ్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు పి.షణ్ముగం ఆధ్వర్యంలో సోమవారం దేశ రాజధాని న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బిజెపి రాజ్యసభ సభ్యులు సత్యనారాయణరావులు హాజరై మద్దతు పలికారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం వున్న బీసీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్రమోడి కట్టుబడి వున్నారని, తప్పకుండా మిగిలిన బీసీ పార్లమెంటు సభ్యులను కలుపుకుని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడిని మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. దక్షిణాది రాష్ట్రాల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా బీసీ జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పోరాటంతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రభుత్వపరంగా బీసీలకు ప్రభుత్వాల పరంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని 40 సంవత్సరాలుగా పోరాడుతున్నామని, మహిళా రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో మంగళవారం జరిగే బీసీ జాతీయ సెమినార్‌ను విజయ వంతం చేయాలని ఆయనే పిలుపు నిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వున్న బీసీ నాయకులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మహిళల్లో నూతనోత్సాహాన్ని తెచ్చిన స్త్రీశక్తి పథకం : మంత్రిగుమ్మడి సంధ్యారాణి



**సచివాలయం,ఆగస్టు 18,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణంహామీ స్త్రీశక్తి పథకం మహిళల్లో నూతనోత్సాహాన్ని ఆహ్లాదాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 2.62కోట్ల మహిళల గౌరవార్థం 79వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన కానుక అన్నారు.ఈ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలు అవుతుందని రోజుకి దాదాపు 25లక్షల మంది మహిళలు ఐదు రకాల ఆర్టీసి బసు ్సల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని ఆమె తెలిపారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50శాతం మంది మహిళలేఉన్నారని వారి అభ్యున్నతిని సక్షేమాన్ని కాంక్షిస్తూ వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్త్రీశక్తి పథకాన్ని రాష్ట్రంలో అమలుచేయడం జరుగుతుందన్నారు. ఏపిఎస్ఆర్టీసి కి ఉన్న మొత్తం బస్సుల్లో దాదాపు 74శాతం అంటే 8,458బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలు,ట్రాన్స్ జండర్లు,బాలికలు రాష్ట్రంలో ఎక్కడినుండి ఎఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని చంద్రన్న ప్రభుత్వం కలి ్పంచిందన్నారు. పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,సిటి ఆర్డినరీ,ఎక్స్‌ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ బసు ్సల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూరా ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలుగుతుందని గ్రామీణ ప్రాంత మహిళలు,బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు,ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు.ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయాణ చార్జీల రూపంలో నెలకు రూ.2నుంచి 3వేల వరకు ఆదా అవుతుందన్నారు.ఈ పథకాన్ని రాష్ట్ ్రంలోని అన్ని పార్టీలు సమరి ్థసు ్తంటే ఒక్క వైసీపీ ప్రతినిధులు మాత్రమే లేనిపోని విమర్శలు చేయడం సరికాదన్నారు.ప్రయాణీకుల భద్రత దృష్ట్యా కొండ ప్రాంతాల్లోని ఘాట ్ రోడ ్లలో మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతించలేదన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాలో భారీ వర్గాల కారణంగా నేడు అంగన్‌వాడీలు అన్నింటికి శెలవును ప్రకటించడం జరిగిందన్నారు.భారీ వర్షాల పరిస్థితులను బట్టి మంగళవారం అంగన్ వాడీలకు శెలవు ఇచ్చేది,లేనిది కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.రానున్న మూడేళ్లలో డోలి రహిత గ్రామాలుగా గిరిజన గ్రామాలను తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. తొలి ఏడాది రూ.7,500కోట్ల బడ్జెట్‌ను గిరిజన సంక్షేమానికి కేటాయించడం జరిగిందని,అందులో ఇప్పటికే రూ.1,300కోట్లను వెచ్చించి దాదాపు 60-70శాతం గ్రామాలకు రోడ్ల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని,రానున మూడేళ్ళలో గిరిజన గ్రామాలు అన్నింటికి రోడ్ల కనెక్టివిటీనీ కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# నేటి నుంచి సీమ మీదుగా తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18,ప్రభాతవార్త** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-సికింద్రాబాద్-తిరుపతిల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07097ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 18న సోమవారం రాత్రి 9.10గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07098ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18,19తేదీల్లో సోమ,మంగళవారాల్లో సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 5.50గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు రేణిగుంట,రాజంపేట, కడప,ఎర్రగుంట్ల,తాడిపత్రి,గుంతకల్లు,ఆదోని,మంత్రాలయం,రాయచూరు,క్రిష్ణా, యాద్గిర్, సూలేహళ్లి(వెస్ట్) ,తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, బేగంపేట్ స్టేషన్లలో నిలుస్తాయి.

# విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో మోసం భక్తుల నుండి భారీగా నగదు వసూలు

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్న సమయంలో తెలంగాణ హైదరాబాద్ వాసులను విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో దళారీలు భారీగా మోసం చేశారు. ఏకంగా 90వేల రూపాయలు నగదు తీసుకుని ఆ తరువాత విఐపి బ్రేక్ దర్శనాలు కల్పించకపోగా ఏకంగా తన చరవాణి(సెల్‌ఫోన్)లో స్పందించలేదు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన హైదరాబాద్ వాసి వై.విశ్వనాథ్ టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఆ ఇద్దరు వనం నటరాజ నరేంద్రకుమార్, కెఎస్ నగరాజశర్మ విఐపి బ్రేక్ దర్శనాల కోసం వై.విశ్వనాథ్ నుండి డబ్బులు తీసుకున్నారు. తను ఈనెల 16వతేదీ బ్రేక్ దర్శనం చేయిస్తానని 90వేలు రూపాయలు నగదు వసూలుచేశారు. తీరా భక్తులు తిరుమలకు చేరుకుని దర్శనాలు విషయంగా ఫోన్‌చేసినా స్పందించలేదు. దీనిపై బాధితుడు తిరుమల విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ఆ ఇద్దరు నిందితులు జంట నగరాల్లో పలువురిని మోసం చేస్తున్నారని, వీరిపై దాదాపు 12 పోలీస్ కేసులు నమోదైనట్లు తెలిపారు. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న దళారులు టిటిడి ఉద్యోగులు కారని, టిటిడికి సంబంధంలేదని పేర్కొంది. భక్తుల నుండి తరచూ దర్శన టిక్కెట్ల బుకింగ్‌పై టిటిడికి ఫిర్యాదులు అందుతున్నాయి. శ్రీవారి దర్శనం, వసతికోసం భక్తులు టిటిడి వెబ్‌సైట్‌ను ఆశ్రయించి బుకింగ్ చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి సేవలకు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"లో బుక్‌చేసుకోవాలని ,టిటిడి సమాచారం కోసం టోల్‌ఫ్రీనంబర్ 155257ను సంప్రదించాలని సూచించింది. దళారులపై అనుమానం వస్తే టిటిడి విజిలెన్స్ అధికారులు 0877-2263828నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించింది.




# విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరిస్తే సిఎంచంద్రబాబును తెలుగు జాతి క్షమించదు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించే యత్నాలు వేగవంతమయ్యాయని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరిగితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తెలుగుజాతి క్షమించదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు కె.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఆంధ్రుల హక్కుగా పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కేంద్రం వేగంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా యాజమాన్యం ఇప్పటికే 3000 మంది కాంట్రాక్టు కార్మికులను నిర్ధాక్షిణ్యంగా తొలగించింది. 1140 మంది పర్మినెంట్ ఉద్యోగులను విఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపింది. ఇప్పుడు మరో 1017 మంది పర్మినెంట్ ఉద్యోగులను పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోందన్నారు. అంతేకాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించిన టిపిపి, ఎస్ఎంఎస్-1, 2, 3, ఎంఎంఎస్ఎం, ఎస్బిఎం, డబ్ల్యూఆర్ఎం-1, 2, 6, మాదారం మైన్స్, రోల్ షాప్ అండ్ రిపేర్ షాప్-1, 2, 8, సిఎంఎస్, ఫౌండ్రీ, ఎస్టిఎం, ఈఎన్ఎండి, బ్లాస్ట్ ఫర్నిస్-1, 2, 3 వంటి ఒకేసారి 32 విభాగాలను ప్రైవేట్ వారికి అప్పచెప్పేందుకు ఉక్కు మేనేజ్‌మెంట్ టెండర్స్ రిలీజ్ చేసింది. సెప్టెంబర్ 10వ తేదిన టెండర్లు ఖరారు చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు యాజమాన్యం సిద్ధమైందన్నారు. దీనిని బట్టి కేంద్రలో నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం రెండు కుమ్మక్కై అంచెలంచెలుగా విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు పావులు వేగంగా కదుపుతున్నాయని గోచరిస్తున్నది. మరోవైపు రాష్ట్రానికి చెందిన ఎంపిలు కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలిసి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి ప్రస్తావించకుండా, అనకాపల్లిలో ఏర్పాటు చేస్తున్న మిట్టల్ స్టీల్‌కు క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలని, అనుమతులివ్వాలని కోరడం సిగ్గుచేటు విషయం అన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాదని, మిట్టల్‌కు సేవ చేసేందుకు ఎంపిలు ఉద్యుక్తులవ్వడం దుర్మార్గమన్నారు. ఎంపిలు ఇదే పద్ధతుల్లో వ్యవహరిస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపకపోతే తెలుగు జాతి క్షమించదన్నారు.

చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కాపాడేందుకు ముందుకు రావాలని, తక్షణమే లఖిలపక్షక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.

# వర్షాకాలం ప్రబలే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రబలే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఏపీ వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.పలు జిల్లాలో ముంపు పరిస్ధితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రమంలో అధికారులకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్చువల్‌గా ఆదేశాలు జారీ చేసారు. రోడ్లుపై గుంతలు .కాల్వల్లో నీటి నిల్వలు భారీ వానలకు ఉండే అవకాశాలు ఉన్నాయి. నిల్వ నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు డయేరియా, జాండీస్, టైఫాయిడ్, మలేరియా డెంగ్యూ, చికున్ గునియా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి జిల్లా ఎపిడెమిక్ టీమ్స్, రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశాల్లో మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. స్థా నిక పరిస్థితులకు అనుగుణంగా మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రత్యేక బృందాలు, అంబులెన్స్ లు సిద్ధంగా ఉంచాలన్నారు. అవసరమైన ఔషధాలు సిద్ధం చేయాలన్నారు. అప్రమత్తంగా సిబ్బంది ఉండటం వలన అప్పటి కప్పుడు ఏర్పడే సమస్యలను ప్రతి ఘటించవచ్చున్నారు.



# ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వంగా కలిసిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఇతర ఎంపీలతో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. అంతకుముందు ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. రాధాకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు జేపీ నడ్డా పిలుపునిచ్చిన నేపథ్యంలో కూటమి ఎంపీలు ఈ సందర్భంగా రాధాకృష్ణతో భేటీ అయ్యారు.

# దుర్గమ్మ ఆలయంలో మెరుగైన సౌకర్యాలపై ఇఒ పరిశీలన

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకందిస్తున్న సౌకర్యాలను ఇఒ వికె శీనా నాయక్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల పరిశుభ్రత లను పరిశీలించారు. భారీ వర్షం దృష్ట్యా తలెత్తే సమస్యలు, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల వ్యవస్థలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. దుర్గమ్మవారిని రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎంఒ సెక్రటరీ వి రాజమౌళి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఒ వికె శీనా నాయక్ అందించారు. పండితులు వేదాశీర్వచనం పలికారు.



దుర్గమ్మ ఆలయంలో మెరుగైన సౌకర్యాలపై ఇఓ పరిశీలన

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**కొడవలూరు (నెల్లూరు), ఆగస్టు 19, ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం తెల్లవారుజామున జరిగిన ఘటనలు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వివరాలు చెన్నై నుండి కావలికి వెళ్లి తిరిగి ప్రయాణంలో తెల్లవారుజామున కొడవలూరు మండలం నాయుడుపాలెం పరిధిలో ఆగి ఉన్న టిప్పర్ను టాటా వ్యాన్ ఢీకొనడంతో మాధవరావు (52) ఎస్.కె హుస్సేన్ (48) చెన్నై మృతి చెందారు. ఈ టాటా వ్యాన్లో ఎనిమిది మంది ప్రయాణికులు ఉండగా ముందు వైపు కూర్చున్న ఇద్దరు వ్యక్తులు మాత్రం మృతి, మరి కొంతమందిలో కొందరికి తీవ్ర గాయాలు మిగిలిన వారు క్షేమంగా ఉన్నారని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతి చెందిన వారిని 108 ద్వారా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం, గాయపడిన వారిని కూడా తరలించడం జరిగిందని సీఐ సురేంద్రబాబు, ఎస్సై కోటిరెడ్డి కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అన్నదాతా సుఖీభవకు 20లోగా అర్జీలు ఇవ్వండి

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాతా సుఖీభవ పథకానికి అర్హత సాధించలేకపోయిన వారు ఈ నెల 20 లోగా అర్జీలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు కోరారు. గ్రామస్థాయిలో రైతుసేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకుల వద్ద వినతులు ఇవ్వవచ్చని సూచించారు.గడువు తేదీ దగ్గర పడుతున్నందున వ్యవసాయ అధికారులు దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదాతా సుఖీభవ పరిధిలో అర్హత ఉన్న రైతులందరికి సాయం అందుతుందన్నారు.ఎవ్వరికైనా అర్హత ఉండి సాయం అందకుంటే,అందుకు కారణమైన సాంకేతికంశాలను పరిష్కరిస్తామన్నారు.అందరికి న్యాయం చేస్తామన్నారు.అందుకోసమే అర్జీలను స్వీకరిస్తున్నామన్నారు.

# రైల్వే కారుణ్య నియామకాల ప్రక్రియను 45రోజులలో పూర్తి చేయాలి : దక్షిణ మధ్య రైల్వే

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18,ప్రభాతవార్త :**దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మికుల,కార్మిక కుటుంబాల సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని ఆదేశిస్తూ సోమవారం సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. అథర్ ధాన్ నార్మల్ రిటైర్మెంట్ (ఓఎన్ఆర్)కేసులను 30రోజులలో సెటిల్‌మెంట్ చేయాలని, కారుణ్య నియామకాల ప్రక్రియను దరఖాస్తు చేసుకున్న 45రోజులలోను,సెకండరీ ఫ్యామిలీ పెన్షన్ ప్రక్రియను 60రోజుల్లో పరిష్కరించాలని పేర్కొంటూ షెడ్యూల్‌ను రూపొందించారు. వీటిని ప్రిన్సిపల్ సిపిఓ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

## ఆర్‌ఎఫ్‌సిఎల్ కంపెనీపై సిబిఐ విచారణ చేయండి

## పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు సిహెచ్. వెంకట రమణ రావు, మక్కన్ సింగ్

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యిందని యురియా సరఫరా లో కేంద్రం విఫలం పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు సిహెచ్. వెంకట రమణ రావు,మక్కన్ సింగ్ రాజ్ టాగూర్ విమర్శించారు. సోమవారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ 2.69 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పండిందని ఇద్దరు ఎమ్మెల్యేలు వివరించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు స్వదేశీ యూరియా 4.34 లక్షల మెట్రిక్ టన్నులు, దిగుమతి యూరియా 3.96 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తంగా 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కేంద్రపాలకులు నిర్ధేశించు కొన్నారని తెలిపారు. ఇందులో స్వదేశీ యూరియాలో 3.27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, దిగుమతి యూరియాలో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా మాత్రమే అయిందని వారు చెప్పారు.స్వదేశీ యూరియాలో ప్రధానంగా రాష్ట్రానికి ఆర్‌ఎఫ్‌సిఎల్ నుండి సరఫరా కావాల్సి ఉండగా ఎప్రిల్ నుండి ఆగస్టు వరకు 145 పనిదినాలకు గాను, 78 రోజులు ఉత్పత్తి జరగకపోవటం వలన రాష్ట్రానికి సరఫరా కావాల్సిన యూరియాలో పెద్ద లోటు ఏర్పడిందని అన్నారు. కేంద్రానికి ఎన్ని లేఖలు రాసినా,ఢిల్లీ కి వెళ్లి ప్రధానికి,కేంద్ర మంత్రి కి విన్నవించినా ఫలితం లేదని ఆవేదన చెందారు.మధ్యప్రదేశ్,రాజస్థాన్,కర్ణాటక,తమిళనాడు,ఏపీ,బీహార్,హర్యానా,పంజాబ్ రాష్ట్రాల్లో కూడా యూరియా కొరత ఉందని వారు తెలిపారు.యూరియా దారి మళ్ళకుండా టాస్కోఫ్బర్స్ తో ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింని చెప్పారు. రాష్ట్రంలో రైతుల కష్టాలకు బిజెపి దే బాధ్యత రాష్ట్రం లో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏమి చేయలేక పోతున్నారు మతం,కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప మంత్రులు ఏమీ చేయరు అని నిష్ఠూరాలు పలికారు. బండి సంజయ్,కిషన్ రెడ్డి కి దమ్ముంటే ముందు యూరియా కోసం ప్రధాని ని నిలదీయాలని వారు డిమాండ్ చేశారు బిజెపి ఎంపిలు 8 మంది నోరుమూసుకొని ఉన్నారని దుయ్యబట్టారు ఢిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర బిజెపి నాయకులు ధర్నా చేయాలని కోరారు.బిజెపి,బిఆర్ఎస్ నాయకులు కుమ్మక్కై మా ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని రైతులను బిఆర్ ఎస్ నాయకులు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బిఆర్ ఎస్ వాళ్ళు రైతుల పేరుతో ధర్నాలు చేస్తున్నారు సోషల్ మీడియా లో ప్రచారం కోసం యూరియా బస్తా పేరు తో డ్రామాలు ఆడుతున్నారు బిఆర్ఎస్ నాయకులు ఎందుకు కేంద్రాన్ని,బిజెపి నాయకులను ఎందుకు నిలదీయడం లేదు? అన్నారు. ఆర్‌ఎఫ్‌సిఐఎల్ కంపెనీ ప్రైవేట్‌కు బిజెపి అప్పగించడంతో రాష్ట్రానికి ఇవ్వాల్సిన 40శాతం ఉత్పత్తిని కూడా ఇవ్వలేదని ఇప్పటి వరకు 15శాతం మాత్రమే ఇచ్చారని దీనిపై సిబిఐతో విచారణ జరుపాలని ఠాగూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో బదలీల కోసం 2 వేల మంది ఎదురు చూపులు

**హైదరాబాద్,ఆగస్టు.18,ప్రభాతవార్త:** భార్యాభర్తలిద్దరూ ఎక్సైజ్ శాఖలో ఉన్నతస్థాయి. ఉద్యోగులే. కంటి చూపులేని తల్లి. ఐదేండ్లలోపు ఇదరు చిన్నారులు.. కొన్నేండ్లుగా ఉద్యోగ విధుల్లో చెరోచోట ఉనెట్టుకొస్తూ ఉన్నారు. ఇప్పుడు వారికీ అనారోగ్య సమస్యలు తోడయ్యాయి. భార్య, భర్త శాఖ అయినా స్పౌజ్ క్యాట గిరిలో బదిలీకి దరఖలస్తు చేసుకున్నాల శాఖ పట్టించుకునే దిక్కులేదు. భార్యాభర్తలు వేర్వేరుగా విధుల్లో ఉన్నాదువు మనస్థాపంతో ఒకానొక దశలో ఆ ఉద్యోగి ఆత్మహత్యకు యత్నించడాన్ని చూసి ఆ కుటుంబం మొత్తం తల్లడిల్లిపోయింది.. ఇదీ ఎక్సైజ్ శాఖలో ఓ ఇద్దరి వ్యథ.. ఇలాంటి వారు 2,000మంది వరకూ ఉన్నారు.బదిలీల కోసం వేయికండ్లతోఎదురుచూస్తూ ఉన్నారు. మంత్రి ఆదేశాలు ఇచ్చినా, సంబంధిత అధికారులు బదిలీలు చేపట్టకపోవ దంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. ఈ శాఖలో పనిచేసే వివాహితలైన మహిళా కానిస్టేటుకు ఎండ్ల తరబడి తమ కుటుంబాలకు దూరంగానే ఉంటున్నారు. ఈ శాఖలో గడిచిన 8 సంవత్సరాలుగా కానిస్టేబుళ్లకు బదిలీలే లేవు. ఎక్సైజ్ శాఖలో బదిలీలు త్వరితగతిన పవిట్టాలకు తో శాఖ మంత్రిజూపల్లి కృష్ణ్యలను నాలుగైదుసార్లు ఆదికారులను హెచ్చరించారు. ఆయన కిందిస్థాయి అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. 2017లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 143 ప్రకారం బదిలీలకు రంగం సిద్ధమైంది. దీంతో నాలుగు రోజుల్లోనే ఎక్సైజ్ శాఖలో బదిలీలు అంటూ మంత్రి ప్రచారం కూడా చేసున్నారు.అయితే ఇది జరిగి రెండు నెలలైనా అందుకు సంబంధించి ప్రక్రియ ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా మారింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియపై ఆరా తీయగా అసలు 143 డియాక్టివేట్ అయిందని తేలింది. మళ్లీ పెద్దలను ప్రక్రియ చేపడితేనే ఆ జీవో ప్రకారం బదిలీలు అవుతాయి. ఆ దిశగా ఏర్పాట్లు చేయాలిన్స అధికారుల తీవ్ర నిర్లక్ష్యంతోనే మనగుడలో లేని జీవో 143 ప్రకారం బదిలీల ప్రక్రియ చేపట్ట దంపై ఏక్సైజ్ అధికారులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని శాఖల ఉద్యోగులు పదోన్నతులు, బదిలీలతో సంతోషంగా ఉంటే ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగందర్ గౌడ్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.డిపిసి గడుపు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని, ఈలోగా పదోన్నతులు, బదిలీలు చేయకపోతే మళ్ళీ ఒక ఏడాది పడుతుందని, మూడు డిపార్టెంటుల్లు వెరిఫై చేసి నెల రోజులు గడిచినప్పటికి మంత్రి ఓఎస్టీ అడ్డుపడు తున్నారని ఆయన ఆరోపించారు.8 సంవత్సరాలుగా బదిలీలు జరగకపోవడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు.

# కేంద్రం పరిశీలనలో రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జి నిర్మాణం

**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా రామకృష్ణాపురం 107 రైలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ముఖ్యంగా రైతులు, తమ పొలాలకు వెళ్లాలన్నా, ఇతర పనుల కోసం వెళ్లాలన్నా తరచుగా రైల్వేగేట్లు మూసి ఉం డడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లేఖ రాశారు. అయితే ఓవర్ బ్రిడ్జి నిర్మాణనికై స్థానిక ప్రజలు, నాయకులు పలుమార్లు విన్నవించారని తెలిపారు. రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు.

# సైబర్ నేరగాళ్ల నుంచి రూ.5489 కోట్ల నగదు స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్ల నుంచి 5489 కోట్ల రూపాయల నగదును జప్తు చేశామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఢిల్లీలో సైబర్ నేరాల నివారణపై సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (సిఐఎస్) కార్యకలాపాలపై నిర్వహించిన సమీక్షలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణకు హోం శాఖ ఆయా రాష్ట్రాలతో కలిసి పక్కా గా పనిచేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ నేరగాళ్ల నుంచి నగదు జప్తు చేయడంతో పాటు వారికి సంబంధించిన 12 లక్షలకు పైగా సెల్‌ఫోన్లను బ్లాక్ చేశామని, 13 లక్షలకు పైగా బ్యాంకు ఖాతాలను నిలిపివేశామని ఆయన తెలిపారు . కాగా సైబర్ నేరగాళ్ల నుంచి జప్తు చేసిన నగదును వీలైనంత త్వరలో బాధితులకు అందజేయాలని బండి సంజయ్ అధికారులను కోరారు. మహిళలు, చిన్నారులను లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై పోలీసులు మరింత దృష్టి సారించాలని ఆయన కోరా రు. ఇండియన్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ ప్రాధాన్యతను బండి సంజయ్ అధికారులకు వివరించారు. సైబర్ మోసాలపట్ల స్థానిక భాషల్లో విస్తృతంగా ప్రచారం చేసారు.

# హెచ్‌సిఎ అక్రమాలలో కెటిఆర్, కవిత పాత్రపై నిగ్గు తేల్చాలి

## సిఐడిని కోరిన టిసిఎ కార్యదర్శి గురువారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అక్రమాలలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్‌తో పాటు ఆయన సోదరి కవిత పాత్రపై లోతుగా విచారించి నిగ్గు తేల్చాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువా రెడ్డి సిఐడిని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ హెచ్‌సిఎ అక్రమాలలో క్విడ్‌ప్రోకో జరిగిందని తెలిపారు. అన్ని రాష్ట్రాల క్రికెట్ సంఘాలకు నిబంధనలు పాటించాలని బిసిసిఐ చెప్పిందని, అయితే హెచ్‌సిఎ మాత్రం కోర్టుల్లో కేసులు వేసుకుంటూ గోల్‌మాల్ వ్యవహారాల కు పాల్పడిందని ఆయన అన్నారు. హెచ్‌సిఎకి సంబంధించిన కమిటీల్లో మంత్రులెవరూ వుండవద్దని బిసిసిఐ స్పష్టంగా చెప్పినా ఇన్‌ఫర్మేషన్ టెక్నా లజి సబ్ కమిటీలో కెటిఆర్ కొనసాగారని, ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని గురువా రెడ్డి తెలిపారు. దీంతో పాటు కెటిఆర్ బావమరిది రాజ్ పాకాలకు హెచ్‌సిఎలో టికెట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని ఆయన వెల్లడించారు. హెచ్‌సిఎ పెద్దలు ఆడిట్ రిపోర్టులోనూ అనేక అవకతవకలకు పాల్పడ్డారని, పదేళ్ల నుంచి ఒకే ఆడిట్ రిపోర్టును ప్రతీసారి కాపీ పేస్ట్ చేసి పాస్ చేస్తూ వచ్చారని ఆయన ఆరోపించారు. ఏటా హెచ్‌సిఎ పరిధిలోని క్లబ్బులకు 6.10 కోట్ల రూపాయలను ఇస్తున్నారని, అయితే టీంలు లేని క్లబ్బులకు కూడా డబ్బులు చెల్లించడం జరిగిందని, ఇది కూడా నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు.

హెచ్‌సిఎ పరిపాలనా వ్యవహారాలకు కూడా ప్రతీనెల 12 కోట్ల రూపాయలను కేటాయించేవారని, అయితే ఖర్చులకు సంబంధించిన లెక్కలు మాత్రం వెల్లడయ్యేది కాదని ఆయన చెప్పారు. వీటన్నిం టిపై సిఐడి క్షుణ్ణంగా విచారించాలని, హెచ్‌సిఎ అక్రమాలలో అప్పటి బిఆ ర్ఎస్ సర్కారులో కీలకంగా వ్యవహరించిన కెటిఆర్, కవితలకు భాగస్వామ్యం వుందని, దీనిపై అన్ని వివరాలు బయటకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

# అభివృద్ధిని అడ్డుకొంటున్న బిజెపి, బిఆర్ఎస్

## ఎమ్మెల్యే ఆర్ భూపతిరెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 18,ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటై తెలంగాణలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధినీ అడ్డుకోవాలని చూస్తున్నారని ఎమ్మెల్యే ఆర్ భూపతిరెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌లో సోమవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు అందుబాటులో ప్రజా ప్రతినిధుల కార్యక్రమంలో ఆర్ భూపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ఫ్యామిలిని మెంటల్ ఆసుపత్రిలో జాయిన్‌చేయాలని విమర్శించారు. కెసిఆర్ బిడ్డ బిసి అవతారం ఎత్తిందని బిసిలపై ప్రేమ ఉంటే జంతర్ మంతర్‌వద్ద ధర్నాచేయాలని కోరారు. హరీష్‌రావు అబద్దాలు ఆడకు బుద్దితెచ్చు కో అని సలహా ఇచ్చారు. ప్రజల నుంచి దాదాపు 40 కి పైగా వినతులు స్వీకరించి పరిష్కారం కోసం ఆయా అధికారులతో మాట్లాడాని భూప తిరెడ్డి తెలిపారు.

సీఎం రేవంత్ నేతృత్వంలో ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగుతోందని సంతృప్తి వ్యక్తంచేశారు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులతో పాటు వివిధ సమస్యలకు సంబంధించిన అప్లికేషన్స్ ఎక్కువగా వచ్చాయని చెప్పారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** అన్ని కులాల కోసం పోరాడిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బహుజన రాజ్య స్థాపన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్ పాపన్న విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పైన పాపన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగానే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే విగ్రహ ప్రతిష్ట కొరకు జీవోను తీసుకొచ్చామని కొన్ని అనివార్య కారణాల వల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయం అన్నారు. బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అదే విధంగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపి వి. హనుమంతరావు, బీసీ మేధావుల ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు, డాక్టర్ విశారదన్ మహారాజ్ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ కుమార్ గౌడ్, సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, ఎస్.దుర్గయ్య గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ కమీషన్ మాణ సభ్యులు జోతి కిషోర్ లాడ్, అంవి. రమణ, గడ్డ మీది విజయ కుమార్ గౌడ్, వి.నాగా భూషణం. బాలగౌని వెంకటేష్ గౌడ్, సింగం నగేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు సముచిత స్థానం

## టిపిసిసి-చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు 18,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం టిపిసిసి మహిళ కాంగ్రెస్ కార్య వర్గ సమావేశం అధ్యక్షురాలు సునీతా రావ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. మహిళ కాంగ్రెస్ నేతలకు అండగా ఉంటామని పదవులు రాలేదని నిరాశ చెందకుదదని అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలనికోరారు. ఈ సమావేశంలో తెలంగాణ పరిశీలకురాలు కమలాక్షి

# వరదలతో పంచాయితీరాజ్‌శాఖకు భారీ నష్టం

**హైదరాబాద్,ఆగస్టు 18, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు, భవనాలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినట్లు పంచాయితీరాజ్‌శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వరదల కారణంగా పంచాయతీరాజ్ రోడ్లు, భవనాలకు ఇప్పటి వరకు జరిగిన నష్టం వివరాలుమొత్తం 96.55 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రోడ్లు వరదల కారణంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. రోడ్ల ఉపరితల నష్టం 75 ప్రాంతాల్లో జరగ్గా పునరుద్ధరణ వ్యయం: రూ. 340.80 లక్షలు, శాశ్వత పునరుద్ధరణ వ్యయం: రూ. 4940.00 లక్షలు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు, సిడి వర్క్స్ 88 ప్రాంతాల్లో నిర్వహించాల్సి ఉందని, వీటికి తాత్కాలిక మరమ్మత్తుల కింద రూ. 164.55 లక్షలు, శాశ్వత పునరుద్దరణ వ్యయం కింద రూ. 8774.00లక్షల వ్యయం అవుతుందన్నారు. 60 ప్రాంతాల్లో బ్రీచులు దెబ్బతినగా తాత్కాలికి వ్యయం రూ.108.40 లక్షలు, శాశ్వతర పునరుద్దరణ వ్యయం రూ.557.00 లక్షలు ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 223 ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినగా తాత్కాలిక పునరుద్దరణ వ్యయం రూ.613.75 లక్షలు, శాశ్వత పునరుద్దరణ వ్యయం రూ.14271 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. వరదల కారణంగా సూర్యాపేట జిల్లాలో 35 భవనాలు శిథిలావస్థలో ఉన్నట్లు గుర్తించామని వీటిలో 14 భవనాలు వాడుకలో లేవని తెలిపారు. మిగిలిన 21 భవనాలకు సంబంధిత అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఖమ్మంలో 11 జడ్‌పి కార్వర్టర్ భవనాలు శిథిలావస్తలో ఉన్నట్లు గుర్తిం వాటిని వెంటనే ఖాళీచేయాల్సిందిగా సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో పంచాయితీరాజ్‌శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

# సిపిజెట్‌లోని 32 సబ్జెక్టుల ప్రాథమిక కీ విడుదల

## నేటి నుంచి 21 వరకు అభ్యంతరాల స్వీకరణ

## ఒక్కో అభ్యంతరానికి రూ. 200 చెల్లించాలి

## సిపిజెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 18:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్(పిజి) కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(సిపిజెట్)-2025లో 32 సబ్జెక్టులకి సంబంధించిన ప్రాథమిక కీని సోమవారం విడుదల చేసినట్టు సిపి జెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 32 కోర్సుల్లో చేరడానికి 51,965 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 45,477 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 87.51 శాతం మంది హాజరైనట్టు తెలిపారు. మొత్తం 44 పిజి కోర్సుల్లో 51 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు సిపిజెట్-2025ను నిర్వహించారు. వాటిలో ఇప్పటికే కొన్ని సబ్జెక్టులకి సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేయగా.. సోమవారం 32 సబ్జెక్టుల ప్రాథమిక కీని విడుదల చేశారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే రూ. 200 చెల్లించి అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరం సరైనదేనని రుజువైతే అభ్యర్థి చెల్లించిన రూ. 200 తిరిగి అభ్యర్థికి ఇవ్వనున్నట్టున ప్రకటించారు.

ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## 23న హైదరాబాద్‌లో మహాధర్నా

### వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన యుఎస్‌పిసి




**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 18:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో మహాధర్నా చేపట్టనున్నట్టు యుఎస్‌పిసి నేతలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను యుఎస్‌పిసి నేతలు సోమవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం యుఎస్‌పిసి నేతలు మీడియాతో మాట్లాడారు. చావ రవి, ఎ వెంకట్(టిఎస్ యుటిఎఫ్), ఎన్ తిరుపతి(టిపి టిఎఫ్), ఎం సోమయ్య, టి లింగారెడ్డి (డిటిఎఫ్), కొమ్ము రమేష్ (బిటిఎఫ్), ఎస్ హరికిషన్(టిటిఎ), పై విజయకుమార్ (ఎస్సీ ఎస్టీయుయస్), పి మాణిక్ రెడ్డి, ఎ సింహాచలం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటి నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుం దన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదన్నారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతిరెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్న ప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యంగా ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దుచేసి జిఓ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల టైం టేబుల్‌ను సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుఎస్‌పిసి నిర్ణయించిందన్నారు.

జులై 23, 24, 25 తేదీల్లో మండల తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెమోరాండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందనలేదన్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా ఈ నెల23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పాఠశాలల్లో హమారా విద్యాలయ, స్వాభిమాన్ కార్యక్రమానికి అనుమతించండి

## పాఠశాల విద్య డైరెక్టర్‌కి తపస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 18:** సెప్టెంబర్ 1న అఖిల భారతీయ రాష్ట్రీయ శైకిక్ మహాసంఘ్ (ఏబిఆర్ఎస్ఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న హమారా విద్యాలయ హమారా స్వాభిమాన్ అనే కార్యక్రమానికి అనుమతించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్) పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్‌కి విజ్ఞప్తి చేసింది. ఏబిఆర్ఎస్ఎంకి అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో పాఠశాలల్లో ప్రార్థన సమయంలో "మన పాఠశాల- మన ఆత్మగౌరవం" అనే కార్యక్రమ ము ప్రతి పాఠశాలలో నిర్వహించే విధంగా అనుమతి ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ సోమవారం పాఠశాల విద్య డైరక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. పాఠశాలను పరిశుభ్రంగా, క్రమశిక్షణతో, ఆకుపచ్చగా, స్ఫూర్తిదాయకంగా ఉంచుతామని.. పాఠశాల ఆస్తి, వనరులను జాతీయ సంపదగా పరిగణిస్తామని, వాటిని కాపాడుతామని, వాటిని వివేకవంతంగా ఉపయోగిస్తామని పేర్కొంటూ ప్రతిజ్ఞ చేయించనున్నట్టు తెలిపారు. విద్యను జ్ఞాన మాధ్యమంగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ నిర్మాణం, స్వీయ అభివృద్ధి, సామాజిక సేవకు సాధనంగా పరిగణించడం ద్వారా పని చేస్తామని, పాఠశాలలో వివక్షత లేని వాతావరణాన్ని సృష్టిస్తామని.. అందరం సమాన స్ఫూర్తితో నేర్చుకోవడం, బోధించడం అనే మార్గంలో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేయించనున్నట్టు చెప్పారు. పాఠశాలను కేవలం ఒక సంస్థగా కాకుండా, సంస్కృతి, సేవ, అంకితభావంతో కూడిన ఒక కేంద్రంగా పరిగణిస్తామని దాని కీర్తిని పెంచడానికి నిరంతరం కృషి చేస్తామనే ప్రతిజ్ఞను రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నామని అందుకు అనుమతించాలని పాఠశాల విద్య డైరక్టర్‌ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ కోరినట్టు తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 18:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రైమరీ స్కూల్స్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్(పిఎస్‌హెచ్ఎంఏ) డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర స్థాయి సర్వ సభ్య సమావేశం సోమవారం కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. హైదరాబాదలోని జీడిమెట్లలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పూర్తి కార్యవర్గాన్ని అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పిఎస్‌హెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు బి మురళీధర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ మురళీ తెలిపారు. రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ నూతన అధ్యక్షులు గద్వాల్ జిల్లాకి చెందిన డి. మోరలీదర్ గౌడ్ ఎన్నిక కాగా.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లాకి చెందిన రచ్చ మురళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శులుగా ఇలిటం గాలయ్య, కె. శ్రవణ్ రెడ్డితోపాటు మిగిలిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులను అందరి ఆమోదముతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటకు, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుటకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ, రాష్ట్ర స్థాయి అధికారులతో సమన్వయ పర్చుకుంటూ సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. త్వరలో పిఎస్‌హెచ్ఎంల సమస్యలపై ప్రభుత్వానికి శ్వేత పత్రం సమర్పించనున్నట్టు తెలిపారు.

# పతంజలికి ఎఇఒ టైర్ 2 సర్టిఫికెట్

## ఈ సర్టిఫికేట్ దేశ గౌరవాన్ని పెంచుతుంది

## పతంజలికి వ్యవస్థాపకుడు రామ్‌దేవ్‌బాబా




**హైదరాబాద్,ఆగస్టు 18, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, భారతదేశంలోని ప్రతి ఇంటిలోనూ నమ్మకానికి చిహ్నంగా నిలిచిన పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, స్వదేశీ చరిత్రకు మరో సువర్ణ అధ్యాయాన్ని జోడించింది. ప్రపంచ కస్టమ్స్ సంస్థ (డబ్ల్యూసివో), భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇండియన్ కస్టమ్స్ పతంజలికి ఏఈవో (ఆథరైజ్డ్ ఎకనామిక్ ఆపరేటర్) టైర్2 సర్టిఫికెట్‌ను ప్రదానం చేశాయి. ఈ సర్టిఫికెట్ ప్రపంచ వాణిజ్యంలో నిజాయితీ, పారదర్శకత, సరఫరా, భద్రత యొక్క అత్యున్నత ప్రమాణాలను సూచిస్తుంది. భారతదేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో కొన్ని కంపెనీలకు మాత్రమే ఈ హోదా ఉంది. ఎఫ్ఎంజి రంగంలో, కొన్ని కంపెనీలు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికెట్‌ను పొందాయి. ఇప్పుడు పతంజలి పేరు ఈ జాబితాలో సువర్ణాక్షరాలతో చేర్చింది. ఈ ఏఈవో టైర్2 సర్టిఫికెట్‌తో, పతంజలి ఫుడ్స్ డ్యూటీ డిఫర్డ్ పేమెంట్, బ్యాంక్ గ్యారెంటీ మినహాయింపు, డైరెక్ట్ పోర్ట్ డెలివరీ(డిపిడి) 24 బై 7 7 క్లియరెన్స్ సౌకర్యం మొదలైన వాటితో పాటు 28 కంటే ఎక్కువ రకాల అంతర్జాతీయ వాణిజ్య ప్రయోజనాలను పొందుతుంది. ఈ సర్టిఫికేట్ కంపెనీ నాణ్యత, సమగ్రత, పారదర్శకత, జాతీయ ప్రయోజనాలకు తోడ్పడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పతంజలి నాణ్యత ప్రామాణికత, అంకితభావం, స్వదేశీ స్ఫూర్తి ఆధారంగా ఈ ప్రత్యేక ప్రమాణాన్ని సాధించింది. ఇది కేవలం ఒక సర్టిఫికెట్ కాదు, భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మరింత బలోపేతం చేసే గౌరవం. ఈ సందర్భంగా పతాంజలి వ్యవస్థాపకుడుముఖ్యమైన రామ్‌దేవ్ బాబా మాట్లాడుతూ. సంస్థకు 2 టైర్ సర్టిఫికేట్ రావడం, పతంజలి కుటుంబానికి మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమైందన్నారు. విశ్వసనీయత, ప్రామాణికత, పోటీ, నాణ్యత రంగంలో పతంజలి ప్రతిరోజూ కొత్త వేగంతో ముందుకు సాగుతోందని, వ్యాపార రంగంలో వ్యవస్థాపకతకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తోందన్నారు. భారతదేశం ఆర్థికంగా ప్రపంచ నాయకుడిగా ఎదగాలని, ఈ సర్టిఫికెట్ దేశాన్ని నిర్మించాలనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుందన్నారు. ఇది దేశ ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలను పెంచడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ఈ గౌరవం దేశ సరిహద్దులలోనే కాకుండా ప్రపంచంలోని ప్రతి మూలలో కూడా మమ్మల్ని గర్వపడేలా చేస్తుందన్నారు. దేశ సంస్కృతి, ఆయుర్వేదం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో ఇది సహాయకారిగా ఉంటుందన్నారు.

# ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య

## హైదరాబాద్‌లో దారుణం

**మూసాపేట్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కూకట్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. పన్నెండేండ్ల బాలికను గుర్తు తెలియని దుండగులు హత మార్చారు. ఈ విషాదకర సంఘటన కూకట్ పల్లిలోని సంగీత్‌నగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బాలిక సహస్ర తల్లిదండ్రులు ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. కాగా, సహస్ర ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడిని బాలికను హత్య చేశారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తు న్నారు. ఈ ఘటనకు సంబంధించి అదనపు సమాచారం అందాల్సి ఉంది.


సహస్ర (ఫైల్)

# యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

## రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా తక్షణమే తగు చర్యలు చేపట్టాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు హైదరాబాద్ లోని సచివాలయంలో సోమవారం మంత్రికి వినతి పత్రం సమర్పించారు. యూరియా కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సరిపడా యూరియాను కేటాయించాలని కోరారు. రాష్ట్రానికి ఎరువుల విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని విమర్శించారు. వ్యవసాయ పంటలకు సరైన సమయంలో యూరియా వేయకపోతే పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# రైతులకు యూరియా సరిపడా అందించలేకపోతున్నాం

## రాష్ట్రంలో 2.98 లక్షల టన్నుల లోటు: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడటంతో రైతులకు పంటకు సరిపడా యూరియాను ఒకేసారి అందించలేకపోతున్నామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కేటాయింపుల ప్రకారం యూరియాను రాష్ట్రానికి సరఫరా చేయక పోవటంతో లోటు ఏర్పడిందన్నారు. హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ యూరియా కొరను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి సరిపడా కేటాయింపు చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పెద్ద రైతులకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. అవసరమైతే పట్టాదారు పాసుపుస్తకాలు అనుసంధానం చేసి, టోకెన్లతో ఎలాంటి గందరగోళం లేకుండా యూరియా సరఫరా చేయాలన్నారు. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకం, బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర అవసరాలకు యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి నిల్వల్లో తేడాలుంటే కేసులు నమోదు చేయాలన్నారు. యూరియా సరఫరా సాధారణ స్థితికి చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందులో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

### యూరియాకు కాంప్లెక్స్ లింక్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియాకు కొరత ఏర్పడిన నేపథ్యంలో కొందరు వ్యాపారులు అడ్డగోలుగా రైతులను దోచుకుంటున్నారు. కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని ఈ రెంటికీ కంపెనీలు లింక్ పెడుతున్నారు. అంతే కాకుండా ఎరువుల విక్రయాల్లో కొత్త కొత్త నిబంధనలు తీసుకొస్తూ రైతులపై భారం మోపుతుండటంతో ఇక వాటిని అడ్డం పెట్టుకుని కొందరు వ్యాపారులు రైతులపై అదనపు భారాలు మోపుతున్నాయనే అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా డీలర్లు బస్తా ఎరువుపై రూ.30కు పైగా అదనపు చార్జీని రైతుల నుంచి వసూలు చేస్తుండటం వివాదాస్పదమవుతోంది.

### రామగుండం యూరియా ఉత్పత్తి బ్రేక్‌పై రాష్ట్ర సర్కార్ అంతర్గత విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) తరచూ షట్ డౌన్ అయి, యూరియా ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుండటంపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. షట్ డౌన్ ఎందుకు అవుతుందనే విషయమై ప్రభుత్వం అంతర్గత విచారణ చేయిస్తున్నట్లు సమాచారం. ప్లాంట్ ద్వారా ఈ నెలాఖరు వరకు రాష్ట్రానికి 65 వేల టన్నుల యూరి యా రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 20 వేల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. జూలై నుంచి వరి సాగవుతున్న సమయంలోనే ఒక్కసారిగా యూరియా కొరత ఏర్పడింది. ఇందుకు కారణం ఆర్ఎఫ్‌సీఎల్‌తరచూ షట్‌డౌన్ అవుతుండడమేనని తెలుస్తున్నది. ఈ ఏడాది మే 8 నుంచి జూన్ 15 వరకు, జూలై 16 నుంచి ఆగస్టు 4 వరకు ఉత్పత్తి నిలిచిపోయింది. మళ్లీ ఆగస్టు 14న అమ్మోనియా లీకేజీతో ప్లాంట్ షట్‌డౌన్ అయ్యింది. ఈ వరుస వైఫల్యాలతో తెలంగాణకు లక్ష టన్నులకు పైగా యూరియా సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ఈ నెలలో 65 వేల టన్నులు సరఫరా జరగాల్సి ఉంది. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కావాలనే పరిశ్రమను షట్ డౌన్ చేస్తున్నారా, లేక అమ్మోనియా లీక్‌తోనే షట్‌డౌన్ అవుతున్నదా అనేవిషయాలతో పాటు, పరిశ్రమలో త్వరితగతిననిర్ణయాలుతీసుకోవడంలో జాప్యంతోనే తరచూ లీకేజీలు తలెత్తు తున్నాయా అనే కోణంపైసమాచారం సేకరిస్తున్నట్లు తెలియవచ్చింది.



## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో భారత్ జట్టుకు రజతం దక్కింది. మొదటి రోజు క్వాలిఫికేషన్‌లో ఆర్పీఓ షూటర్లు మెరిసిపోవడంతో అన్మోల్ జైన్ ఫైనల్‌కు చేరుకోగా, సౌరభ్ చౌదరి ఈ రేసు నుంచి తప్పుకున్నాడు. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో సోమవారం జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌ల ప్రారంభ రోజున భారత పురుషుల



షూటింగ్ జట్టు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు రజత పతకాన్ని గెలుచుకుంది. భారత త్రయం అన్మోల్ జైన్, ఆదిత్య మల్రా మరియు సౌరభ్ చౌదరి మొత్తం 1735 స్కోరుతో రజతం గెలుచుకున్నారు. చైనా 1744 స్కోరుతో పోడియంలో అగ్రస్థానంలో ఉండగా, ఇరాన్ 1733 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. జట్టు మొత్తం మీద బలమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ, 2016 యూత్ ఆసియా ఛాంపియన్ అన్మోల్ జైన్ దేశం నుండి వ్యక్తిగత ఫైనల్‌కు చేరుకున్న ఏకైక షూటర్. అతను 580 స్కోరుతో (ఆర్పీఓ లేకుండా) ఏడవ స్థానంలో అర్హత సాధించాడు. అలాగే ఆదిత్య మల్రా (579) మరియు సౌరభ్ చౌదరి (576) అర్హత రౌండ్‌లో (ఆర్పీఓ లేకుండా) వరుసగా 11వ మరియు 19వ స్థానాల్లో నిలిచారు. అమిత్ శర్మ 588 స్కోరుతో అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో, వరుణ్ తోమర్ 584 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచాడు.

# శ్రీరామ్, రిత్విక్ జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** ఎటిపి 125 ఛాలెంజర్-2025లో భారత్ టెన్నిస్ పురుషుల డబుల్స్ జోడీ బొల్లిపల్లి రిత్విక్, శ్రీరామ్ బాలజీ ఓటమి పాలైయ్యారు. అమెరికాలోని సమ్టర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్లో భారత్ ద్వయం అమెరికా జంట చేతిలో పరాభం చెందారు. ఫైనల్లో రెండో సీడ్ భారత్ జంట రిత్విక్, శ్రీరామ్ 4-6, (3) 6-7 తేడాతో అమెరికా జంట ర్యాన్ సెగర్మాన్, పాట్రిక్ ట్రాక్ తో జరిగిన పోరులో వరుస సెట్లలో ఓడిపోయింది. మ్యాచ్ తొలి గేమ్‌లోనే బాలాజీ, బొల్లిపల్లి సర్వీస్ బ్రేక్ అవ్వడంతో నాల్గవ సీడ్ అమెరికన్లపై




అత్యుత్తమ ఆరంభాలను పొందలేకపోయారు. తదుపరి సెగర్మాన్, ట్రాక్ ఎటువంటి తప్పిదానికి అవకాశం ఇవ్వకపోవడంతో భారత జట్టు క్యాచ్‌అప్ ఆడింది. మొదటి సెట్‌లో బాలాజీ, బొల్లిపల్లి ఆ పాయింట్ నుండి మ్యాచ్‌ను సమం చేయడంలో విఫలమయ్యారు. అంతేకాకుండా దాన్ని 4-6తో వదులుకున్నారు. బాలాజీ, బొల్లిపల్లి రెండవ సెట్‌లో తమ మంచి ప్రదర్శన కొనసాగించి వారి అన్ని సర్వీస్‌లను నిలుపుకున్నారు. అయితే, మొదటి సెట్‌లో జరిగినట్లుగా, వారు బ్రేక్ చేయడంలో విఫలమయ్యారు. దీని వలన సెట్ టైబ్రేకర్ అయింది. దీంతో సెగర్మాన్, ట్రాక్ టైబ్రేకర్లలో చాలా దూకుడుగా వ్యవహరించి టర్నీని 3-7 తేడాతో గెలుచుకుని టైటిల్‌ను దక్కించుకున్నారు.




## మలేసియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్..

# దేవికకు టైటిల్

**న్యూఢిల్లీ:** తొలి ఇంటర్నేషనల్ ఛాలెంజ్-2025 టైటిల్‌ను భారత్‌కు చెందిన దేవికా సిహాగ్ కైవసం చేసుకుంది. మహిళల సింగిల్స్ ఫైనల్లో దేవికా తన ప్రత్యర్థి ఇషారాణి బారువాను ఓడించింది. మలేషియాలో సోమవారం జరిగిన మలేషియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్-2025లో భారత షట్లర్ దేవికా సిహాగ్ (20) మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇపోహ్‌లోని అరేనా బ్యాడ్మింటన్ పెరాక్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో, దేవిక ఆల్ ఇండియన్ ఫైనల్‌లో 15-7, 15-12తో స్వదేశానికి చెందిన ఇషారాణి బారువాను ఓడించింది. ఈ మ్యాచ్ బిడబ్ల్యూఎఫ్ ప్రయోగాత్మక 3+15 స్కోరింగ్ ఫార్మాట్ కింద జరిగింది. ప్రపంచ ర్యాంకింగ్ 100తో ఉన్న దేవిక ఉన్నత ర్యాంక్ ఉన్న ప్రత్యర్థులను ఓడించడం ద్వారా ముందుకు సాగింది. క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆమె జపాన్‌కు చెందిన ప్రపంచ 36వ ర్యాంకర్ మనామి సుయిజును 15-10, 15-11 తేడాతో ఓడించింది. ఆ తర్వాత ఆమె సెమీఫైనల్లో మాజీ జూనియర్ ప్రపంచ నంబర్ 1 తస్నిమ్ మీర్‌పై 11-15, 15-9, 161-4 స్కోరుతో విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్ డ్రాలో, అష్మితా చలిహా తన రౌండ్ 32 మ్యాచ్‌లో గెలిచింది కానీ రౌండ్ ఆఫ్ 16లో ఓడిపోయింది, ఇరా శర్మ కూడా రౌండ్ ఆఫ్ 16కి చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఇషారాణి బారుహ్ ముటియారా ఆయు పుష్పితారిని, సెమీ ఫైనల్స్‌లో కీషా ఫాతిమాను ఓడించిన తర్వాత ఫైనల్ చేరుకుంది. కాగా పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో మిథున్ మంజునాథ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో అతను 13-15, 15-11, 15-5 స్కోరుతో అడే రెస్కీ ద్విచాయోను ఓడించాడు. సెమీఫైనల్లో జాన్ జిరే లీ చేతిలో 16-18, 3-15 స్కోరుతో అతను ఓడిపోయాడు. మన్రాజ్ సింగ్ మరియు అలప్ మిశ్రా కూడా ఓడిపోయే ముందు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

# టీమిండియాలో ఫ్యూచర్ ఫాస్ట్ బౌలర్స్

## డేంజరస్ ప్లేయర్ల ఎంట్రీ

### 22 మందిని సిద్ధం చేసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** టీమిండియాలో కొత్త రక్తం ఎక్కించి పటిష్టం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) దేశంలో కొత్త తరం ఫాస్ట్ బౌలర్లను అభివృద్ధి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ( నేషనల్ క్రికెట్ అకాడమీ)లో 22 మంది యువ, అండర్19 ఫాస్ట్ బౌలర్లకు శిక్షణ ఇస్తోంది. ఈ బౌలర్లు ఫిట్‌నెస్ కసరత్తులు, నైపుణ్యాలను మెరుగుపరచడం, వ్యూహాలను రూపొందించడంలో నిమగ్నమయ్యారు. ఈ శిక్షణకు ఫాస్ట్ బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలీ నాయకత్వం వహిస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా భారత ఫాస్ట్ బౌలింగ్ దాడి చాలా పురోగతి సాధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రవిశాస్త్రి, భరత్ అరుణ్ శిక్షణ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ నాయకత్వంలో రాటు దేలిన సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్‌లలో కూడా టీం ఇండియా బౌలర్లు తమదైన శైలిలో ఉన్నారు. కానీ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సందర్భంగా ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాల కారణంగా జట్టు ఇబ్బందులను ఎదుర్కొంది. దీని కారణంగా హర్యానా యువ బౌలర్ అన్షుల్ కాంబోజ్‌ను పిలిచారు. కానీ అతను తన మొదటి మ్యాచ్‌లో బాగా రాణించలేకపోయాడు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫాస్ట్ బౌలింగ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో 14 మందిని లక్ష్యంగా చేసుకుని, 8 మంది అండర్ 19 ఫాస్ట్ బౌలర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల సంవత్సరాల్లో ఈ కార్యక్రమం ముఖ్యమైన అడుగు. ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించడంతో పాటు, వారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు. రాబోయే సీజన్‌కు పూర్తిగా సిద్ధం కావడానికి కోచ్ ట్రాయ్ కూలీ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. తుషార్ దేశ్‌పాండే, సిమర్‌జీత్ సింగ్ వంటి బౌలర్లతో పాటు, సీనియర్ వన్డే బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. కానీ మయాంక్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్ వంటి బౌలర్లు దీర్ఘకాలిక గాయం కారణంగా లేకపోవడం ఫిట్‌నెస్ నిర్వహణ గురించి ప్రశ్నలను లేవనెత్తింది. కాగా అండర్ 19 జట్టు వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. సెప్టెంబర్‌లో జరిగే ఆస్ట్రేలియా పర్యటనలో ఈ యువ బౌలర్లలో కొంతమందిని టీమిండియాలో ఎంపిక చేస్తున్నారు. భారత అండర్19 జట్టు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 7 వరకు అక్కడ మూడు వన్డేలు, రెండు మల్టీడే మ్యాచ్‌లు ఆడనుంది.

# కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో నైట్ రైడర్స్ గెలుపు

## 12 రన్స్ తేడాతో సెయింట్ కిట్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ 12 రన్స్ తేడాతో సెయింట్ కిట్స్‌ను ఓడించింది. ఈ లీగ్‌లో నైట్ రైడర్స్ తమ తొలి మ్యాచ్‌లో భాగంగా సెయింట్స్ కిట్స్ జట్టుతో తలపడింది. పరులుగు చేసింది. సెయింట్ కిట్స్ బౌలర్లలో కెప్టెన్ జేసన్ హోల్డర్, వకార్ సలామ్‌ఖీల్ రెండేసి, డొనిమిక్ డ్రేక్స్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన సెయింట్స్ కిట్స్‌కు మెరుగైన ఆరంభం దక్కింది. ఓపెనర్లు కైలీ మేయర్స్ (22 బంతుల్లో 32), ఆండ్రీ ఫ్లెచర్ (26 బంతుల్లో 41) రాణించగా, వన్‌డౌన్ బ్యాటర్ రీసీ రోసోవ్ (24 బంతుల్లో 38) కూడా




వార్నర్ పార్క్ వేదికగా టాస్ గెలిచిన సెయింట్ కిట్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన నైట్ రైడర్స్‌కు ఓపెనర్లు కొలిన్ మున్రో, అలెక్స్ హేల్స్ అదిరిపోయే ఆరంభం అందించాడు. మున్రో 50 బంతుల్లోనే శతక మార్కు అందుకున్నాడు. మొత్తంగా 57 బంతులు ఎదుర్కొని 14 ఫక్షర్లు, 6 సిక్సర్ల సాయంతో ఏకంగా 120 పరుగులు చేశాడు. అయితే కెప్టెన్ నికోలస్ పూరన్ (13)తో పాటు, కీరన్ పొలార్డ్ (19) విఫలం కాగా, కేసీ కార్టీ ఆఖర్లో మెరుపులు (8 బంతుల్లో 16 నాటౌట్) మెరిపించాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో నైట్ రైడర్స్ 5 వికెట్లు నష్టానికి 231 ఫర్వాలేదనిపించాడు. ఇక కెప్టెన్ జేసన్ (22 బంతుల్లో 44) ధనాధన్ దంచికొట్టగా, మిగిలిన వారిలో డొమినిక్ డ్రేక్స్ (12 బంతుల్లో 20 నాటౌట్), నసీం షా (5 బంతుల్లో 17 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చే ప్రయత్నం చేశారు.

అయితే నైట్ రైడర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా సెయింట్స్ కిట్స్ గెలుపుకు 12 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 219 పరుగులు చేసిన సెయింట్స్ కిట్స్, నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలైంది.

# వాణిజ్యం



# భారత్‌లో 'ఐఫోన్'ల తయారీ

**హైదరాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త:** భారత్‌లో ఐఫోన్ తయారిని ప్రారంభించినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. బెంగళూర్‌లో ఐఫోన్ 17ఉత్పత్తిని చెన్నైలో ఒక ప్లాంట్ ఉన్న తైవాన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఫాక్స్‌కాన్ 2.8బిలియన్ డాలర్ల (దాదాపు 25వేల కోట్లు) పెట్టుబడితో ఏర్పాటు చేశారు. 2024-2025 సంవత్సరంలో 3.5 కోట్ల నుంచి 4కోట్ల వరకు తయారీకి యాపిల్ నిర్ణయించింది.

ఈ ఏడాదిలో వాటిని 6కోట్లకు పెంచాలని భావిస్తుంది. అయితే వందలమంది చైనీస్ ఇంజనీర్లు ఆకస్మాత్తుగా తిరిగి వెళ్లడంతో ఉత్పత్తి ప్రారంభానికి ఆలస్యమైందని వివరించింది. వేర్వేరు దేశాల నుంచి ఇంజనీర్లను ఆహ్వానించడం ద్వారా ఉత్పత్తి ప్రక్రియ సజావుగా సాగేలా ఫాక్స్‌కాన్ చర్యలు చేపట్టింది. గత ఆర్థిక ఏడాదిలో యాపిల్ 22బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను అసెంబుల్ చేసిందని పేర్కొంది. 2025 జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయమైన ఐఫోన్లన్ని భారత్‌లో తయారైనవేనని సంస్థ సీఈవో టిమ్‌కుక్ బోర్డు సమావేశంలో వెల్లడించారు. 2024లో 7.59కోట్ల ఐఫోన్లు అమెరికాలో అమ్ముడుపోయాయయని ఎస్ అండ్ గ్లోబల్ వివరించారు. మన దేశంలో ఐఫోన్ల సరఫరాలు 21.5శాతం పెరిగి 2025లో 59లక్షలకు చేరాయని పేర్కొన్నారు.

# వాడిన వంటనూనెతో 'విమాన ఇంధనం'


### -ఐఒసి చైర్మన్ అరవిందర్ సింగ్



**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** సంపన్నుల ఇళ్లు, బడా స్టార్ హోటళ్లలో వంటకు ఒకసారి ఉపయోగించిన వంటనూనెను మళ్లీ వాడకుండా పారబోస్తారు. అయితే వృధాగా పోతున్న వంటనూనెతో సుస్థిర విమాన ఇంధనం (ఎస్ఎఎఫ్) ఉత్పత్తి చేసేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) రిఫైనరి సర్టిఫికేషన్ పొందిందని కంపెనీ చైర్మన్ అరవిందర్ సింగ్ సాహ్నీ వెల్లడించారు. సంప్రదాయ విమాన ఇంధనాన్ని (ఎటిఎఫ్)కు ప్రత్యామ్నాయంగా వినియోగించే వీలున్న ఇంధనం ఎస్ఎఎఫ్‌ను పెట్రోలియంయేతర ఉత్పత్తుల నుంచి తయారు చేస్తారు. లభ్యతకు అనుగుణంగా ఎటిఎఫ్‌లో 50శాతం వరకు కలపవచ్చన్నారు. 2027 నుంచి అంతర్జాతీయ విమానయాన సంస్థలకు విక్రయించే విమాన ఇంధనంలో 1శాతం ఎస్ఏఎఫ్ కలపడాన్ని మనదేశం తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలో ఎస్ఏఎఫ్ తయారికి సంబంధించి హరియాణలోని ఐఒసి పానిపట్ రిఫైనరి, అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ సంస్థ ఐఎస్‌సిసి కార్సియా సర్టిఫికేషన్‌ను పొందిందని వివరించారు. దేశంలో ఇది పొందిన ఏకైక సంస్థ ఐఒసినే అని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబరు నుంచి వార్షికంగా 35,000 టన్నుల ఎస్ఏఎఫ్‌ను రిఫైనరి నుంచి తయారి చేయాలనేది లక్ష్యమని వెల్లడించారు. 2027లో 1శాతం బ్లెండింగ్ నిబంధనలను అందుకోడానికి ఈ ఉత్పత్తి సరిపోందన్నారు. అయితే వంటనూనే సమీకరణను హోటళ్లు, రెస్టారెంట్లు, హల్దీరామ్ వంటి స్నాక్స్, స్వీట్స్ తయారి సంస్థల నుంచి ఎజన్సీలు సేకరించి ఐఒసీ పానిపట్ రిఫైనరికి సరఫరా చేస్తాయి. దీంతోనే ఎస్ఎఎఫ్‌ను సిద్ధం చేస్తారు. రంగుల తయారిలో ఉపయోగించే బుటైల్ అక్రిలేట్‌ను ఉత్పత్తి చేసేందుకు గుజరాత్‌లోని కొయాలీ రిఫైనరీలో రూ.5వేల కోట్లతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీపిసిఎల్ కోచి రిఫైనరీ తర్వాత మనదేశంలో ఇదే పెద్దదని, వార్షిక సామర్థ్యం 1లక్ష 50వేల టన్నులు. ప్రస్తుతం దేశంలో 3లక్షల 20వేల టన్నుల బుటైల్ అక్రిలేట్‌ను దిగుమతి చేసుకుంటూ..తగ్గిస్తుందన్నారు. ఏడాదికి 10వేల టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే యూనిట్‌నూ పానిపట్ రిఫైనరీ వద్ద ఏర్పాటు చేసి ఎల్‌అండ్‌టీ నిర్మిస్తున్న ఈ ప్లాంట్ వచ్చే రెండుఏళ్లలో ఏర్పాటుచేయనున్నారని వివరించారు.

# జిఎస్టి తగ్గింపుతో చౌకగా వాహన ధరలు

**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** జీఎస్టి విధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్రప్రభుత్వం భావిస్తుంది. ప్రస్తుత విధానంలో నాలుగు పన్ను శ్లాబులు (5,12,18,28) శాతాలు ఉండగా ఇకపై




రెండు శ్లాబులు (5,18)శాతకే పరిమితం చేయనుంది. అయితే హనికరమైన వస్తువులపై మాత్రం 40శాతం పన్ను ఉంటుందని సమాచారం. ప్రస్తుతం సంప్రదాయ వాహనరంగం అత్యధిక పన్ను రేటు 28శాతం శ్లాబ్‌లో ఉందని, అయితే అదనంగా వాహన రకాన్ని బట్టి 1-22శాతం వరకు సెస్ విధిస్తున్నారు. ఫలితంగా ఇంజిన్ సామర్థ్యం, పొడవు ప్రకారం చిన్న పెట్రోల్ కార్లపై 29శాతం నుంచి ఎస్‌యూవీలపై 50శాతం వరకు పన్ను ఉంది. అయితే విద్యుత్తు వాహనాలపై మాత్రం 5శాతం ఉంది. దీపావళి వరకు జీఎస్టి రేట్లు తగ్గితే అందుబాటు ధరలో వాహనాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.

ప్రస్తుత జీఎస్‌టి విదానంలో ఇంజిన్ సామర్థ్యం, వాహన పరిమాణానికి సంబంధించిన వర్గీకరణ వివాదాలను కొత్త పన్ను రేట్ల ప్రతిపాదన పరిష్కరిస్తుందని భావిస్తున్నారు. ఇంజిన్ సామర్థ్యం, పొడవు ఆధారంగా వర్గీకరణతో వివాదాలను పరిష్కరించేందుకు అన్ని వాహనాలను ఒకేశ్లాబ్ విధానం ఉంచే అవకాశం ఉందని తెలుస్తుంది. తక్కువ జీఎస్‌టి రేటుతో కార్లధరలు తగ్గనున్నాయి.

# లాభాల బాటలో దేశీయ మార్కెట్లు

## వేగంగా పరుగులు తీసిన సూచీలు

**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** దేశీయ మార్కెట్లు భారీ లాభాల్లో ప్రారంభమ్యాయి. అంతర్జాతీయంగా అరకొర సంకేతాలు ఉన్నప్పటికీ సోమవారం మన సూచీలు వేగవంతంగా పరుగులు తీస్తున్నాయి. ఉదయం 9.30గంటల సమయంలో సెన్సెక్స్1107 పాయింట్ల లాభంతో 81,704 వద్ద ఉంది. నిఫ్టీ 361 పాయింట్లు పుంజుకొని 24,999 వద్ద ట్రేడవుతుంది. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 87.47గా నమోదైంది.



**లాభానష్టాలు...**

హీరో మోటర్‌కార్స్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం షేర్లు లాభాల్లో ఉన్నాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, లార్సెన్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీఎస్, టీసీఎస్, స్టాక్స్ నష్టాల్లో కదలాడగా...దీపావళి వరకు జీఎస్టి భారాన్ని తగ్గిస్తామంటూ ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రకటన స్టాక్‌మార్కెట్లకు కొత్త ఉత్సాహం నింపింది. అయితే మన దేశ రేటింగ్‌ను బిబిబి నుంచి బిబిబికి ఎస్ అండ్ పి గ్లోబల్ రేటింగ్స్ సవరించడం సానుకూలంగా మారింది. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌స్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల నడుమ జరిగిన చర్చల ఫలితం వెల్లడికాకున్న..సానుకూలంగా ముగిసాయని ఇరువర్గాలు ప్రకటించాయి. అయితే చర్చలతో రష్యా నుంచి చమురు కొనుగోలు చేసునతన్న భారత్‌కు అమెరికా సుంకాల విషయంలో ఊరట లభించవచ్చేమోనని అభిప్రాయం వ్యక్తమవుతుంది.

**జీఎస్టిపై మోడీ ప్రకటన లాభాదాయకమే..**

స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా చేసిన మోడీ ప్రసంగంలో జీఎస్టి సంస్కరణల గురించి వ్యాఖ్యనించారు. అయితే సంసంర్కరణలకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకు కేంద్రం పంపించిందని, ఇందుకు అన్ని రాష్ట్రాలు సహకరిస్తాయని ఆశిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రతిపాదత రెండు శ్లాబుల విదానాన్ని జీఎస్టి మండలి ఆమోదిస్తే, ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల్లో 12, 28 శాత శ్లాబులు తొలగిపోనున్నాయి. 5,18శాతం శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఇది కొత్త సంస్కరణగా మిగిలిపోతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఆమోదం పొందితే ఆటో, సిమెంట్ రంగాలకు లాభాదాయకంగా మారనుంది. ప్రస్తుతం ఈ రంగాలపై 28శాతం జీఎస్టి ఉంది. దీంతో ఇన్సూరెన్స్ కంపెనీలకు కూడా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీపావళికి జీఎస్టి రేట్లు తగ్గితే అందుబాటు ధరలో కార్లు వినియోగదర్లను మరింత ఆకర్షిస్తాయని అంచన వేస్తున్నారు. పండుగ ఉత్సాహకానికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ప్రస్తుత జీఎస్టి విధానంలో ఇంజిన్ సామర్థ్యం, వాహన పరిణామానికి సంబంధించిన వర్గీకరణ వివాదాలను కొత్త పన్ను రేట్ల ప్రతిపాదన పరిష్కరిస్తుందని అశిస్తున్నారు.

## 'విశాఖ' నుంచి విదేశాలకు ఉత్పత్తులు

**హైదరాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త:** అమెరికా, ఐరోపాల్లో విక్రయించాడానికి 20కి పైగా నూతన ఉత్పత్తులను కోరుతూ దరఖాస్తు చేయనున్నాం. విశాఖపట్నం యూజియా-వీ ప్లాంట్ నుంచి ఎగుమతి చేస్తామని అరబిందో ఫార్మ సీఎఫ్‌వో సంతానం సుబ్రమణియన్ తెలిపారు. ఇప్పటి వరకు బయోలాజిక్స్ సీఎంవో వ్యాపారంపై 30 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్లామని, 2027 మార్చికి మరో 100బిలియన్ డాలర్ల ఇన్వెస్టిమెంట్ పెట్టే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్థిక ఏడాది మూడో త్రైమాసికం (అక్టోబరు నుంచి డిసెంబరు)లో తమ చైనా ప్లాంట్ లాభనష్టాలు లేని స్థాయికి చేరే అవకాశం ఉందని భావించారు. 200కోట్లకు పైగా ట్యాబ్లెట్లు ఉత్పత్తి సామార్థ్యం ఉంటే చైనా ప్లాంట్‌ను విస్తరించనున్నట్లు వెల్లడించారు. రాబోయే త్రైమాసికాల్లో గణనీయ ఆదాయాన్ని ఈ ప్లాంట్ అందిస్తుందన్నారు. 2024 నవంబరులో ప్రారంభమైన ప్లాంట్‌పై దాదాపు 145 మిలియన్ డాలర్లు (రూ.1200 కోట్లు) పెట్టుబడులు పెట్టారు. అమెరికాలోని రెండు ప్లాంట్లపై దాదాపు 70 మిలియన్ డాలర్ల (సుమారు రూ.600కోట్లు) పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాటి ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని వివరించారు. భవిష్యత్తులో స్థిరవృద్ధిని కొనసాగించడంపై ఆశవాహకంగా ఉన్నామని, సామార్థ్యాల విస్తరణ, కొత్త ఉత్పత్తుల విడుదల, స్థిరమైన ధరలే ఇందుకు కారణమని, అమెరికా, ఐరోపా విపణులు రాబోయే త్రైమాసికాల్లో ఆదాయం వృద్ధి చెందడంతో పాటు మార్జిన్లు మెరుగుపడుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20-21శాతం మార్జిన్ లక్ష్యాన్ని సాధించడంపై ధీమాగా ఉన్నామన్నారు. ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో అరబిందో ఫార్మ ఏకీకృత నికర లాభం 10శాతం తగ్గి రూ.824కోట్లకు పరిమతమైంది.



# బంగారం దిగేనా!

**హైదరాబాద్,ఆగస్టు18, ప్రభాతవార్త:** బంగారం ఆగస్టు కాంట్రాక్టు రూ.99,275ల కంటే దిగితే రూ.98,701- 97,941 వరకు దిద్దుబాటు అయ్యే అవకాశం ఉంది. రిస్కు తీసుకునే వాణిజ్యవేత్తలు రూ.99,484 దిగువన విక్రయించి మరింతగా దిగితే కొనుగోలు చేయడం మంచి వ్యూహమంటున్నారు నిపుణులు. ఒక వేళ సానుకూలంగా కదలాడితే రూ.1,.1,773- 1,02,347 వరకు పెరగవచ్చు. ఇంకా పెంపు అయితే రూ.1,02,811గా ఆగవచ్చు. అయితే రూ.1,00,226పైన కదలాడితే పసిడి సానుకూలంగా ఉండే అవకావశం ఉంది. అదేవిధంగా వెండి సెప్టెంబరు కాంట్రాక్ట్ కేజీ రూ.1,12,672 కంటే దిగువన ఉంటే రూ.1,09,971 వరకు ఉండొచ్చు. ఒక వేళ రూ.1,15,373 కంటే ఎగువన కదలాడితే రూ.1,16,771 నుంచి 1, 18, 074 వరకు పెరగవచ్చు ఇక ప్రాధమిక లోహాలైతే రాగి ఆగస్టు కాంట్రాక్టు సానుకూల ధోరణిలో ఉంటే రూ.893.95 కు చేరొచ్చు. అధిగమిస్తే మాత్రం రూ..900.45 నుంచి 905.45 వరకు ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14